




# గౌతమ్ న్యూస్
తెలుగు దిన పత్రిక








హైదరాబాద్ సంపుటి : 01 సంచిక : 237, ఎడిటర్,భీముడు నాయక్ పేజీలు : 12, వెల రూ. 1, శనివారం - 05 - అక్టోబర్ - 2024

PUBILSHED FROM HYDERABAD, CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD


## భూటాన్‌లో అనిల్ అంబానీ ప్రాజెక్ట్‌లు అభివృద్ధి

దేశంలో 1,270 మెగావాట్ల సౌర, జలవిద్యుత్ ప్రాజెక్టులను అభివృద్ధి చేయడానికి ప్రణాళికలు

రిలయన్స్ ఈ వెంచర్ కోసం రిలయన్స్ ఎంటర్‌ప్రైజెస్ అనే కొత్త కంపెనీని ఏర్పాటు



2

## అయోధ్యకు పోటెత్తిన భక్తజనం

దేశవ్యాప్తంగా శరన్నవరాత్రులు ప్రారంభం

అమ్మవారి ఆలయాల్లో భక్తుల రద్దీ

అయోధ్యలో అన్ని దేవాలయాలు అమ్మవారి పూజలతో కళకళలాడుతున్నాయి



2

## అందుకు మేము ఒప్పుకోం..
## ఇజ్రాయెల్‌కు షాకిచ్చిన అమెరికా

ఇరాన్ దాడుల ద్వారా మొత్తం మధ్యప్రాచ్యాన్ని పెద్ద యుద్ధం అంచునకు తీసుకువచ్చింది

జీ7లో ఇటలీతోపాటు అమెరికా, కెనడా, బ్రిటన్, ఫ్రాన్స్, జర్మనీ, జపాన్ దేశాలు



2

## పార్టీ మారిన ఎమ్మెల్యేలకు హైకోర్టులో ఎదురుదెబ్బ.. స్టే ఇచ్చేందుకు నిరాకరణ



హైదరాబాద్ : తెలంగాణలో పార్టీ ఫిరాయింపులకు పాల్పడిన ఎమ్మెల్యేలకు హైకోర్టు షాకిచ్చింది. దానం నాగేందర్, కడియం శ్రీహరి, తెల్లం వెంకట్రావులకు హైకోర్టులో ఎదురుదెబ్బ తగిలింది. బీఆర్ఎస్ నుంచి గెలుపొంది కాంగ్రెస్‌లోకి వెళ్లిన ఎమ్మెల్యేల అనర్హతపై సింగిల్ బెంచ్ తీర్పుపై స్టే ఇచ్చేందుకు డివిజన్ బెంచ్ నిరాకరించింది. సింగిల్ బెంచ్ తీర్పుపై మధ్యంతర ఉత్తర్వులు ఇవ్వలేమన్న హైకోర్ట్ డివిజన్ బెంచ్ అభిప్రాయపడింది. ఈ నెల 24న వాదనలు వింటామని డివిజన్ బెంచ్ పేర్కొంది. ఎమ్మెల్యేల అనర్హతపై 20 రోజుల క్రితం సింగిల్ బెంచ్ తీర్పు ఇచ్చిన సంగతి తెలిసిందే. సింగిల్ బెంచ్ తీర్పును అసెంబ్లీ కార్యదర్శి సవాల్ చేశారు. దానం నాగేందర్, కడియం శ్రీహరి, తెల్లం వెంకట్రావులపై అనర్హత వేటు వేయాలని గతంలో బీఆర్ఎస్ హైకోర్టును ఆశ్రయించిన సంగతి తెలిసిందే.

# సెక్రటేరియట్ రండి..

- కేటీఆర్, హరీష్ కు రేవంత్ రెడ్డి పిలుపు..
- గత ప్రభుత్వం చేసింది రెండే రెండు
- ఒకటి తప్పులు..రెండోది అప్పులు
- ఈ అప్పులు..తప్పులతో రాష్ట్రం నిండా మునిగింది
- కంటోన్మెంట్ నీ మున్సిపాలిటీ లో కలపల్ని కొట్లడింది నేను.. నువ్వు కాదు..



హైదరాబాద్: కేటీఆర్..హరీష్ రావు..సెక్రటేరియట్ రండి అని సీఎం రేవంత్ రెడ్డి పిలుపు నిచ్చారు. గత ప్రభుత్వం చేసింది రెండే రెండు అన్నారు. ఒకటి తప్పులు..రెండోది అప్పులు అన్నారు. ఈ అప్పులు..తప్పులతో రాష్ట్రం నిండా మునిగిందన్నారు. కంటోన్మెంట్ నీ మున్సిపాలిటీ లో కలపల్ని కొట్లడింది నేను.. నువ్వు కాదు.. నీ తాత తెచ్చిందా? అని ప్రశ్నించారు. సబితా ఇంద్రారెడ్డి ఫాం హౌస్ కూలగొట్టాలా వద్దా..? అని ప్రశ్నించారు. కిరాయి మనుషులతో..బావ బామ్మర్ది లు ధర్నాలు చేయిస్తున్నారన్నారు. మూసి నీ అడ్డం పెట్టుకుని ఎన్ని రోజులు బతుకుతారని ప్రశ్నించారు. మూసి పేదలకు ఇండ్లు ఇవ్వాలా వద్దా? అని ప్రశ్నించారు. నమ్మి మోస పోయినా పేదలకు పరిహారం ఇద్దాం రండి అన్నారు. ఎంపీ గా గెలిచినవు కదా.. మోడీ నుండి ఎంత తెప్పిస్తావో తే.. నువ్వు కూడా బతకనీకి వచ్చినావు.. మోడీ సబర్మతి రివర్ అభివృద్ధి చేసుకోవచ్చు.. మేము మూసి అభివృద్ధి చేయొద్దంటే ఎలా? అని ప్రశ్నించారు. ఈటెల.. దా మోడీ దగ్గరకు పోదాం అన్నారు. ఏం ఇప్పిస్తావో రా.. కేటీఆర్..హరీష్ ముందు రోజు మాట్లాడతారు.. తెల్లారి వాళ్ళు మాట్లాడిన కాగితం పట్టుకున్నాడు ఈటెల అని సంచలన వ్యాఖ్యలు చేశారు. పార్టీ మారిగా.. పాత పార్టీ గత్తర వాసన పోవడం లేదన్నారు. మూసి పరివాహక ప్రాంతంలో పేదలకు ఇండ్లు కట్టిందామన్నారు. రండి మోడీ దగ్గరకి పోదాం మాకేం భేషజాలు లేవు.. కేటీఆర్..హరీష్..సెక్రటేరియట్ రండి మిగతా..2లో

## మూసీ మురికి అంతా వాళ్ల నోట్లోనే ఉంది.. ఇంకా శుద్ధి ఎందుకు



2లో

- గుండెలు ఆగిపోతున్నా, కుటుంబాలు విడిపోతున్నా సర్కార్ దాహం తగ్గడం లేదు
- లక్షన్నర కోట్లు ఖర్చు ఎందుకు?
- కాంగ్రెస్ అసహ్యకరమైన, విసుగు పుటించే రాజకీయాలు చేస్తుంది
- మంత్రిని, సీఎంని మానసిక ఆరోగ్య నిపుణుడి వద్దకు లేదా రీహాబిలిటేషన్ సెంటర్లకు ట్రీట్మెంట్‌కు పంపించాలి

## ఈ నెల 10న ఏపీ క్యాబినెట్ భేటీ



2లో

- ఈ నెల 10వ తేదీ ఉదయం 11 గంటలకు ఏపీ క్యాబినెట్ భేటీ
- ఉచిత గ్యాస్ సిలెండర్ల పంపిణీ పథకంతో పాటు పలు కీలక అంశాలపై చర్చించే అవకాశం
- అమరావతి రాజధాని, పోలవరం ప్రాజెక్ట్ నిర్మాణాలపై మంత్రి మండలిలో చర్చించే ఛాన్స్

# చంద్రబాబు అబద్ధాలు ఇప్పుడు మోసాలుగా మారాయి

మళ్లీ వచ్చేది వైసీపీ ప్రభుత్వమే

- ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లాకు చెందిన పార్టీ శ్రేణులతో జగన్ భేటీ
- ఈ సందర్భంగా వైసీపీ కార్యకర్తలకు భరోసా కల్పించిన వైసీపీ అధినేత

రాష్ట్రంలో అన్యాయమైన పాలన కొనసాగుతోంది...

- వైసీపీ, టీడీపీ మధ్య తేడాను ప్రజలు గమనించారని వ్యాఖ్య



అమరావతి: ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లాకు చెందిన జడ్పీటీసీ, ఇతర నాయకులతో మాజీ సీఎం, వైసీపీ అధినేత వైఎస్ జగన్ ఇవాళ భేటీ అయ్యారు. ఈ సందర్భంగా వైసీపీ కార్యకర్తలకు వైఎస్ జగన్ భరోసా కల్పించే ప్రయత్నం చేశారు. రాష్ట్రంలో అన్యాయమైన పాలన కొనసాగుతోందని, మళ్లీ వచ్చేది వైసీపీ ప్రభుత్వమే అని అన్నారు. రాజకీయాల్లో విశ్వసనీయత, వ్యక్తిత్వం అనేవి చాలా ముఖ్యమని తెలిపారు. కష్టం వచ్చినప్పుడు ప్రజలకు అండగా నిలబడగలిగితే మిగతా..2లో

## ఢిల్లీలో 2 వేల కోట్ల డ్రగ్స్ పట్టివేత

500 కిలోల కొకైన్ స్వాధీనం.. నలుగురి నిందితుల అరెస్ట్



న్యూఢిల్లీ: దేశ రాజధాని నగరం ఢిల్లీలో భారీగా డ్రగ్స్ పట్టుబడింది. సుమారు రూ.2 వేల కోట్ల విలువైన 500 కిలోల కొకైన్‌ను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. నలుగురిని అరెస్ట్ చేశారు. దీని వెనుక అంతర్జాతీయ మాదక ద్రవ్యాల అక్రమ రవాణా సిండికేట్ ఉందని తెలిపారు. ఢిల్లీలో ఈ స్థాయిలో డ్రగ్స్ పట్టుబడటం ఇదే తొలిసారి. కాగా, ఢిల్లీలోని తిలక్ నగర్ ప్రాంతంలో ఆదివారం ఇద్దరు ఆఫ్ఘాన్ జాతీయులను పోలీసులు అరెస్ట్ చేశారు. వీరి నుంచి 400 గ్రాముల హెరాయిన్, 160 గ్రాముల కొకెయిన్‌ను స్వాధీనం చేసుకున్నారు. అదే రోజు ఇందిరా గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయంలో ఓ ప్రయాణికుడి నుంచి 1,660 గ్రాముల కొకెయిన్‌ను స్వాధీనం చేసుకున్నారు. దీని విలువ రూ.24 కోట్లు.

## యూపీఎస్ అమలుకు కేంద్రం సన్నాహాలు..

## అక్టోబర్ 15లోగా నోటిఫికేషన్!

వచ్చే ఏడాది ఏప్రిల్ 1, 2025న దీన్ని అమలు చేయాలని కేంద్ర ప్రభుత్వం భావిస్తోంది



వివరాలు 2లో..

ఢిల్లీ: గత ఆగస్టు 24న కేంద్ర ప్రభుత్వం ఏకీకృత పెన్షన్ పథకాన్ని (యూపీఎస్) ప్రకటించింది. ఇప్పుడు వీలైనంత త్వరగా అమలు చేయాలని ప్రభుత్వం యోచిస్తోంది. అంతా సవ్యంగా సాగితే ఈ నెల 15న దీనికి సంబంధించి నోటిఫికేషన్ కూడా విడుదల కానుంది. వాస్తవానికి యూపీఎస్ ప్రస్తుతం ప్రభుత్వ అజెండా అంశాలలో ఒకటి. వచ్చే ఏడాది ఏప్రిల్ 1, 2025న దీన్ని అమలు చేయాలని కేంద్ర ప్రభుత్వం భావిస్తోంది. దీనికి ఊతం ఇచ్చేందుకు కేబినెట్ సెక్రటరీ టీవీ సోమనాథన్ గత కొన్ని వారాలుగా అన్ని మంత్రిత్వ శాఖలు, విభాగాలతో సమీక్షా సమావేశాలు నిర్వహిస్తున్నారని తెలిసింది. ఈ పథకాన్ని వ్యయ నిర్వహణ విభాగం నిర్వహిస్తుండగా, అనేక విభాగాలు కూడా దీని నిర్వహణలో పాల్గొంటాయి.

ప్రభుత్వ ప్రణాళిక ఏమిటి?

సోమనాథ్ ఆర్థిక కార్యదర్శిగా, ప్రస్తుత జాతీయ పెన్షన్ స్కీమ్‌ను పరిశీలించడానికి గత సంవత్సరం ఒక కమిటీకి అధ్యక్షత

## ఈ నెల 7న సీఎం చంద్రబాబు ఢిల్లీ పర్యటన

ఢిల్లీలో కేంద్రం పెద్దలను కలవనున్న చంద్రబాబు

ప్రపంచబ్యాంకు ప్రతినిధులతోనూ సమావేశం

అమరావతికి నిధుల సాయంపై చర్చ



అమరావతి: ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు ఈ నెల 7న ఢిల్లీ పర్యటనకు వెళ్లనున్నారు. హస్తినలో ఆయన ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా, రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్, కొందరు కేంద్ర మంత్రులను కలవనున్నారు. సీఎం చంద్రబాబు ఢిల్లీ పర్యటన సందర్భంగా ప్రపంచబ్యాంకు ప్రతినిధులతోనూ సమావేశం కానున్నారు. అమరావతికి నిధుల సాయంపై చర్చించనున్నారు. రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ తో భేటీ సందర్భంగా విశాఖ రైల్వే జోన్, పెండింగ్ ప్రాజెక్టులపై చర్చించనున్నారు.

# సమంతకు కొండా సురేఖ క్షమాపణలు

## నా వ్యాఖ్యల్ని ఉపసంహరించుకుంటున్నా..

"మహిళా నాయకుల పట్ల ఓ నాయకుడి చిన్నచూపు ధోరణి ప్రశ్నించాలన్నదే నా ఉద్దేశం

మీ మనోభావాలు దెబ్బ తీయాలని కాదు

మీరు కానీ, మీ అభిమానులు కానీ మనస్తాపానికి గురైతే నా వ్యాఖ్యలను ఉపసంహరించుకుంటున్నా'



హైదరాబాద్: నా వ్యాఖ్యల్ని ఉపసంహరించుకుంటున్నానంటూ మంత్రి కొండా సురేఖ.. సమంతకు క్షమాపణలు చెప్పారు. "మహిళా నాయకుల పట్ల ఓ నాయకుడి చిన్నచూపు ధోరణి ప్రశ్నించాలన్నదే నా ఉద్దేశం. మీ మనోభావాలు దెబ్బ తీయాలని కాదు. స్వశక్తితో మీరు ఎదిగిన తీరు నాకు ఆదర్శం. మీరు కానీ, మీ అభిమానులు కానీ మనస్తాపానికి గురైతే నా వ్యాఖ్యలను ఉపసంహరించుకుంటున్నా' అంటూ కొండా సురేఖ ట్వీట్ చేశారు.

అసలేమైందంటే...!

ఈ మొత్తం వివాదం వెనుక ఇటీవల మంత్రి కొండా సురేఖ మెదక్ పర్యటన సందర్భంగా జరిగిన ఘటన, దానిపై బీఆర్ఎస్ పేరిట సోషల్ మీడియాలో మిగతా..2లో

# మూసీ మురికి అంతా వాళ్ల నోట్లోనే ఉంది..
# ఇంకా శుద్ధి ఎందుకు

హైదరాబాద్: మూసీ సుందరీకరణ ప్రాజెక్టుపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మరోసారి మండిపడ్డారు. మూసీ మురికి అంతా వాళ్ల నోట్లోనే ఉంది. ఇంకా శుద్ధి ఎందుకు.. లక్షన్నర కోట్లు ఖర్చు ఎందుకు? అని ప్రశ్నించారు. మంత్రికి లీగల్ నోటీసులు పంపామని చెప్పారు. కాంగ్రెస్ అసహ్యకరమైన, విసుగు పుటించే రాజకీయాలు చేస్తున్నదని విమర్శించారు. మంత్రిని, సీఎంని మానసిక ఆరోగ్య నిపుణుడి వద్దకు లేదా రీహాబిటేషన్ సెంటర్లకు ట్రీట్మెంట్‌కు పంపించాలంటూ ఎక్స్ వేదికగా రాహుల్ గాంధీని కేటీఆర్ కోరారు. అంతకుముందు మూసీ కూల్చివేతల భయంతో గానద శ్రీకుమార్ అనే మేస్త్రీ గుండెపోటుతో మరణించడంపై కేటీఆర్ ఆవేదన వ్యక్తం చేశారు. కష్టపడి కట్టుకున్న ఇంటికి రూ.25 వేలు ఇస్తామని అధికారులు ప్రకటించడంపై ఫైరయ్యారు. గుండెలు ఆగిపోతున్నా, కుటుంబాలు విడిపోతున్నా సర్కార్ దాహం తగ్గడం లేదంటూ విమర్శించారు. కష్టపడి పస్తులుండి పైసా పైసా కూడేసి, బ్యాంకు నుంచి అప్పు తెచ్చి కట్టిన గుడును కూల్చుతారని భయంతో ప్రాణాలు పోతున్నాయని వాపోయారు. 16 కాదు 18 మంది అయినా సరే ఒకే ఇంట్లో ఉమ్మడిగా ఉన్న కుటుంబాలను రోడ్డుకు ఈడ్చి కుటుంబాల్లో చిచ్చులు పెట్టిన మూర్ఖుడు రేవంత్ రెడ్డి అని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇండ్లు ఖాళీ చేస్తే డబుల్ బెడ్‌రూమ్‌తో పాటు రూ.25 వేల పారితోషకం అంటూ అధికారులు వెకిలి ఆఫర్లు ఇస్తున్నారని మండిపడ్డారు. కోటి ఆశలతో లక్షలు, కోట్లు వెచ్చించి కట్టుకున్న ఇండ్లకు రూ.25 వేలా అని ప్రశ్నించారు. ఓ సన్నాసి, అదే మీ అన్న ఇంటికి.. మీ మంత్రుల ఇంటికి, రూ.25 వేలు కాదు రూ.50 వేలు ఇస్తే కూల్చమంటారా ఓసారి అడుగు అంటూ సీఎం రేవంత్ రెడ్డిని నిలదీశారు. ఇండ్లు పోతున్నాయి అనే భయంతో ఒక బుచ్చమ్మ, ఒక కుమారన్న ప్రాణాలు పోయాయన్నారు. నీ ధన దాహానికి, నీ స్కాములకు ఇంకా ఎన్ని ప్రాణాలు బలితీసుకుంటావో చెప్పు అంటూ ఎక్స్ వేదిగా ప్రశ్నించారు.

# అక్టోబర్ 15లోగా నోటిఫికేషన్!

గత సంవత్సరం ఒక కమిటీకి అధ్యక్షత వహించారు మొదటి దశ సెప్టెంబరులో ప్రణాళిక చేయబడిన స్కీమ్ నోటిఫికేషన్ అయితే అక్టోబర్ మధ్యకు మార్చబడినట్లయితే, రెండవ దశలో 23 లక్షల మంది కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులు తమ పెన్షన్ పథకాన్ని ఎంచుకోవలసి ఉంటుంది. ఉద్యోగులు కొత్త యూపీఎస్‌ను ఎంచుకోవచ్చు లేదా ఇప్పటికే ఉన్న నేషనల్ పెన్షన్ స్కీమ్‌ని కొనసాగించవచ్చు. మార్చి 31, 2025న లేదా అంతకు ముందు పదవీ విరమణ చేసిన లేదా పదవీ విరమణ చేయనున్న కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులందరూ యూపీఎస్ కింద అర్హులే.

కొత్తగా సర్వీస్ మాన్యువల్

ఇదిలా ఉండగా, ఈ పథకం కోసం కొత్త సర్వీస్ మాన్యువల్‌ను సిద్ధం చేస్తున్నారు, దీని కోసం అడ్మినిస్ట్రేటివ్ రిఫార్మ్స్ అండ్ పర్సనల్ గ్రీవెన్స్ విభాగం పనిచేస్తోంది. పెన్షన్ ఫండ్ రెగ్యులేటరీ అండ్ డెవలప్‌మెంట్ అథారిటీ యూపీఎస్‌కి సంబంధించిన పెట్టుబడి భాగంపై పని చేస్తోంది. నేషనల్ సెక్యూరిటీస్ డిపాజిటరీ లిమిటెడ్ , సెక్యూరిటీల ఎలక్ట్రానిక్ లావాదేవీలను నిర్వహించే సెంట్రల్ సెక్యూరిటీస్ డిపాజిటరీ యూపీఎస్ కోసం కార్యాచరణ అవసరాలను పరిశీలిస్తోంది. యూపీఎస్ ప్రభుత్వ ఉద్యోగులకు వారి చివరి జీతంలో 50 శాతం జీవితకాల నెలవారీ ప్రయోజనాన్ని నిర్ధారిస్తుంది. డియర్‌నెస్ అలవెన్స్‌లో కాలానుగుణ పెరుగుదలతో పాటు, కేంద్ర ప్రభుత్వ సేవలో కనీసం ఒక దశాబ్దం పూర్తి చేసిన వారికి కనీసం రూ. 10,000 పెన్షన్ ఉంటుంది ఉద్యోగి మరణిస్తే నెలలో 60శాతం కుటుంబ పెన్షన్ ఉంటుంది. 23 లక్షల మంది కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులతో పాటు, రాష్ట్ర ప్రభుత్వాలు కూడా బోర్డులోకి వస్తే యూపీఎస్ లబ్ధిదారులు దాదాపు 90 లక్షల మంది లబ్ధిదారులకు పెరుగుతారని కేంద్ర ప్రభుత్వ అంచనాలు సూచిస్తున్నాయి.

# అందుకు మేము ఒప్పుకోం..
# ఇజ్రాయెల్‌కు షాకిచ్చిన అమెరికా

ఇజ్రాయెల్ : ఇజ్రాయెల్ పై ఇరాన్ క్షిపణుల దాడి తరువాత ఉద్రిక్తతను తగ్గించడానికి జీ7 దేశాలు అత్యవసర సమావేశాన్ని నిర్వహించారు. ఇరాన్ దాడుల ద్వారా మొత్తం మధ్యప్రాచ్యాన్ని పెద్ద యుద్ధం అంచునకు తీసుకువచ్చిందని ఇజ్రాయెల్ పేర్కొంది. తమ దేశం మధ్యప్రాచ్యంలో ఎక్కడైనా దాడి చేయగలదని ఇజ్రాయెల్ ఆర్మీ చీఫ్ చెప్పారు. దీంతో ఇరు దేశాల మధ్య యుద్ధవాతావరణం తీవ్రస్థాయికి చేరుకునే అవకాశం ఉండటంతో.. ఇటలీ ప్రధాని జార్జియా మెలోని అధ్యర్యంలో జీ7 దేశాల నాయకులు అత్యవసర సమావేశం అయ్యారు. ఈ సమావేశంలో.. ఇజ్రాయెల్ పై ఇరాన్ దాడిని తీవ్రంగా ఖండించారు. మధ్యప్రాచ్యంలో దౌత్యపరమైన పరిష్కారంకోసం తాము ఇంకా ఆశాజనకంగా ఉన్నామని, ఈ వివాదాన్ని చర్చల ద్వారా పరిష్కరించుకోవచ్చునని భావిస్తున్నామని జీ7 నేతలు అభిప్రాయపడ్డారు. జీ7లో ఇటలీతోపాటు అమెరికా, కెనడా, బ్రిటన్, ఫ్రాన్స్, జర్మనీ, జపాన్ దేశాలు ఉన్నాయి. మరోవైపు ఇజ్రాయెల్ పై ఇరాన్ దాడిని అమెరికా తీవ్రంగా ఖండించింది. భవిష్యత్తు లో ఇజ్రాయెల్ పై దాడి చేయవద్దు.. ఇరాన్ కూడా దాడులు చేయకుండా ప్రాక్సీ ఉగ్రవాద సంస్థలను ఆపాలని సూచించింది. ఇజ్రాయెల్ కు అండగా నిలుస్తూ.. ఆ దేశానికి రక్షణగా ఉండటానికి అమెరికా కట్టబడి ఉందని.. అయితే.. ఇజ్రాయెల్ కూడా తమ సూచనను పాటించాలని పేర్కొంది. తాము ఇజ్రాయెల్ కు మద్దతిస్తున్నానని.. అయితే, ఇరాన్ అణు కేంద్రాలకు సంబంధించిన ప్రాంతాలపై ఇజ్రాయెల్ దాడులకు తాము మద్దతివ్వబోమని అమెరికా అధ్యక్షుడు జో బిడెన్ బుధవారం తెలిపారు. ఇదిలాఉంటే.. దక్షిణ లెబనాన్ లో జరిగిన పోరులో ఇజ్రాయెల్ సైన్యంకు చెందిన ఎనిమిది మంది సైనికులు మరణించినట్లు ఇజ్రాయెల్ తెలిపింది. సరిహద్దు దాటిన తరువాత హెజ్బెల్లా యోధులు జరిపిన కాల్పుల సమయంలో వారు మరణించారని ఇజ్రాయెల్ పేర్కొంది. మరో ఏడుగురు సైనికులు గాయపడినట్లు ఐడీఎఫ్ (ఇజ్రాయెల్ సైన్యం) ప్రకటించింది.

# భూటాన్‌లో అనిల్ అంబానీ ప్రాజెక్ట్‌లు అభివృద్ధి

ఢిల్లీ: అనిల్ అంబానీకి చెందిన రిలయన్స్ గ్రూప్ భూటాన్‌లో ప్రాజెక్టలను అభివృద్ధి చేసేందుకు ఒప్పందం కుదుర్చుకుంది. దేశంలో 1,270 మెగావాట్ల సౌర, జలవిద్యుత్ ప్రాజెక్టులను అభివృద్ధి చేయడానికి ప్రణాళికలు ప్రకటించింది. పునరుత్పాదక ఇంధన విభాగంలో పెట్టుబడులు పెంచేందుకు భూటాన్ ప్రభుత్వ వాణిజ్య విభాగం డ్రక్ హోల్డింగ్ అండ్ ఇన్వెస్ట్‌మెంట్స్ లిమిటెడ్ (డిహెచ్ఐ)తో భాగస్వామ్యం కుదుర్చుకున్నట్లు కంపెనీ తెలిపింది. రిలయన్స్ ఈ వెంచర్ కోసం రిలయన్స్ ఎంటర్‌ప్రైజెస్ అనే కొత్త కంపెనీని ఏర్పాటు చేసింది. దీన్ని రిలయన్స్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ లిమిటెడ్, రిలయన్స్ పవర్ లిమిటెడ్ సంయుక్తంగా ప్రమోట్ చేస్తాయని కంపెనీ పేర్కొంది. ఇది సోలార్, హైడ్రో ప్రాజెక్టులతో సహా గ్రీన్ ఎనర్జీపై దృష్టి పెడుతుందని తెలిపింది. భూటాన్‌తో కుదుర్చుకున్న ఒప్పందంలో భాగంగా రిలయన్స్ ఎంటర్‌ప్రైజెస్ గెలెఫు మైండ్‌ఫుల్‌నెస్ సిటీలో 500 మెగావాట్ల సోలార్ ప్లాంట్‌ను నిర్మించనుంది. ఇది వచ్చే రెండేళ్లలో పూర్తవుతుంది. 770 మెగావాట్ల సామర్థ్యంలో 'చమ్‌ఖర్చు-1' జలవిద్యుత్ ప్రాజెక్ట్‌ను అభివృద్ధి చేయనుంది. ఈమేరకు ఇరు సంస్థలకు చెందిన ప్రతినిధులు ఒప్పంద పత్రాలపై సంతకాలు చేశారు. ఈ ఒప్పందంలో భాగంగా రిలయన్స్ ఎంటర్‌ప్రైజెస్ భూటాన్ అంతటా స్మార్ట్ డిస్ట్రిబ్యూషన్, మీటరింగ్ సిస్టమ్‌లను కూడా ఏర్పాటు చేయనుందని కంపెనీ వర్గాలు తెలిపాయి.

కార్పొరేట్ కంపెనీలు ప్రెషర్ కుక్కర్లు!... ఈ ఏడాది సెప్టెంబర్ నెల 18 నుంచి 21 తేదీల మధ్య కేవలం మూడు రోజుల్లోనే అనిల్ అంబానీ రిలయన్స్ గ్రూప్ తమ అప్పులు దాదాపు తీరిపోయినట్లు ప్రకటించింది. దీర్ఘకాలిక నిధుల సేకరణ ప్రణాళికలను కూడా అమలు చేస్తోంది. గ్రూప్ సంస్థలు వాటి షేర? విలువను పెంచుకుంటున్నాయి. రిలయన్స్ కమ్యూనికేషన్స్‌కు సంబంధించి నేషనల్ కంపెనీ లా అప్పిలేట్ ట్రిబ్యునల్ (ఎన్‌సీఎల్ఏటీ) ఊరటనిచ్చింది. సంస్థ బకాయిలను క్లెయిమ్ చేయాలని మహారాష్ట్ర రాష్ట్ర పన్నుల శాఖ దాఖలు చేసిన పిటిషన్‌ను ఎన్‌సీఎల్ఏటీ పక్కన పెట్టింది.

# అయోధ్యకు పోటెత్తిన భక్తజనం

అయోధ్య: దేశవ్యాప్తంగా శరన్నవరాత్రులు ప్రారంభమయ్యాయి. ఈ నేపథ్యంలో అమ్మవారి ఆలయాల్లో భక్తుల రద్దీ నెలకొంది. పలు దేవాలయాలకు నిలయమైన అయోధ్యకు చేరుకున్న వేలాది మంది భక్తులు ఉదయం నుండి అమ్మవారికి పూజలు నిర్వహిస్తున్నారు. అలాగే బాలరాముణ్ణి దర్శించుకుంటున్నారు. నవరాత్రులలో మొదటి రోజున నవదుర్గలలో ఒకరైన శైలపుత్రిని పూజిస్తారు. అయోధ్యలో అన్ని దేవాలయాలు అమ్మవారి పూజలతో కళకళలాడుతున్నాయి. ఇక్కడి ఛోటీ దేవ్‌కాళి ఆలయంలో భక్తులు క్యూ కట్టి, అక్కడ కొలువైన సీతామాతను ఆరాధిస్తున్నారు. ఈ ఆలయంలో పూజలు చేయడం వలన కోరిన కోరికలు నెరవేరుతాయని పలువురు నమ్ముతుంటారు. అయోధ్యకు చెందిన పండితులు సత్యేంద్ర దాస్ మీడియాతో మాట్లాడుతూ.. ఈరోజు నవరాత్రులలో మొదటి రోజు. ఈ రోజున చాలామంది తమ ఇళ్లలో కలశాన్ని ప్రతిష్టించి, తొమ్మిది రోజుల పాటు అమ్మవారి పూజలు నిర్వహిస్తారని తెలిపారు. అయోధ్యకు వచ్చిన భక్తురాలు మీరా మాట్లాడుతూ, ఆలయంలో అమ్మవారి దర్శనం చక్కగా అయ్యిందని, అధికారులు భక్తుల కోసం సకల ఏర్పాట్లు చేశారని అన్నారు. మరో భక్తుడు శైలేంద్ర మాట్లాడుతూ ఈ ఆలయంలో అమ్మవారిని దర్శించుకుంటే కోరిన కోర్కెలు నెరవేరుతాయని అన్నారు.

# ఈ నెల 10న ఏపీ క్యాబినెట్ భేటీ

అమరావతి : ఆంధ్రప్రదేశ్ మంత్రివర్గ సమావేశం ఈ నెల 10వ తేదీ ఉదయం 11 గంటలకు వెలగపూడి సచివాలయంలో నిర్వహించనున్నారు. ఈ మేరకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరబ్ కుమార్ ప్రసాద్ బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. సమావేశంలో చర్చించేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాల్సిందిగా అన్ని శాఖల ప్రత్యేక ప్రధాన కార్యదర్శులు, ముఖ్య కార్యదర్శులు, కార్యదర్శులను సీఎస్ అదేశించారు. నిర్దేశిత నమూనాలో ప్రతిపాదనలను ఈ నెల 8వ తేదీ సాయంత్రం 4 గంటల లోపు సాధారణ పరిపాలనా శాఖకు అందించాలని ఉత్తర్వులో పేర్కొన్నారు. సీఎం చంద్రబాబు అధ్యక్షతన జరిగే ఈ క్యాబినెట్ భేటీ అనేక కీలక నిర్ణయాలకు ఆమోదం తెలపనుంది. ప్రధానంగా ఎన్నికల మేనిఫెస్టోలో ప్రజలకు ఇచ్చిన హామీల అమలుపై చర్చించే అవకాశం ఉంది. అమరావతి రాజధాని, పోలవరం ప్రాజెక్టు నిర్మాణాలపైనా క్యాబినెట్‌లో చర్చించనున్నారు. అలాగే ఉచిత గ్యాస్ సిలెండర్ల పథకంతో పాటు పీ - 4 కార్యక్రమం అమలు వంటి అంశాలపై నిర్ణయం తీసుకుంటారని తెలుస్తోంది. చెత్తపై విధించిన పన్ను రద్దును క్యాబినెట్ లో ఆమోదించనున్నారు. జల్ జీవన్ మిషన్ ద్వారా ఇంటింటికీ కుళాయి ఏర్పాటుపైనా చర్చించనున్నారు. డీఎస్సీ నోటిఫికేషన్ పైనా కీలక నిర్ణయం తీసుకుంటారని సమాచారం. ఇప్పటికే ఏపీ టెట్ పరీక్షలు ఈ నెల 3 నుండి ప్రారంభమయ్యాయి. పరీక్షలు అయిన వెంటనే డిసెంబర్ లో డీఎస్సీ ఇస్తామని సీఎం చంద్రబాబు ప్రకటించారు. వీటితో పాటు జిల్లాల వారీగా అభివృద్ధి అంశాలు, కొత్తగా చేపట్టబోయే కార్యక్రమాలపైనా చర్చించి ఆమోదం తెలిపే అవకాశాలు ఉన్నాయి.

# చంద్రబాబు అబద్ధాలు ఇప్పుడు మోసాలుగా మారాయి



కష్టం వచ్చినప్పుడు ప్రజలకు అండగా నిలబడగలిగితే అదే మనల్ని తర్వాత విజయతీరానికి చేరుస్తుందని కార్యకర్తలతో అన్నారు. గత ఐదేళ్లలో వైసీపీ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీ నెరవేర్చిందని జగన్ తెలిపారు. చంద్రబాబు అబద్ధాలు ఇప్పుడు మోసాలుగా మారాయని దుయ్యబట్టారు. చంద్రబాబు మోసాలపై క్రమంగా ప్రజల్లో ఆగ్రహం పెరుగుతోందని అన్నారు. వైసీపీ, టీడీపీ మధ్య తేడాను ప్రజలు గమనించారని తెలిపారు. వైసీపీ కార్యకర్తలు కేసులకు భయపడాల్సిన అవసరం లేదని పేర్కొన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో అన్యాయమైన పాలన కొనసాగుతోందన్న జగన్.. మళ్లీ వచ్చేది మన ప్రభుత్వమే అని చెప్పుకొచ్చారు.

### రాష్ట్రానికి రావాల్సిన ఆదాయాలు తగ్గాయి, ఖర్చులు పెరిగాయి..

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అధికార దుర్వినియోగం తీవ్రంగా ఉందని మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అన్నారు. రాజకీయాల్లో వ్యక్తిత్వం చాలా ముఖ్యం.. కష్టం వచ్చినప్పుడు ప్రజలకు అండగా నిలబడగలిగాలి.. అప్పుడే ప్రజల ఆశీస్సుల ఉంటాయి.. రాజకీయాల్లో విశ్వసనీయత చాలా ముఖ్యం.. వైఎస్సార్‌సీపీ ఐదేళ్ల కాలంలో ప్రజలకు ఇచ్చిన ప్రతి మాటా నెరవేర్చాం అన్నారు. సాకులు వెతుక్కోకుండా మేనిఫెస్టోను అమలు చేశాం.. ఎప్పుడూ చూడని కోవిడ్ లాంటి సంక్షోభాన్ని రెండేళ్లపాటు ఎదుర్కొన్నాం.. రాష్ట్రానికి రావాల్సిన ఆదాయాలు తగ్గాయి, ఖర్చులు పెరిగాయని చెప్పుకొచ్చారు. ఇలాంటి పరిస్థితులు వచ్చినా ఎక్కడా వెనకడుగు వేయలేదు.. ఈ కారణాలు చెప్పి, మేనిఫెస్టో అమలును వాయిదా వేయొచ్చని చాలా మంది సలహా ఇచ్చారు అని వైఎస్ జగన్ పేర్కొన్నారు. ఇక, ఇచ్చిన మాట 30 ఏళ్ల పాటు మన బాటను నిర్దేశిస్తుంది అని జగన్ మోహన్ రెడ్డి తెలిపారు. అందుకనే మాట తప్పకుండా హామీలు నెరవేర్చాం.. సమస్యలు, సాకులు చెప్పి తప్పించుకోలేదు.. రాష్ట్ర చరిత్రలో ఎప్పుడూ లేని విధంగా బడ్జెట్‌కు ముందే సంక్షేమ క్యాలెండర్ విడుదల చేశాం.. ఆ తేదీకల్లా బటన్ నొక్కాం అన్నారు. అలాంటి పాలన మనం అందించాం.. రాష్ట్ర చరిత్రలో, దేశచరిత్రలో లేని విధంగా బడ్జెట్‌ను ప్రవేశ పెట్టలేదు.. ప్రస్తుతం ఓటాన్ అకౌంట్ బడ్జెట్ తోనే నడిపిస్తున్నారని మాజీ సీఎం జగన్ విమర్శలు గుప్పించారు.

# ఒక రాష్ట్రం-ఒక కార్డు'తో ప్రజలకు 30 రకాల సేవలు



హైదరాబాద్: పదేళ్లలో రేషన్ కార్డులు ఇవ్వకపోవడంతో ఇప్పుడు ఒక్క కార్డుతో 30 రకాల సేవలు అందించనున్నట్లు తెలంగాణ ప్రభుత్వం ప్రకటించింది. ఒక్క కార్డుతో అన్ని రకాల సేవలు ప్రజలకు అందిస్తామని ముఖ్యమంత్రి ప్రకటించారు. ఈ క్రమంలోనే కుటుంబ గుర్తింపు, కుటుంబ డిజిటల్ కార్డు పైలెట్ ప్రాజెక్ట్ చేపడుతున్నట్లు తెలిపారు. ప్రజలకు సంక్షేమ పథకాలు అందుబాటులోకి ప్రజలకు సంక్షేమ పథకాలు అందుబాటులోకి తీసుకొచ్చేందుకే ఫ్యామిలీ డిజిటల్ కార్డులు అందిస్తున్నట్లు వివరించారు. కుటుంబ గుర్తింపు, కుటుంబ డిజిటల్ కార్డు పైలెట్ ప్రాజెక్ట్ కార్యక్రమాన్ని గురువారం హైదరాబాద్‌లో ముఖ్యమంత్రి ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. '119 నియోజకవర్గాల్లో పైలట్ ప్రాజెక్ట్‌గా 'ఒక రాష్ట్రం-ఒక కార్డు' చేపడుతున్నాం. 'రేషన్ కార్డు కావాలని ప్రజలు పదేళ్లు చెప్పులరిగేలా తిరిగినా ఆనాటి ప్రభుత్వం స్పందించలేదు. ప్రతీ పేద వాడికి రేషన్ కార్డు అందించాలని మా ప్రభుత్వం సంకల్పించింది. అందుకే ఇతర రాష్ట్రాల్లోని విధానాలను అధ్యయనం చేసి ఒక కొత్త విధానాన్ని తీసుకొస్తున్నాం' అని వివరించారు. 'సంక్షేమ పథకాల అమలు విషయంలో వివిధ శాఖల సమాచారమంతా ఒకే కార్డులో పొందుపరుస్తాం. 30 శాఖల సమాచారం ఈ ఫ్యామిలీ డిజిటల్ కార్డులో ఒక్క క్లిక్‌తో అందుబాటులోకి వచ్చేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది. ఒక రాష్ట్రం ఒక కార్డుతో ప్రభుత్వం ముందుకెళుతోంది. అర్హులైన అందరికీ సంక్షేమ పథకాలు అందించేందకే ఈ విధానం. మీ కుటుంబాలకు ఒక రక్షణ కవచంలా ఫ్యామిలీ డిజిటల్ కార్డు ఉంటుంది' అని రేవంత్ రెడ్డి తెలిపారు. 'అన్ని సంక్షేమ పథకాలు ఒకే కార్డు ద్వారా అందించనున్నాం. రేషన్, ఆరోగ్యశ్రీ, ఫీజు రీయింబర్స్ మెంట్, ఇతర సంక్షేమ పథకాలన్నింటికీ ఈ కార్డు ఉపయోగపడుతుంది. ఫ్యామిలీ డిజిటల్ కార్డులో ప్రతీ ఒక్కరి హెల్త్ ప్రొఫైల్ కూడా పొందుపరుస్తాం. పేదలను ఆదుకునేందుకే ఫ్యామిలీ డిజిటల్ కార్డు. అమలులో సమస్యలు గుర్తించేందుకు ఇవాళ పైలట్ ప్రాజెక్టును చేపడుతున్నాం. పైలట్ ప్రాజెక్ట్‌లో వచ్చే సమస్యల ఆధారంగా పరిష్కారాలతో ముందుకెళతాం' అని ముఖ్యమంత్రి వివరించారు. 'హైదరాబాద్ నగరాన్ని కాపాడాలనే ఉద్దేశంతోనే హైడ్రా, మూసీ ప్రాజెక్టును తీసుకొస్తున్నాం. కిరాయి మనుషులతో మీరు చేసే హడావుడి తెలంగాణ సమాజం గమనిస్తోంది. ప్రత్యామ్నాయం ఏం చేయాలో చెప్పండి ప్రభుత్వం వినడానికి సిద్ధంగా ఉంది. హైడ్రాపై అసెంబ్లీలో చర్చ జరిగినప్పుడు ఎందుకు మాట్లాడలేదు. మూసీ మురికిలో బ్రతుకుతున్న పేదలకు ఇళ్లు ఇచ్చి, రూ.25 వేలు ఇచ్చి వారి ఆత్మగౌరవాన్ని పెంచుతున్నాం' అని రేవంత్ రెడ్డి తెలిపారు.

# సమంతకు కొండా సురేఖ క్షమాపణలు

మొదటి పేజి తరువాయి

బీఆర్ఎస్ పేరిట సోషల్ మీడియాలో జరిగిన ట్రోలింగ్‌తో బీజం పడింది. అక్కడ జరిగిన కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో మెదక్ ఎంపీ రఘునందన్‌రావు ఒక నూలు దండను మంత్రి సురేఖ మెడలో వేశారు. కొందరు ఈ ఫోటోను పెట్టి అసభ్య భావంతో ట్రోలింగ్ చేశారు. దీనిపై కొండా సురేఖ ఆవేదన వ్యక్తం చేశారు. సురేఖపై ట్రోలింగ్‌కు నిరసనగా కొందరు కాంగ్రెస్ కార్యకర్తలు, చేనేత కార్మికులు తెలంగాణ భవన్ వద్ద ఆందోళన వ్యక్తం చేశారు. బుధవారం మీడియాతో కేటీఆర్ చిట్‌చాట్ చేస్తూ కొండా సురేఖను విమర్శించారు. తనను ట్రోల్ చేశారంటూ సురేఖ దొంగ ఏడుపులు ఏడుస్తున్నారని వ్యాఖ్యానించారు. అనంతరం కొండా సురేఖ తీవ్రంగా స్పందిస్తూ వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు.

### అక్కినేని కుటుంబాన్ని ప్రస్తావిస్తూ..

గాంధీ జయంతి సందర్భంగా మహాత్ముడికి నివాళులర్పించిన అనంతరం బాపూఘాట్ వద్ద, గాంధీభవన్‌లో మీడియాతో మాట్లాడుతూ కేటీఆర్‌పై విరుచుకుపడ్డారు. తన వ్యక్తిత్వాన్ని హత్య చేయాలని బీఆర్ఎస్ నేతలు చూస్తున్నారని.. అలాంటప్పుడు తాను దొంగ ఏడుపులు ఎందుకు ఏడుస్తానని ప్రశ్నించారు. సినీ నటి సమంత, నాగార్జున కుమారుడు నాగచైతన్య విడిపోవడానికి కేటీఆరే కారణమని.. ఆయన చాలా మంది హీరోయిన్లను బెదిరించి లొంగదీసుకునే ప్రయత్నం చేశారని వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. "నాగచైతన్య, సమంత విడిపోవడానికి కారణం కేటీఆరే.

చాలా మంది హీరోయిన్లు సినిమా ఫీల్డ్ నుంచి తప్పుకుని త్వరగా పెళ్లిళ్లు చేసుకోవడానికి కారణం కూడా కేటీఆరే. ఆయన డ్రగ్స్‌కు అలవాటు పడి, వాళ్లకూ డ్రగ్స్ అలవాటు చేశారు. వాళ్ల జీవితాలతో ఆడుకునేలా బ్లాక్‌మెయిల్ చేసి ఇబ్బందులు పెట్టారు. వాళ్లను డ్రగ్స్ కేసులో ఇరికించి ఆయన తప్పుకున్నారు. వాళ్ల ఫోన్లు ట్యాప్ చేసి, రహస్యంగా మాట్లాడుకున్న విషయాలను రికార్డు చేసి వాళ్లకు వినిపించేవారు.

కేటీఆర్‌పై ఆరోపణలు

ఆ రికార్డులను అడ్డుపెట్టుకుని బెదిరించేవారు" అని కొండా సురేఖ ఆరోపించారు. నిజానికి పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా కేటీఆర్ తనను ట్రోల్ చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని, కానీ అలా ఎందుకు చేయలేదని ప్రశ్నించారు. హైదరాబాద్ మేయర్ గద్వాల విజయలక్ష్మి గురించి, మంత్రి సీతక్క గురించి కూడా గతంలో ఇలాంటి పోస్టులే పెట్టారని.. ఇప్పుడు తనపై పెడుతున్నారని మండిపడ్డారు. తనపై ట్రోలింగ్ చేసినవారు, వారి వెనుక ఉండి నడిపిస్తున్న వారిపై కేసులు పెడుతున్నామని చెప్పారు.

### దుమారం రేపిన కొండా సురేఖ వ్యాఖ్యలు

అయితే, కొండా సురేఖ చేసిన వ్యాఖ్యలపై అటు రాజకీయాల్లో ఇటు సినీ రంగానికి చెందిన ప్రముఖులు స్పందించారు. ఆమె చేసిన వ్యాఖ్యలు సరికాదని, క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ తరుణంలో కొండా సురేఖ బుధవారం అర్ధరాత్రి సమంతకు ట్వీట్ చేశారు. తాను చేసిన వ్యాఖ్యల్ని ఉపసంహరించుకున్నట్లు ట్వీట్‌లో పేర్కొన్నారు. దీంతో ఆ వివాదం సద్దుమణిగినట్లైంది.

# కూల్చి వేతలపై సీఎం రేవంత్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు

మొదటి పేజి తరువాయి



కేటీఆర్..హరీష్..సెక్రటేరియట్ రండి అని పిలుపు నిచ్చారు. చెరువులు ఆక్రమించుకున్నాడు ఎవరు అనేది చర్చిద్దాం అన్నారు. బీఆర్ఎస్, బీజేపీ నాయకులకు సూచన చేస్తున్న అన్నారు. హైదరాబాద్ చెరువుల లెక్క తీద్దామన్నారు. ఎవరు ఆక్రమణ చేశారు.. ఎవరు వెంచర్ వేశారు.. అనేది లెక్క తీద్దాం అన్నారు. తాగు నీరు అందించే చెరువుల్లో ఫాం హౌస్ కట్టుకున్నారని మండిపడ్డారు. చెరువులో నీళ్ళు రోడ్ల మీదకు వస్తున్నాయని.. పరిష్కారం చూపించాలన్నారు. పేదలను అడ్డం పెట్టుకొని ఫాం హౌస్ లు కాపాడాలని చూస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇంకుడు గుంతలు లేని ఇండ్లకు అనుమతి ఇవ్వమన్నారు. మూసి ఆక్రమించిన వారికి ఎలా సాయం చేద్దాం అనేది చెప్పండి? డబుల్ బెడ్ రూం ఇచ్చామన్నారు. చదువుకు స్కూల్ పెడుతున్నామన్నారు. ఈటెల కు వచ్చిన దుఃఖం ఏంది? వాళ్ళు బాగుండటం ఇష్టం లేదా? ప్రభుత్వం పేదల గొంతు కోయద్దు.. చెరువుల్లో నిర్మాణాలు తొలగించాల్సిందే అన్నారు. నాలా లాపై నిర్మాణాలు తొలగించాల్సిందే అన్నారు. మూసి బాధితులకు ఇల్లు తో పాటు%ొ% తొవ్వ ఖర్చులకు 15 వేలు ఇచ్చినం అన్నారు. నివేప్పుడైన ఇలాంటి ఆలోచన చేశావా? ఈటెల పదేళ్లు ఉన్నావు కదా.. అన్నారు. పేదలకు ఇండ్లు ఇవ్వడం నేరమా? బఫర్ జోన్ లో ఉన్న వాళ్లకు ఎంత సాయం చేయాలో చెప్పు..అని ప్రశ్నించారు. నల్గొండ జిల్లా ప్రజలు మూసి బాధ భరించలేక పోతున్నారు. నల్గొండలో అడుగు పెట్టు.. మూసి తో పంటలు ఎంత కాలుష్యం అవుతుంది అనేది చూడు అని తెలిపారు. నల్గొండ ప్రజా కోసం ప్రక్షాళన చేయాలన్నారు. నెత్తి మీద జుట్టు లేనోడు కూడా బుల్డోజర్ నా మీద నుండే పోవాలి అంటున్నారని వ్యంగాస్త్రం వేశారు. మీకోసం ఏం కొనం.. దారిలో పోయే కుక్క కరిచినా చస్తరన్నారు. తొలగిస్తే సంచులు వస్తున్నాయి అంటాడు ఒకడు.. తొలగిస్తే తిట్లు పడుతున్న.. భవిష్యత్ కోసం నేను ఆలోచన చేస్తున్న కేటీఆర్.. అడ్డగోలుగా మాట్లాడుతున్నాడని మండిపడ్డారు. మాట్లాడటానికి నోరు.. రాసుకోవడానికి టీవీ ఉందని ఏది పడితే అది మాట్లాడకు అని మండిపడ్డారు. సబితమ్మ పేద అరుపులు అరవకు అన్నారు. నీ ముగ్గురు కొడుకుల ఫాం హౌస్ లు లేవా..? అని ప్రశ్నించారు. నీ ఫార్మ్ హౌస్ ల లెక్క కూడా ఉందన్నారు. హరీష్ రావు నీకు అమీన్ పూర్ లో ఫాం హౌజ్ ఉంది కదా? అది అక్రమం కాదా..? అని ప్రశ్నించారు. పేదల ఇండ్లు గొలగొట్టటమే గాక దాన్ని అడ్డుకుంటున్నా కేటీఆర్ హరీష్ రావు టిఆర్ఎస్ పార్టీ నాయకుల మీద తప్పుడు ఆరోపణలు చేస్తున్నారు కేటీఆర్ హరీష్ రావు డ్రామాలాడుతున్నారని చెప్తున్నారు. కేక్ మరి హైకోర్టు కూడా డ్రామాలు ఆడిందా? హైకోర్టు కూడా కేటీఆర్ హరీష్ రావు చెప్పినట్టే చెప్పిందా? పేదల ఇండ్ల జోలికి వెళ్ళవద్దు అని చెప్పి హైకోర్టు మొన్న తిట్టలేదా? మీ ప్రభుత్వం అన్ని మీ పార్టీ నాయకులే మీరు చేసే తప్పుని చెప్పలేదా మీ పార్టీ నాయకుడు నిజాంబాద్ మాజీ ఎంపీ మధుఅక్షి గౌడ్ ఏకంగా మూసి బాధితులకు తరఫున కోర్టులో వాదిస్తానని ప్రకటన చేయలేదా దానం నాగేందర్ అన్న కూడా ఈ తప్పుని చెప్పలేదా మీ పిసిసి ప్రెసిడెంట్ కూడా ఇది తప్పు అని చెప్పలేదా ఏదన్న చెపితే నమ్మేటట్టు ఉండాలి రండి సెక్రటేరియట్ అంటే వస్తారు అలను సెక్రటేరియట్ విల్లి బ్రతిమిలాడాలనుకుంటున్నారా ప్రజల తరఫున పోరాడే నాయకులు వాళ్ళిద్దరూ వాళ్లు ప్రజల కోసమే పని చేస్తారు మీ తాయిలాల కోసం మీ బుజ్జి గింపుల కోసం మీ బెదిరింపులకు భయపడరు వాళ్లు తెలంగాణ ఉద్యమ నాయకులు ప్రజల కష్టమొస్తే ఆల ఇంటి దగ్గరకి ప్రత్యక్షమైతరు మీలాగా ఢిల్లీ చుట్టూ చెక్కర్లు కొట్టారు రేవంత్ అన్న అదిష్టానం మిమ్మల్ని తిట్టినా ఇంకా బుద్ధి వస్తలేదు మీకు ఈ హైడ్రాను బంద్ చేయండి మూసి ప్రక్షాళన బంద్ చేయండి మూసి ప్రక్షాళన మీద అఖిలపక్షం తో కమిటీని వేయండి.

# బీసీ కుల వృత్తుల్లో నైపుణ్యం పెంచి జీవనోపాధి పెంపొందించేలా ఆర్థిక చేయూత..



అమరావతి: అమరావతిలో బీసీ సంక్షేమ శాఖలో కేంద్ర ప్రభుత్వ పథకాలు అమలుపై వర్క్ షాప్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మంత్రి సవిత పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం సహకారంతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో సీడ్ పథకం అమలు చేస్తున్నామన్నామని తెలిపారు. ఏపీలో ఇప్పటికే 6 జిల్లాలో సీడ్ పథకం అమలు చేస్తున్నాం.. త్వరలో మిగిలిన 20 జిల్లాలో అమలు చేస్తామని మంత్రి చెప్పుకొచ్చారు. ఇక, సీడ్ పథకం కింద బీసీ- ఏలో ఉన్న సంచార జాతుల జీవన ప్రమాణాలు పెంచేలా నిర్ణయం తీసుకుంటాం.. అలాగే, 100 బీసీ హాస్టళ్లలో ఎస్ఆర్ శంకరన్ రిసోర్స్ సెంటర్ల ఏర్పాటుకు చర్యలు తీసుకున్నామని మంత్రి సవిత వెల్లడించారు. ఇక, బీసీ హాస్టళ్లను తరుచూ విజిట్ చేయాలని జిల్లా అధికారులకు మంత్రి సవిత ఆదేశాలు జారీ చేశారు. బీసీ స్టడీ సర్కిళ్ల ద్వారా అన్ని కాంపిటీటివ్ పరీక్షలకు శిక్షణ ఇస్తామని అన్నారు. ఇక, బీసీ హాస్టళ్లు, గురుకుల పాఠశాలలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయనున్నట్లు మంత్రి వెల్లడించారు. అలాగే, బీసీ కులాల వృత్తుల్లో నైపుణ్యం పెంచి జీవనోపాధి పెంపొందించేలా వారికి ఆర్థిక చేయూత అందిస్తామన్నారు. ప్రతి ఒక్కరు ఆర్థికంగా ఎదిగేలా ఈ ప్రభుత్వం చర్యల తీసుకుంటుందని చెప్పారు.

గౌతమ్ న్యూస్ తెలుగు దిన పత్రిక
శనివారం - 05 - అక్టోబర్ - 2024

# బ్రాహ్మణపల్లిలో అర్ధరాత్రి క్షుద్రపూజల కలకలం





(గౌతమ్ న్యూస్): బ్రాహ్మణపల్లి చెందిన ఎండి జానిమియా గారికి చెందిన చెలకలో సుమారు 11గంటల సమయం పదిమంది మంత్రాలు చదువుతూ ఉన్న సంఘటన జరిగింది.. వివరాలు నేను అనగా ఎండి ఆఫ్రోజ్ రాత్రి11గంటలకు పొలానికి మోటర్ పెట్టడం కోసం నా బైక్ వేసుకుని వెళ్ళాను అయితే కొందరు చుట్టూ నిల్చోని ఏవో మంత్రాలు ఉచ్చరిస్తూ ఉన్నారు నా బైక్ హారన్ కొట్టినా నన్ను వాళ్ళు పట్టించుకోకుండా తమ పనిలో నిమగ్నమయ్యారు ఇలా కాదని నేను ఊర్లో వచ్చి మా కుటుంబ సభ్యులకు అలాగే ఊర్లో పెద్దలకు తీసుకుని వెళ్తే అక్కడ గడి తండాకు చెందిన అంగోత్ రవి కుటుంబం అలాగే వేరే ప్రాంత బుతా వైద్యులు ఉన్నారు అప్పుడే పూజ మొదలు అయ్యి ఉండొచ్చు అక్కడ కొబ్బరి కాయలు కొట్టి పసుపు కుంకుమ చెల్లుకుంటు ఏవో గుర్తులు వేసి చిన్న గుంట తీసి మట్టి బొచ్చలో నింపుకుని ఉన్నారు అందరూ దగ్గరకు వెళ్లి అడుగుతే ఒక్కకరు ఒకలా పొంతన లేని సమాధానం చెబుతున్నారు.

## జర్నలిస్ట్ కుటుంబాల భరోసకు ఇన్సూరెన్స్
## మెట్‌పల్లి ప్రెస్ క్లబ్ ప్రింట్ మీడియా అధ్యక్షుడు ఆగ సురేష్



మెట్ పల్లి(గౌతమ్ న్యూస్): జర్నలిస్ట్ కుటుంబాల భరోసా కోసం ఇన్సూరెన్స్ పాలసీ ఉపయోగం పడుతుందని టి యు డబ్ల్యు జే. ఐజేయు మెట్‌పల్లి ప్రెస్ క్లబ్ ప్రింట్ మీడియా అధ్యక్షుడు ఆగ సురేష్ అన్నారు. శుక్రవారం పట్టణంలోని ప్రెస్ క్లబ్ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో చేయించిన నూతన, రీనివల్ 40 పోస్టల్ ఇన్సూరెన్స్ పాలసీ బాండ్ పేపర్లను సభ్యులకు పంపిణీ చేశారు. జర్నలిస్టులు విధినిర్వహణలో రాత్రి పగలు అని తేడా లేకుండా ఆయా ప్రాంతాలకు వెళు తుంటారని అనుకోని ప్రమాదాలు సంభవించినప్పుడు ఇన్సూరెన్స్ పాలసీ బాసటగా నిలుస్తుందని ఉద్దేశంతో ప్రెస్ క్లబ్ సభ్యులకు ఇన్సూరెన్స్ పాలసీ చేయించడం జరిగిందని అన్నారు. జర్నలిస్టులకు మెట్‌పల్లి ప్రెస్ క్లబ్ ప్రింట్ మీడియా అండగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి భూరం సంజీవ్, గౌరవ అధ్యక్షుడు దాసం కిషన్, ఉపాధ్యక్షులు మాసుల ప్రవీణ్, మహ్మద్ అజీమ్, సంయుక్త కార్యదర్శి జంగం విజయ్,కోశాధికారి మక్సుధ్, ఆర్గనైజింగ్ సెక్రటరీ ఆదిల్ పాషా, జోరిగే శ్రీనివాస్, కార్యవర్గ సభ్యులు ఎస్ కే సాజిద్,ఆదిల్ పాషా,ఎండి ఆఫ్రోజ్, మహేందర్, దికొండ మురళి, బాషెట్టి హరీష్,ఎండీ సమీయొద్దీన్..మెట్‌పల్లి ప్రెస్ క్లబ్ ప్రింట్ మీడియా సభ్యులు పాల్గొన్నారు.

## రెడ్డి బజార్లో ఫ్రైడే డ్రైడే, మెడికల్ క్యాంపును పరిశీలించిన
### సబ్ యూనిట్ ఆఫీసర్ వడ్డే బోయిన శ్రీనివాస్



మానుకోట జిల్లా ప్రతినిధి (గౌతమ్ న్యూస్): మానుకోట జిల్లా మున్సిపాలిటీ రెడ్డి బజార్ మరియు పులి గోపాల్ రెడ్డి నగర్ నందు నిర్వహించిన ఫ్రైడే డ్రై డే నుమరియు మెడికల్ క్యాంపును పరిశీలించి సబ్ యూనిట్ ఆఫీసర్ శ్రీనివాస్ మాట్లాడుతూ పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని డ్రైనేజీని పరిశీలించి శుభ్రపరిచే విధంగా మున్సిపల్ సహకారం తీసుకోవాలి. అలాగే 33 మందిని పరీక్షించి ఉచితంగా మందులను అందజేయడం జరిగిందన్నారు అలాగే జ్వరం బాధితులు లేరని, జ్వరాలు తగ్గుముఖం పట్టాయని వ్యక్తిగత శుభ్రత అవసరమని, అలాగే ఇంటి చుట్టు నీరు నిల్వ ఉండకుండా చూడాలని ఇంటిముందు ఉన్న డ్రైనేజీని శుభ్రత పరిచే విధంగా మున్సిపల్ సిబ్బందికి తెలియచేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎం.ఎల్.హెచ్.పి డాక్టర్ నితిన్, లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు గూగుల్ భీమా నాయక్, మంగీలాల్ నాయక్, ఏ ఎన్ ఎం లలిత, ఆశలు ఉపేంద్ర, రమ, లక్ష్మి, మున్సిపాలిటీ వార్డు ప్రజలు పాల్గొన్నారు.

## తపస్ మెదక్ జిల్లా మహిళా ఉపాధ్యక్షురాలి గాబల్ శెట్టి రేఖా



చేగుంట,(గౌతమ్ న్యూస్): తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం(తపస్)మెదక్ జిల్లా తపస్ మహిళా ఉపాధ్యక్షురాలి గా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చేగుంట, చేగుంట మండలం ఎన్నికైనట్లు తపస్ మెదక్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు జిడ్డి ఎల్లం, చల్లా లక్ష్మణ్ తెలిపారు. ఈ సందర్భంగా బల్ శెట్టి రేఖా మాట్లాడుతూ తపస్ సంఘం అభివృద్ధికి కృషి చేస్తామని,సంఘము యొక్క రాష్ట్ర, జిల్లా శాఖ ఆదేశాలను పాటిస్తూ, ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని వారు అన్నారు

## తపస్ జిల్లా కార్యదర్శుల ఎన్నిక



చేగుంట,(గౌతమ్ న్యూస్): తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం(తపస్)మెదక్ జిల్లా కార్య దర్శులుగా మెట్టు శేఖర్ ఎంపీ పీఎస్ గోమారం, శివంపేట మండలం, ఈగ కృష్ణమూర్తి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల రాయిలా పూర్ కౌడిపల్లి మండలం, వడ్ల ప్రవీణ్ కుమార్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కుర్తివాడ పాపన్నపేట మండలం, అల్లం ఆంజనేయులు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మాదూరు చిన్న శంకరం పేట్ మండలం ,గొల్ల కృష్ణమూర్తి ప్రాథమి ఉన్నత పాఠశాల ఫరీద్ పూర్, హవెలి ఘన్ పూర్ మండలం ఎన్నికైనట్లు తపస్ మెదక్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు జిడ్డి ఎల్లం, చల్లా లక్ష్మణ్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తపస్ సంఘం అభివృద్ధికి కృషి చేస్తామని,సంఘము యొక్క రాష్ట్ర, జిల్లా శాఖ ఆదేశాలను పాటిస్తూ, ఉపాధ్యాయులకు,విద్యారంగానికి అవసరమైన సేవలు అందిస్తామని వారు తెలియజేశారు.



## రైతులతో కిక్కిరిసిపోయినా తొర్రూరు పట్టణం



తొర్రూరు (గౌతమ్ న్యూస్): తొర్రూర్ మండల కేంద్రంలోని విశ్రాంతి భవనం ఆవరణలో రాష్ట్ర మాజీ మంత్రివర్యులు, పాలకుర్తి బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆధ్వర్యంలో మహా ధర్నా,ఈ కార్యక్రమంలో హరీష్ రావు మాట్లాడుతూ ఎలాంటి షరతులు లేకుండా 2 లక్షలు రుణ మాఫీ, దసరా పండుగా లోపు రైతుబంధు జమ మరియు వరంగల్ డిక్లరేషన్ నీ అమలు చెయ్యాలి లేని పక్షంలో దసరా తర్వాత ఢిల్లీలోని రాహుల్ గాంధీ ఇంటి ముందు రైతులతో కలిసి ధర్నా చేస్తాం అన్నారు.. కార్యక్రమంలో ముఖ్య అతిధిగా పాల్గొన్న రాష్ట్ర మాజీ మంత్రివర్యులు, సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు మరియు మాజీ ఎమ్మెల్యే లు, ఏమ్మెల్సీలు, మాజీ కార్పొరేషన్ చైర్మన్ లు, బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు, రైతులు భారీ ఎత్తున పాల్గొన్నారు....

# గిరిజన భవన్ లో ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం 50వ వసంత వేడుకలు




మానుకోట జిల్లా ప్రతినిధి (గౌతమ్ న్యూస్): ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పి డి ఎస్ యు) ఏర్పడి 50 వసంతాలు పూర్తయిన సందర్భంలో మహబూబాబాద్ లోని స్థానిక గిరిజన భవన్ లో అర్థ శతాబ్దోత్సవ సభను నిర్వహించారు. పీడీ ఎస్ యూ రాష్ట్ర మాజీ నాయకులు బలాష్టి రమేష్ అధ్యక్షతన నిర్వహించిన ఈ సభలో ఇఫ్టూ జాతీయ ఉపాధ్యక్షులు బూర్గుల ప్రదీప్, పిడిఎస్యు రాష్ట్ర మాజీ నాయకులు కె గోవర్ధన్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఇఫ్టూ జాతీయ ఉపాధ్యక్షులు బూర్గుల ప్రదీప్ మాట్లాడుతూ శాస్త్రీయ విద్య, కామన్ విద్యా విధానము, సమసమాజం, నూతన ప్రజాస్వామ్య విప్లవం లాంటి ఉన్నత ఆశయాలతో ఏర్పడిన సంస్థ పిడిఎస్యు అని, 50 ఏళ్ల విప్లవ ప్రస్థానంలో విద్యార్థుల పక్షాన పిడిఎస్యు బాధ్యతగా కొట్లాడుతూనే విద్యా ప్రవేటికరణ, కార్పొరేటీరణకు వ్యతిరేకంగా పోరాడిందని అన్నారు. సాంప్రదాయ, సంస్కరణ వాద విద్యార్థి సంఘాలను తుత్తినీయం చేస్తూ విద్యార్థులందరికీ విప్లవ చైతన్యాన్ని అందించిన సంస్థ అని, విద్యార్థులందరిని ఉద్యమాల బాట పట్టించిన సంస్థ ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం అని పేర్కొన్నారు. ఆ స్ఫూర్తితో విద్యార్థులు తమ హక్కుల సాధన కోసం, సమస్యల పరిష్కారం కోసం నిత్యం సమరశీల పోరాటాలు నిర్వహిస్తూనే సమాజం కోసం సాగే పోరాటంలో భాగ్యస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. పి డి ఎస్ యు మాజీ నాయకులు కే గోవర్ధన్ మాట్లాడుతూ విప్లవ ప్రస్థానంలో అనేకమంది విద్యార్థి రత్నాలు పిడికిలి ఎత్తి పి డి ఎస్ యు కొరకు తమ ప్రాణాలు తృణప్రాయంగా అర్పించారని కామ్రేడ్ జార్జిరెడ్డి మతోన్మాద శక్తుల దాడిలో ఉస్మానియా యూనివర్సిటీలో నెలకొరిగాడని, కామ్రేడ్ జంపాల చంద్రశేఖర ప్రసాద్, శ్రీపాద శ్రీహరి ఎమర్జెన్సీ సీక్రెట్ చీకట్లో నాటి నియంతృత్వంలో పాలకుల దోపిడీ తూటాలకు తమ ప్రాణాలను అర్పించారని, కోలాశంకర్, చేరాలు, రంగవల్లి, స్నేహలత, మారోజు వీరన్న, మధుసూదన్ రాజు యాదవ్, యానాల వీరారెడ్డి, రమణయ్య లాంటి ఎందరో విద్యార్థి నేతలు తమ విలువైన ప్రాణాలను ప్రగతిశీల విద్యార్థి ఉద్యమానికి ఇచ్చి ఈ సంస్థను సమున్నతంగా నిలబెట్టారని వివరించారు. అందరికీ సమానమైన, శాస్త్రీయమైన విద్య కోసం, సమాన అవకాశాల కోసం సమరశీల పోరాటాలను నిర్వహించాలని తద్వారా నూతన ప్రజాస్వామిక విప్లవ అవగాహనతో విద్యార్థులంతా సమ సమాజం కోసం పోరుసల్పాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టిపిటిఎఫ్ రాష్ట్ర పూర్వ ప్రధాన కార్యదర్శి మైస శ్రీనివాస్, టీపీటీఫ్ జిల్లా అధ్యక్షులు చుంచు శ్రీశైలం, పి డి ఎస్ యు పూర్వ నాయకులు మండల వెంకన్న, గౌని ఐలన్న, బండారి ఐలన్న , పి డి ఎస్ యు రాష్ట్ర అందరూ అధ్యక్షులు భువనగిరి మధు, జిల్లా అధ్యక్షులు ఏం నాగరాజు, టి.హరీష్, కవి, గాయకుడు కొమిరే సాకి, న్యాయవాది మామిడాల సత్యనారాయణ, రాకేష్, బి నారాయణ, జనార్దన్ రాజు, సోమ విష్ణువర్ధన్, సోమారపు ఐలయ్య, లింగన్న, కే శ్రీనివాస్ అడ్వకేట్, సాగర్, తెల్లా శ్రీనివాస్, పాత్రికేయులు ఉపేందర్ మహబూబాబాద్ ప్రాంత పూర్వ పి డి ఎస్ యు నాయకులు, సభ్యులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# రావిరాల గ్రామంలో నిత్యవసర సరుకులు పంపిణీ చేసిన

## లయన్స్ క్లబ్ అఫ్ హైదరాబాద్ షెఫర్డ్, శ్రీ సత్య చారిటబుల్ కంటి హాస్పిటల్, బేరా సొసైటీ ప్రతినిధులు



మానుకోట జిల్లా ప్రతినిధి(గౌతమ్ న్యూస్): లయన్స్ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ షెఫర్డ్, శ్రీ సత్య చారిటబుల్ కంటి హాస్పిటల్ బేరా సొసైటీ ఆధ్వర్యంలో నిత్యవసర సరుకులు నెల్లికుదురు మండలం రావిరాల గ్రామంలో పంపిణీ చేశారు. గత కొన్ని రోజుల క్రితం మహబూబాబాద్ జిల్లా అని అతలాకుతలం చేసిన వర్షం కారణంగా నిరాశరసులైన రావిరాల గ్రామానికి తమవంతుగా లయన్స్ క్లబ్ హైదరాబాద్ షెఫర్డ్, శ్రీ సత్య చారిటబుల్ కంటి హాస్పటల్ బేరా సొసైటీ ఆధ్వర్యంలో సుమారు 800 కుటుంబాలకు నిత్యావసర సరుకులు, పిల్లలకు మహిళలకు న్యూట్రిషన్ కిడ్స్ అందించడం జరిగింది. లయన్స్ క్లబ్ హైదరాబాద్ షెఫర్డ్ చైర్మన్ లయన్ రొయ్యూరు సురేష్ మాట్లాడుతూ ఎన్నడూ లేని విధంగా మహబూబాబాద్ జిల్లాని వర్షంఅన్ని విధాలుగా నష్టం చేసింది. రావిరాల గ్రామంలో చెరువు కట్ట తెగి, ఇండ్లు నీట మునిగి ఆస్తి నష్టం జరిగింది. రాష్ట్ర ప్రభుత్వం ఇలాంటి వారిని ఆదుకోవాలి. లయన్స్ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ షెఫర్డ్ ఆధ్వర్యంలో మేము మా వంతుగా రావిరాల గ్రామానికి ఎంతోకొంత మేలు చేయాలి అనే ఉద్దేశంతో ఈ నిత్యవసర వస్తువులు పంపిణీ కార్యక్రమం, విద్యార్థినీ విద్యార్థులకు న్యూట్రిషన్ కిడ్స్ అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ షెఫర్డ్ సెక్రటరీ, శ్రీ సత్య చారిటబుల్ కంటి హాస్పిటల్, బేరా సొసైటీ చైర్మన్ లయన్ డాక్టర్ ధారావత్ రెడ్డి నాయక్ మాట్లాడుతూ గత కొన్ని రోజుల క్రితం రావిరాల గ్రామానికి, చాలా నష్టం వాటిల్లింది. అది తెలుసుకొని మేము మా వంతుగా లైన్స్ క్లబ్ హైదరాబాద్ షెఫర్డ్, శ్రీ సత్య చారిటబుల్ కంటి హాస్పిటల్ బేరా సొసైటీ ఆధ్వర్యంలో రావిరాల గ్రామానికి వచ్చి సహాయం చేయడానికి మాకు అవకాశం ఇచ్చిన మీకు ధన్యవాదాలు. ఇలాంటి సేవా కార్యక్రమాలు మీ గ్రామంలో ముందు ముందు చాలా నిర్వహిస్తామని హామీ ఇస్తున్నాం. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అఫ్ హైదరాబాద్ షెఫర్డ్ చైర్మన్ లయన్ డాక్టర్ రొయ్యూరు సురేష్, లయన్ డాక్టర్ ధారావత్ రెడ్డి నాయక్, బేరా సొసైటీ ప్రతినిధులు, సంపత్, రమేష్, శీను, రావిరాల గ్రామ నాయకులు, నెల్లికుదురు మండల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



## కూటమి ప్రభుత్వం ఎన్నికల ముందు ప్రకటించిన హామీని అమలు చేయండి.. సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో తహసీల్దార్ కార్యాలయం వద్ద నిరసన...

# ఉచితంగా ఇసుక ఇవ్వాలి..




పోలవరం (గౌతమ్ న్యూస్): బుట్టాయగూడెం. అక్టోబర్ 04 : ఉచిత ఇసుక విధానం పేరుతో గతం కంటే ఇసుక ధరలను విపరీతంగా పెంచి,అందుబాటులో లేకుండా చేసిన ప్రభుత్వ విధానాలను త్రిప్పికొట్టాలని సిపిఎం పార్టీ మండల కార్యదర్శి తెల్లం రామకృష్ణ అన్నారు.కూటమి ప్రభుత్వం ఎన్నికల ముందు ప్రకటించిన ఉచిత ఇసుక హామీని అమలు చేయాలని సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో శుక్రవారం తహసీల్దార్ కార్యాలయం వద్ద నిరసన కార్యక్రమం చేపట్టారు.ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి తెల్లం రామకృష్ణ మాట్లాడుతూ ఎన్నికల హామీగా ఇచ్చిన ఉచిత ఇసుక విధానాన్ని పేరులో కాకుండా ఆచరణలో కూడా అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.గత ప్రభుత్వం ఇసుక ధరను విపరీతంగా పెంచి భవన నిర్మాణ కార్మికుల ఉపాధిని దెబ్బకొట్టడమే కాకుండా పేద, మధ్య తరగతి ప్రజల స్వంత ఇంటి కలదు గాల్లో కలిపిందన్నారు.కొత్తగా ఏర్పడ్డ ప్రభుత్వం ఎన్నికల సందర్భంగా మేము అధికారంలోకి వస్తే ఇసుక ధరలను తగ్గిస్తామని, ఉచిత ఇసుక విధానాన్ని అమలు చేస్తాం, ఇసుక అందుబాటులో ఉండేలా చేస్తామని హామీ ఇచ్చిందని గుర్తుచేశారు.పేరుకు మాత్రమే ఉచిత ఇసుక విధానం, రవాణ రేట్లు, ఆ రేట్లు, ఈ రేట్లు అంటూ గతంలో 1500 రూపాయలు ఉండే ఇసుక ధర ఇప్పుడు 2 వేలు నుండి 3 వేల వరకు వసూలు చేయడం దుర్మార్గం అన్నారు.. ప్రజానీకం ఇండ్ల కట్టుకోవాలంటే ఇప్పటికే సీమెంటు, ఐరన్, చిప్స్, ఇటుక తదితర భవన నిర్మాణ సామాగ్రి రేట్లు విపరీతంగా పెరిగిపోయి ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఇప్పుడు ఇసుక ధరలు పెరగడంతో ప్రజలపై భవన నిర్మాణ వ్యయం భారీగా పెరిగింది. రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిన ఉచిత ఇసుక విధానం ఏమాత్రం ప్రజలకు అనుకూలంగా లేదని దీన్ని ఉపసంహరించుకొని తక్షణం ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీ ప్రకారం ఉచిత ఇసుక విధానాన్ని అమలు చేయాలని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం ఇసుకను అందుబాటులోకి తీసుకురావాలని భవన నిర్మాణ కార్మికుల ఉపాధిని కాపాడాలన్నారు. అనంతరం సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని కార్యాలయంలోని సీనియర్ అసిస్టెంట్ కుంజా గంగరాజు కు అందజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గసభ్యురాలు మొడియం నాగమణి, జిల్లా కమిటీ సభ్యులు ఏ ఫ్రాన్సిస్, తామా ముత్యాలమ్మ, మండల నాయకులు కోర్స జలపాలు, పోలోజు నాగేశ్వరావు, కారం భాస్కర్ గిరిజన జ్యోతి అధ్యక్షులు కూరం సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు...

## జర్నలిస్టు లకు అండగా ప్రెస్ క్లబ్..మెట్‌పల్లి ప్రెస్ క్లబ్ ప్రింట్ మీడియా అధ్యక్ష, కార్యదర్శులు..ఆగ సురేష్, భూరం సంజీవ్



మెట్ పల్లి(గౌతమ్ న్యూస్): ఆపదలో ఉన్న జర్నలిస్ట్ లకు మెట్‌పల్లి ప్రెస్ క్లబ్ ప్రింట్ మీడియా (టీయూడబ్ల్యూజే ఐజేయు) అండగా నిలుస్తుందని మెట్‌పల్లి ప్రెస్ క్లబ్ ప్రింట్ మీడియా అధ్యక్ష, కార్యదర్శులు ఆగ సురేష్, భూరం సంజీవ్ లు అన్నారు. శుక్రవారం పట్టణంలోని ప్రెస్ క్లబ్ ప్రింట్ మీడియా కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఇటీవల అనారోగ్యానికి గురై చికిత్స పొందిన ప్రెస్ క్లబ్ గౌరవ అధ్యక్షుడు దాసం కిషన్ కు ప్రెస్ క్లబ్ తరుపున 5 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఇది వరకు దాదాపుగా 10 మంది జర్నలిస్టు లకు వివిధ రకాల సహాయాన్ని అందజేసినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు మాసుల ప్రవీణ్, మహ్మద్ అజీమ్, సంయుక్త కార్యదర్శి జంగం విజయ్,కోశాధికారి మక్సుధ్, ఆర్గనైజింగ్ సెక్రటరీ జోరిగే శ్రీనివాస్ కార్యవర్గ సభ్యులు ఎస్ కే సాజిద్,ఆదిల్ పాషా,ఎండి ఆఫ్రోజ్, మహేందర్, అజ్మీరా గంగాధర్ నాయక్..దికొండ మురళి, బాసెట్టి హరీష్ ఎండీ సమీయొద్దీన్..,మెట్‌పల్లి ప్రెస్ క్లబ్ ప్రింట్ మీడియా సభ్యులు పాల్గొన్నారు.

## ఆత్మ రక్షణ కరాటే దోహదపడుతుంది
### డి.ఎస్.పి ఉమామహేశ్వరరావు



మెట్ పల్లి (గౌతమ్ న్యూస్): ఆత్మ రక్షణకు కరాటే దోహదపడుతుందనీ మెట్ పల్లి డి.ఎస్.పి ఉమామహేశ్వరరావు పేర్కొన్నారు. ఈ మేరకు జగిత్యాల జిల్లా మెట్ పల్లి మండల కేంద్రంలోని సమావేశ మందిరంలోని జపాన్ కరాటే ఫోటో ఫెడరేషన్ ఆధ్వర్యంలో కరాటే బ్లాక్ బెల్ట్ గ్రేడింగ్ టెస్టు జగిత్యాల జిల్లా చీఫ్ ఇన్స్ట్రక్టర్ పసునూరి అవినాష్ తెలంగాణ స్టేట్ చీఫ్ ఇన్స్ట్రక్టర్ ఎం.ఎస్.పాషా.. ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ బెల్ టెస్ట్ లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ముఖ్యఅతిథిగా హాజరైనటువంటి మెట్పల్లి డి.ఎస్.పి. ఉమామహేశ్వరరావు సీఐ నిరంజన్ రెడ్డి చేతుల మీదుగా బెల్టులో ప్రశంస పత్రాలు అందజేయడం జరిగింది అనంతరం డి.ఎస్.పి మాట్లాడుతూ విద్యార్థులు ప్రాథమిక కరాటే దశ నుండి నేర్చుకున్నట్లయితే శారీరక దృఢత్వం మానసికల్లాస%శీ%తో పాటు ఆకతాయిల నుండి తమను తాము రక్షించుకోవచ్చు అని అన్నారు ప్రతి తల్లిదండ్రులు పిల్లలకు చిన్నప్పటినుండి కరాటే నేర్పించాలని సూచించారు ఈ కార్యక్రమంలో టెక్నికల్ డైరెక్టర్ ప్రభాకర్ ఆల్ రౌండర్ పి.డి గంగాధర్ సూపర్ ఇండెంట్ నరసింహారెడ్డి విద్యార్థులు విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు

# గౌతమ్ న్యూస్ కు స్పందన!!

## కొల్లాపూర్ రాజకీయాల పైన స్పందించిన ఇంటలిజెన్సీ విభాగం!!

## వరుసగా ప్రత్యేక కథనం పైన స్పందించిన ప్రభుత్వం!

నాగర్ కర్నూల్ , వనపర్తి బ్యూరో(గౌతమ్ న్యూస్): తెలంగాణ రాష్ట్రంలో ప్రతిష్టాత్మకంగా రాజకీయాల్లో కొల్లాపూర్ రాజకీయాలు కొల్లాపూర్ లో బయటపడ్డ దొరల కుట్ర అనే వార్తను స్పందిస్తూ తెలంగాణ రాష్ట్ర ఇంటిలిజెన్సీ విభాగం ఆరా తీయడానికి ముందుకు వచ్చినట్లు తెలిసింది, ఈ మధ్యకాలంలో కొల్లాపూర్ లో మంత్రి జూపల్లి కృష్ణారావు తన ఆధిపత్య పోరును చలాయిస్తూ బీసీలను రాజకీయంగా ఎదురకుండా అంటివేస్తున్నారని వనపర్తి గ్రంధాలయ చైర్మన్ పదవిని వనపర్తి జిల్లా కాంగ్రెస్ పార్టీలోని ముఖ్య నాయకులు ఇవ్వకుండా అడ్డుకొని తన ఆధిపత్యాన్ని మరోసారి నిరూపించుకున్నట్లు కొల్లాపూర్, వనపర్తి నియోజకవర్గం బీసీ నాయకులు అసంతృప్తితో రగిలిపోతున్నారు, పార్టీ ఫిరయింపు రాజకీయ నాయకుల పైన చర్యలు తీసుకోవాలని గతంలో పిసిసి అధ్యక్షునిగా ఉన్న ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన ప్రకటనలు ఇప్పుడు ఎందుకు గుర్తుకు రావడం లేదని కాంగ్రెస్ పార్టీలో ఇతర పార్టీల నుంచి వచ్చిన వలసవాదులకు మంత్రి పదవులు కట్టబెట్టింది వాస్తవం కాదా అంటున్నారు, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఇలాంటి విషయాల పైన గత కొంతకాలం నుంచి కొల్లాపూర్ రాజకీయాల పైన వరుసగా గౌతమ్ న్యూస్ దినపత్రికల్లో ఈ మధ్యకాలంలో వస్తున్న వార్తల పైన ప్రభుత్వం స్పందించి విచారణకు ఆదేశాలు జారీ చేస్తూ ఇంటిలిజెంట్ ఇవ్వగానే రంగంలోకి దింపినట్టు తెలిసింది,గౌతమ్ న్యూస్ పత్రికల్లో వచ్చిన వార్త పైన కొల్లాపూర్ నియోజక వర్గ నాయకులతో ఉన్న ఇంటెలిజెన్సీ విభాగం అధికారులు చరవాణి ఫోన్ ద్వారా సమాచారాన్ని స్వీకరించినట్లు తెలిసింది, ఏది ఏమైనాప్పటికీ గతంలో కాంగ్రెస్ పార్టీలో మంత్రిగా ఎమ్మెల్యేగా పనిచేసిన సీనియర్ నాయకులు మంత్రి జూపల్లి ఇటీవల కాంగ్రెస్ పార్టీలో చేరి తెలంగాణలోని రాష్ట్ర రాజకీయాల్లో చక్రం తిప్పడం కాక ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లాలో వనపర్తి ,గద్వాల, అలంపూర్, అచ్చంపేట, నాగర్ కర్నూల్, నియోజకవర్గాలతో పాటు ఇతర నియోజకవర్గాలకు కూడా తనకు నచ్చిన వ్యక్తులకు ఎమ్మెల్యే సీటు ఇస్తే పార్టీలో చేరుతానని కాంగ్రెస్ పార్టీ అధిష్టానానికి కండిషన్లు డిమాండ్లు పెట్టి ఆయన అనుకున్నది సాధించుకున్నారు, గత అసెంబ్లీ ఎన్నికల్లో పార్లమెంట్ ఎన్నికల్లో గద్వాల నియోజకవర్గంలో కూడా ఒక బీసీ శాసనసభ్యురాలు సరిత ఓటమి కారకులు ఎవరు ఆ తర్వాత వనపర్తి ఎమ్మెల్యే టికెట్ విషయంలో జోక్యం చేసుకున్న వ్యక్తి ఎవరు, కొల్లాపూర్ నియోజక వర్గంలో తిరుపతమ్మ కృష్ణయ్య గౌడ్ కోట్ల రూపాయలు డబ్బులు ఖర్చు పెట్టుకున్న కూడా రాజకీయంగా భూస్థాపితం చేశారు, అదేవిధంగా పెంట్లవెల్లి తదితర గ్రామాలలో కూడా బీసీలను రాజకీయంగా సన్యాసం తీసుకునే విధంగా కుట్ర చేసిన వ్యక్తులు ఎవరో కొల్లాపూర్ ప్రాంత ప్రజలకు అందరికీ తెలుసు, ఈ విధంగా కొల్లాపూర్ నియోజక వర్గంలో బీసీలను రాజకీయంగా ఎదుగుతున్న చేయడమే కాక రాష్ట్రంలో ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లాల్లో 14 నియోజకవర్గాల్లో చక్రం తిప్పి తన అతిపత్యాన్ని కొనసాగిస్తున్న వ్యక్తిని ఎప్పుడు మర్చిపోలేము అని బిసి వర్గాలు అంటున్నారు, ప్రధాన సమస్యలను ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయలేని కాంగ్రెస్ ప్రభుత్వం మంత్రులు రైతు రుణమాఫీ ,రైతు భరోసా, ఉచిత ఆరు గ్యారంటీ పథకాలతో పాటు మహాలక్ష్మి పథకం మట్టిలో కలిసిపోయిందని ప్రజలు అంటున్నారు, ఈ మధ్యకాలంలో రాష్ట్రంలో మంత్రి తన శాఖను స్మరించి అవినీతిలో చిక్కుకున్న ఎక్సైజ్ శాఖను




మార్పు తీసుకురాకుండా తన శాఖను పరిధిని వదిలిపెట్టి ఇలా సమస్యలు కొల్లాపూర్ నియోజక వర్గ సమస్యలు వదిలిపెట్టి ఇతర శాఖల పైన ప్రసంగాలు చేస్తూ పబ్బం గడుపుతున్నాడని అందుకే రైతులు మంత్రి జూపల్లి కృష్ణారావును ఇటీవల జిల్లాల పర్యటనలు రైతులు నిలదీస్తూ ప్రశ్నించిన సందర్భాలు కూడా ఉన్నాయి, ఏ పదవి కావాలన్నా తనకు ఎన్నికల్లో సహకారం చేసిన కాంట్రాక్టర్లు, ధనవంతులకు, ఆర్థికంగా ముందు ఉన్న నాయకులకు పదవులు ఇస్తున్నాడని కొల్లాపూర్ ,వనపర్తి నియోజకవర్గం ప్రజలు ఆరోపిస్తున్నారు, తెలంగాణలో కాంగ్రెస్ పార్టీకి స్వల్ప మెజార్టీ వచ్చిన సంగతి మర్చిపోయిన కాంగ్రెస్ పార్టీ అధికారం కోసం ముఖ్యమంత్రి తప్పుడు హామీలు ఇచ్చి ప్రజలను మోసం చేయడం ఎంతవరకు సమంజసంమని ప్రజలు ప్రశ్నిస్తున్నారు, చేతకాని హామీలు ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయలేక కాలయాపన చేసినంత మాత్రాన తిరిగి 2028లో అధికారంలోకి రావడం సాధ్యం పాదానికి కూడా ప్రజలు అంటున్నారు, గత టీఆర్ఎస్ ప్రభుత్వం కనీసం 10 సంవత్సరాలు పరిపాలిస్తూ స్వల్ప మెజార్టీతో అధికారాన్ని కోల్పోయింది, ఇది నిజం కాదా అంటున్నారు, రాష్ట్ర ప్రజలు కార్పొరేషన్ చైర్మన్ పదవులు, నామినేటెడ్ పోస్ట్ పదవులు ఇస్తామని చెప్పిన రాష్ట్ర ముఖ్యమంత్రి కాలయాపన చేస్తూ పూట గడపడం తప్ప అమలు చేయలేక ఘోరంగా విఫలమయ్యారని కూడా విమర్శలు వస్తున్నాయి, బీసీలను రాజకీయంగా బొంద పెట్టడంలో తెలంగాణ రాష్ట్రంలోని అగ్రవర్ణ కులాల కేంద్ర మంత్రులు కుట్రలు పన్నుతున్నారని ఇప్పటికే రాష్ట్రంలో బీసీ ఉద్యమం బలంగా వినిపిస్తుంది, బీసీ ఉద్యమ నాయకుడు జాతీయ నాయకుడు ఆర్ ,కృష్ణయ్య తో పాటు తీన్మార్ మల్లన్న అలియాస్ నవీన్ కుమార్ వచ్చేది ఈ రాష్ట్రంలో బీసీ రాజాధికారం తప్పదని చివరి ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి మిగిలిపోక తప్పదని ఇప్పటికైనా కుండబద్దలు కొట్టి చెప్పి రాష్ట్రంలోని బీసీలను వేతనం చేయడంలో ఆయన నిమగ్నయ్యారు, ఆయన అడుగుజాడలో బీసీలు ముందుకు సాగగా తప్పదని, కొంతమంది బీసీ నాయకులు భయపడి ఆర్థికంగా సామాజికంగా వెనుకబడి భయభ్రాంతులకు గురవుతున్నారని కూడా




విమర్శలున్నాయి, బీసీ నాయకులు ఎంతో మంది ఉన్నప్పటికీ అందులో కొంతమంది మాత్రమే ధైర్యంగా ముందుకు వస్తున్నారు తప్ప మరి కొంతమంది ప్రభుత్వానికి అగ్రవర్ణాల కులాలకు భయపడి చంపుతారని బెదిరిస్తున్నారని చెప్పలేక ఇప్పటికే చాలామంది బీసీ నాయకులు మానసికంగా చనిపోయిన సంఘటన కూడా ఉన్నట్లు తెలిసింది, కొల్లాపూర్ నియోజక వర్గంలో బలంగా బీసీ నాయకులు ఉన్న అనగా తొక్కడం మిగతా వరకల్లో కూడా బీసీ నాయకులను రాజకీయంగా ఎదురకుండా చేయడం వంటి సంఘటనలు




ఇటీవల జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తన ప్రతాపని సిద్ధాంతాన్ని బయట పెట్టి నిరూపించినట్టు ప్రజలంటున్నారు, గత పది సంవత్సరాలపాటు ఈ రాష్ట్రంలో టిఆర్ఎస్ ప్రభుత్వం పరిపాలించినప్పటికీ అప్పట్లో కూడా బీసీలను ఎదగకుండా చిన్నచిన్న పదవులు చూపించి తొత్తులుగా బానిసలుగా పని చేయించుకున్న టిఆర్ఎస్ పార్టీ అధికారం కోల్పోయింది ,రాబోయే రోజుల్లో కూడా కాంగ్రెస్ పార్టీ కూడా అదే గతి పటక తప్పదని ప్రజలు ఇప్పటికే చర్చించుకుంటున్నారు, సాధ్యం కానీ హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం హామీలను అమలు చేయక అష్ట కష్టాల గురవుతూ ప్రజలలో రైతులలో విశ్వాసాన్ని కోల్పోయిందని రాష్ట్రంలోని ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ ప్రజలు అంటున్నారు, ఒక్కసారి ఎన్నికల్లో వచ్చిన హామీలను కాంగ్రెస్ పార్టీ ఏ మేరకు అమలు చేసిందో చెప్పాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు, గత టిఆర్ఎస్ ప్రభుత్వం ఏం చేయకపోయినా ఎందుకు ప్రశ్నించలేదని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రశ్నించడం భావ్యం కాదు, మీరు కూడా మరో 10 సంవత్సరాల కాలం ఈ రాష్ట్రంలో పరిపాలించడానికి వచ్చారా అనే ప్రశ్న ప్రజల్లో బలంగా వినిపిస్తుంది దానికి సమాధానం చెప్పాలని ప్రజల డిమాండ్ చేస్తున్నారు, రాజకీయం ఒక జూదం ఏ పార్టీ ఉంటే ఆ పార్టీకి చొత్తులుగా పనిచేసిన వ్యక్తులు మంత్రులు ఎమ్మెల్యేలు కాలగర్భంలో కలిసిపోక తప్పదని ప్రజలు హెచ్చరిస్తున్నారు, ఒకరోజు వెన్నెల మరొక రోజు చీకటి అనే విషయాన్ని మర్చిపోకుండా పౌర్ణమి అమావాస్య, అనే విధంగా మీ ప్రభుత్వాలు పని చేస్తున్నాయని ఎప్పుడూ ఒకరోజు ఏదో ఒక రోజు ప్రజల తీర్పు వల్ల రాజకీయ నాయకులు భిక్షాటన చేకతప్పదని ప్రజలు హెచ్చరిస్తున్నారు, ఇప్పటికైనా కార్పొరేషన్ పదవులు నామినేట్ పదవులు సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులకు ఇవ్వాలని ఇచ్చిన హామీలను అమలు చేయాలని అప్పుడే ఈ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ మరోసారి అధికారంలోకి వస్తుంది తప్ప ఎట్టి పరిస్థితుల్లో కూడా ప్రజా క్షేత్రంలో కనుమరుగై పోవడం ఖాయమని ప్రజలు అంటున్నారు, ఏమి జరుగుతుందో వేచి చూడాలి,

## దేవి శరన్నవరాత్రి ఉత్సవాల ప్రత్యేక పూజల్లో పాల్గొన్న చిలువేరు సమ్మయ్య గౌడ్

### జగన్మాత 9 రోజులకు పట్టు వస్త్రాలు బహుకరించి ఆశీర్వాదం అందుకున్న సమ్మి గౌడ్



మానుకోట జిల్లా ప్రతినిధి(గౌతమ్ న్యూస్): కేసముద్రం మండలం కాట్రపల్లి గ్రామం లో జై జగన్మాత కమిటీ ఆధ్వర్యంలో శ్రీ దుర్గా భవాని మాతా విగ్రహ ప్రతిష్టాపనకు హాజరై మహిళా సోదరమనులతో, కమిటీ సభ్యుల తో కలిసి దేవి ప్రత్యేక పూజల్లో పాల్గొన్న చిలువేరు గౌడ్. విగ్రహ దాతగా ముందుండి విగ్రహ ప్రతిష్టాపనలో పాల్గొని ప్రతీ రోజు అమ్మవారి అలంకరణలో భాగంగా తొమ్మిది రోజులకు పట్టు వస్త్రాలు బహుకరించారు. ఈ సందర్భంగా సమ్మయ్య గౌడ్ మాట్లాడుతూ ఆ దుర్గామాత తల్లి విగ్రహ ప్రతిష్టాపన లో పాల్గొని పట్టు వస్త్రాలు సమర్పించే చక్కటి అవకాశం నాకు కల్పించినందుకు ఆ జగన్మాతకు అదేవిధంగా కమిటీ సభ్యులందరికీ నా తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని, ఆ తల్లి కాట్రపల్లి గ్రామ ప్రజలను యువతను ప్రతి ఒక్క కుటుంబాన్ని సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో పాడి సంపదలతో సంపన్నులు అయ్యే విధంగా తల్లి ఆశీర్వాదం ఉండాలని ఆ తల్లిని కోరుకున్నారు. అదేవిధంగా కమిటీ సభ్యులు మాట్లాడుతూ మాకు విగ్రహ దాతగా నిలిచి దుర్గామాతకు పట్టు వస్త్రాలు బహుకరించి మా ఆహ్వానం మేరకు పూజల్లో పాల్గొన్నందుకు సంతోషంగా ఉందని ఆ జగన్మాత ఆశీస్సులు సమ్మయ్య గౌడ్ కి వారి కుటుంబ సభ్యులకి ఎల్లవేళలా ఉండాలని వారి ఆశయాలు ఆ తల్లి నెరవేర్చాలా ప్రజలందరికీ అండగా ఉండడమే కాకుండా తనను ఉన్నత స్థానానికి చేరే విధంగా ఆ తల్లి ఆశీస్సులు ఉంటాయని అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్వాయి శ్రీనివాస్ రెడ్డి, కొండపల్లి రాకేష్ రెడ్డి, బూర కనకయ్య గౌడ్, జల్లే యాకాంబరం, బూర సురేష్ గౌడ్, చీకటి ప్రశాంత్ గౌడ్, శీలం మహేష్, సంతోష్, శ్రావణ్, ప్రకాష్, సుధాకర్, సాయి, వెంకన్న, రాజు, మహిళా మణులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## సాటి మనుషులకు హాని కలిగించకుండా, వారి సుఖసంతోషాల కోసం కృషి చేయడమే నిజమైన దైవ భక్తి.

### జమాతే ఇస్లామీ హింద్ రుద్రంపూర్,రామవరం శాఖ అధ్యక్షుడు షేక్ అబ్దుల్ బాసిత్.



భద్రాద్రి కొత్తగూడెం ఆర్ సి (గౌతమ్ న్యూస్): కొత్తగూడెం : శుక్రవారం ప్రత్యేక నమాజ్ సందర్భంగా కొత్తగూడెం మున్సిపల్ 12 వ వార్డు సుభాష్ చంద్రబోస్ నగర్, రామవరం లోని "మస్జిద్ ఏ ఆలి "లో జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ, "నేల పై ఉన్న వారిని కరుణించు, నింగి లో ఉన్న వాడు నిన్ను కరుణిస్తాడు", "సాటి మనిషిని కష్టాల్లో అదుకుంటే దైవం మీ కష్టాలు దూరం చేస్తాడు" అని ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం చెప్పిన బోధనలు ప్రతి ఒక్కరూ పాటిస్తే సమాజం లో శాంతి సామరస్యాలు వెల్లివిరిస్తాయని రుద్రంపూర్ రామవరం శాఖ జమాతే ఇస్లామి హింద్ అధ్యక్షుడు షేక్ అబ్దుల్ బాసిత్ అన్నారు. వితంతువుల, అనాథల, అగత్య పరుల, సేవ రాత్రంతా నమాజ్, పగలంతా ఉపవాసం పాటించేవారు, ధర్మ స్థాపన కోసం దైవ మార్గం లో ప్రాణాలు అర్పించిన వారితో సమానంగా అని ప్రవక్త ముహమ్మద్ తెలిపారని కనుక మానవ సేవయే నిజమైన మాదవ సేవ అని గ్రహించి సమాజ సేవకు నడుము బోధించాలని కోరారు. చెడులకు దూరంగా ఉంటూ సమాజం లో మంచిని పెంచడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని అదే నిజమయిన ఆరాధన, దైవభక్తి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో, మసీదు అధ్యక్షుడు బాబా, సెక్రెటరీ మస్తాన్, జావిద్, అఫ్జల్, అఫ్నాన్, రిజ్వాన్ తదితరులు పాల్గొన్నారు.

# మాదిగల పైన బయటపడ్డా ముఖ్యమంత్రి కుట్ర!

## రాజ్యాంగం తీర్పును రాద్ధాంతం చేస్తున్న ముఖ్యమంత్రి!!



నాగర్ కర్నూల్ వనపర్తి బ్యూరో(గౌతమ్ న్యూస్): సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చాక కూడా రేవంత్ రెడ్డి వర్గీకరణ విషయంలో మాదిగలకు చేస్తున్న ద్రోహనికి రాబోయ్యే రోజుల్లో తెలంగాణ రాష్ట్రంలో ఎమ్మార్పీఎస్ నిరసనల వల్ల జరిగే పరిణామలకు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పూర్తి బాధ్యత వహించాలని వనపర్తి జిల్లా ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు కొమ్ము చెన్నకేశవులు హెచ్చరించారు,మాట తప్పి మాదిగలను మోసం చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి మాదిగల నిరసన ఎదురు దెబ్బ తప్పదని ఆయన ఈ సందర్భంగా అన్నారు,వనపర్తి జిల్లా కేంద్రంలో పాలిటెక్నిక్ కళాశాల ప్రాంగణంలో ఈరోజు ఎమ్మార్పీఎస్ ఎం ఎస్ పి అనుబంధ సంఘాల జిల్లా కార్యవర్గం నిర్వహించడం జరిగిందని ఈ కార్యక్రమంలో గంధం గట్టయ్య మాదిగ ఎమ్మార్పీఎస్ వనపర్తి జిల్లా అనుబంధ సంఘాల సమన్వయకర్త మరియు మంద నరసింహ మాదిగ రాష్ట్ర నాయకులు మహాజన సోషలిస్ట్ పార్టీ (ఎం ఎస్ పి) ఆగస్ట్ 1 న సుప్రీం కోర్టు ఇచ్చిన ఎస్సీ వర్గీకరణ తీర్పుకు సీఎం రేవంత్ రెడ్డి విరుద్ధంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు,ఎస్సీ వర్గీకరణ చేసే హక్కు రాష్ట్ర ప్రభుత్వానికి అధికారం ఉందని సుప్రీం కోర్టు స్పష్టంగా చెప్పిందని ఈ సందర్భంగా చెన్నకేశవులు అన్నారు,తీర్పు వెలువడిన వెంటనే సీఎం రేవంత్ రెడ్డి స్పందించారు, అందరికన్నా ముందు తీర్పు ను స్వాగతించారుఎస్సీ వర్గీకరణ ప్రకారం ఉద్యోగ నియామకాలు చేపడుతామని , ప్రస్తుత నోటిఫికేషన్లకు కూడా వాటిని వర్తింపజేస్తామని అవసరం అయితే ఆర్డినెన్సు తీసుకువస్తామని అసెంబ్లీలో హామీ ఇచ్చారు. ఎస్సీ వర్గీకరణను నేటికీ అమలులోకి తీసుకురాలేదు. రేవంత్ రెడ్డి గారి మీద చాలా నమ్మకం పెట్టుకున్నాం. ఆయన మాటను బలంగా విశ్వసించాం.గతంలో ఎమ్మార్పీఎస్ ఉద్యమాల్లో పాల్గొన్న నాయకుడిగా, సుప్రీం కోర్టు తీర్పును స్వాగతించి అమలు చేస్తానని అసెంబ్లీలో మాట ఇచ్చినందుకు రేవంత్ రెడ్డి మీద నమ్మకంతో ఎదురు చూసామని ఆగష్టు 22 వ తేదీన ముఖ్యమంత్రి దామోదర రాజనర్సింహ ఆధ్వర్యంలో కలిశాం.త్వరగా ఎస్సీ వర్గీకరణ అమలులోకి తేవాలని , అప్పటి వరకు ఉద్యోగ నియామకాలు నిలిపివేయాలని కోరడం జరిగింది.ఒక కమిటీ వేసి పంజాబ్ తమిళనాడు లో అధ్యయనం చేసి రిపోర్ట్ తెప్పించుకొని వెంటనే ఎస్సీ వర్గీకరణ అమలులోకి తీసుకు వస్తామని చెప్పారు.రెండు నెలలుగా వేచి చూశాం.ఇప్పటికీ ఎస్సీ వర్గీకరణ అమలులోకి తీసుకురాలేదు.మరోవైపు ఎస్సీ వర్గీకరణ లేకుండా 11062 ఉపాధ్యాయ పోస్టులు డీఎస్సీ ద్వారా భర్తీ చేస్తూ మాదిగలకు అన్యాయం చేస్తున్నాడు ఇది మాదిగ జాతిని నమ్మించి మోసం చేయడం కాదా.?మా మాదిగ మంత్రి దామోదర రాజనర్సింహ పక్కనే పెట్టుకొని డీఎస్సీ ఫలితాలు విడుదల చేయడం అంటే మాదిగలను భ్రమల్లో పెట్టి మోసం చేసినట్లే కదామా వేలుతో మా కన్నునే పొడుస్తున్నాడు.. డీఎస్సీ ఫలితాలు విడుదల చేశారు .. 9 వ తేదీన నియామక పత్రాలు ఇస్తామని అన్నారని సుప్రీం కోర్టు తీర్పు వెలువడిన తర్వాత డీఎస్సీ పరీక్షలు జరిగాయి డీఎస్సీఫలితాలలో ఎస్సీ వర్గీకరణ ఎందుకు అమలు చేయలేదు .. 2000 సం.లో ఉమ్మడి రిజర్వేషన్ స్థానంలో ఎస్సీ వర్గీకరణ చట్టాన్ని సాధించుకున్నాం.కనుక ఎస్సీ వర్గీకరణ అమలులోకి వచ్చింది. 2004 లో ఎస్సీ వర్గీకరణ సుప్రీం కోర్టు రద్దు చేస్తే తిరిగి మళ్ళీ ఎస్సీ ఉమ్మడి రిజర్వేషన్ విధానం వెంటనే అమలులోకి వచ్చింది కదా ....మరి నేడు 2024 లో సుప్రీం కోర్టు గత 2004 లో తీర్పును రద్దు చేస్తే మళ్ళీ ఎస్సీ వర్గీకరణ వెంటనే అమలులోకి రావాలి కదా....ఎందుకు అమలులోకి తీసుకురావడం లేదని అన్నారు,సుప్రీం కోర్టు తీర్పు ద్వారా ఎస్సీ వర్గీకరణ ప్రస్తుతం అమలులో ఉన్నట్లే కదా .కానీ రేవంత్ రెడ్డి గారి మల్లికార్జున్ ఖర్గే,కొప్పుల రాజు మాటలు విని మాదిగలకు అన్యాయం చేయాలని రేవంత్ చేస్తున్నారని ఆయన ఆరోపించారు,రేవంత్ రెడ్డి మీద స్థానిక మాల ఎమ్మెల్యేల ఒత్తిడి బలంగా ఉంది.రేవంత్ స్పీడ్ తగ్గించుకోవాలని చెప్పి ఎస్సీ వర్గీకరణ ఆలస్యం చేయించామని మాల ఎంఎల్ఏలు బహిరంగా చెప్తున్నారు.11062 ఉద్యోగాల్లో ఎస్సీ ఉద్యోగాలు మాలలకు దోచి పెట్టేందుకు రేవంత్ రెడ్డి సిద్ధమయ్యాడు.ఎస్సీ వర్గీకరణ ప్రక్రియ జాప్యం కావడం వెనుక ఖర్గే, కొప్పుల రాజు భట్టి మాల ఎమ్మెల్యేల ఒత్తిడి రేవంత్ రెడ్డి మీద ఉన్నది ..దామోదర రాజనర్సింహ గారి మాటకి రేవంత్ రెడ్డి విలువనివ్వడంలేదు. మాలల మాటకే రేవంత్ రెడ్డి విలువ ఇస్తున్నాడని ఆయన అన్నారు.తేనె పలుకులు మాదిగలకు , ఉద్యోగాలేమో మాలలకా...ఇదేం పద్ధతి.. దసరా కానుకగా ఉద్యోగాలు అంటున్న ముఖ్యమంత్రి.. మాలలకు పండుగా చేసుకునే పరిస్థితి మాదిగలకేమో దుఃఖంతో మిగిలే పరిస్థితి కల్పిస్తున్నాని ఆవేదన వ్యక్తం చేశారు, ఇంకా గ్రూప్ 1,2 తో పాటు మిగితా ఉద్యోగాలు భర్తీ చేస్తానని ప్రకటించారు... వాటిలో కూడా మాదిగలకు అన్యాయం చేయాలని చూస్తున్నారు...ఎస్సీ వర్గీకరణ ప్రకారం డీఎస్సీ లో ఉన్న 11062 ఉద్యోగాల్లో సుమారు 1200 ఉద్యోగాలు మాదిగలకు రావాలి....కానీ మూడు నాలుగు వందలు కూడా వచ్చే పరిస్థితి లేదని అన్నారు,ఇంత ఘోరమైన అన్యాయానికి కారకుడు రేవంత్ రెడ్డే..నీట్ ద్వారా మెడికల్ సీట్ల భర్తీ జరుగుతుంది. అక్కడ కూడా మాకు తీవ్ర అన్యాయమే జరుగుతుంది...సుప్రీం కోర్టు తీర్పు ఇచ్చిన తరువాత కూడా ఇంకా అన్యాయం చేయడం దారుణం రేవంత్ రెడ్డి గారు దీనికి భారీ మూల్యం చెల్లించక తప్పదు. 9 వ తేదీన రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల్లో అంబేద్కర్ విగ్రహం వద్ద నుండి కలెక్టర్ కార్యాలయాల వరకు నల్ల జెండాల తో నిరసన తెలపాలని పిలుపునిస్తున్నా0.. 9 వ తేదీన హైదరాబాద్ లోని అంబేద్కర్ విగ్రహం వద్ద నుండి బషీర్ బాగ్ బాబు జగ్జీవన్ రామ్ విగ్రహం వరకు నిరసన ప్రదర్శన చేపడతామని ఆయన హెచ్చరించారు,అక్టోబర్ 15 న హైదరాబాద్ లో ఎమ్మార్పీఎస్ మరియు అన్ని అనుబంధ సంఘాల రాష్ట్ర సదస్సు నిర్వహించి ఉద్యమ కార్యాచరణ ప్రకటిస్తాం..మేము రోడ్డుకెక్కే పరిస్థితి రాదని అనుకున్నాం.. కానీ రేవంత్ రెడ్డి వల్లే రోడ్డు మీదకు రాబోతున్నం.... ఈ కార్యక్రమంలో గంధం లక్ష్మయ్య మాదిగ మహాజన సోషలిస్ట్ పార్టీ రాష్ట్ర నాయకులు గట్టు స్వామి మాదిగ మహాజన సోషలిస్ట్ పార్టీ వనపర్తి జిల్లా కో కన్వీనర్ ఎదుల్ల భాస్కర్ ఎస్సీ ఉప కులాల రాష్ట్ర నాయకులు సిరివాడి శ్రీనివాసులు బి జె హెచ్ పి ఎస్ నాయకులు పేరుమల్ల రాములు మాదిగ ఎమ్మార్పీఎస్ పానగల్ మండల అధ్యక్షులు జీవన్ నాయుడు బీసీ నాయకులు చెన్నయ్య మాదిగ ఎమ్మార్పీఎస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు,



గౌతమ్ న్యూస్ తెలుగు దిన పత్రిక
శనివారం - 05 - అక్టోబర్ - 2024

## మున్సిపల్ ప్రమాద భాదిత కుటుంబాలకు ఆర్థిక చేయూత

### రూ.6లక్షల విలువచేసే చెక్కులు అందించిన ఎమ్మెల్యే కూనంనేని.



భద్రాద్రి కొత్తగూడెం ఆర్ సి **(గౌతమ్ న్యూస్):** కొత్తగూడెం : విధి నిర్వహణలో విద్యుత్ ప్రమాదానికి గురైన మున్సిపల్ కార్మికుడు దుర్గ ప్రసాదుకు, అవగాహనా లోపంతో దోమలమందు త్రాగి మృతిచెందిన బత్తుల ఓదెమ్మ కుటుంబానికి స్థానిక ఎమ్మెల్యే కూనంనేని ఆదేశాలతో మున్సిపల్ శాఖ నుంచి ఆర్థిక సాయం అందించారు. ఈ మేరకు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శుక్రవారం జరిగిన కార్యక్రమంలో ఇరువురికి రూ.3 లక్షల చొప్పున రూ.6లక్షల విలువచేసే చెక్కులను ఎమ్మెల్యే అందించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ మున్సిపల్ శాఖ, గ్రామ పంచాయతి శాఖలో పని చేస్తున్న కార్మికులకు ఏ కష్టం వచ్చినా ఆదుకుంటామని తెలిపారు. కార్మికులకు కావాల్సిన సౌకర్యాలు, సదుపాయాలు కల్పించే విషయంలో అధికారులు నిర్లక్ష్యం వీడాలని, కార్మికులు ప్రమాదాల భారిన పడకుండా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. పని ప్రదేశాల్లో రక్షణ చర్యలు పాటించాలని, కార్మికులకు ఎలాంటి ప్రమాదం జరిగినా అధికారులే బాధ్యత వహించాల్సివుంటుందని హెచ్చరించారు. నిత్యం పర్యవేక్షణతో మున్సిపల్, గ్రామపంచాయతీల్లో పనులు జరిగేలా చూసుకోవాలన్నారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, కొత్తగూడెం చైర్ పర్సర్ కాపు సీతా లక్ష్మి, కమిషనర్ శేషాంజన్ స్వామి, మున్సిపల్ వార్డు కౌన్సిలర్లు కంచర్ల జములయ్య, ధర్మరాజు, విజయ్ కుమార్, మునిగడప పద్మ, నేరెళ్ల సమైక్య, సత్యనారాయణ చారి, యూసఫ్, బండి నరసింహా, బండారి రుక్మిందర్, పిడుగు శీను, మాచర్ల శ్రీను, నేరెళ్ల రమేష్ , బత్తుల సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## పేద కుంటుంబాలకు ఆర్థిక చేయూత 'కళ్యాణలక్ష్మి'

### కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు.

### 66మంది లబ్దిదారులకు రూ.66.07లక్షల విలువచేసే చెక్కులు అందజేశారు.



భద్రాద్రి కొత్తగూడెం ఆర్ సి **(గౌతమ్ న్యూస్):** కొత్తగూడెం : ఆడపల్లలను కన్న పేద కుటుంబాలకు రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టి అమలు చేస్తున్న కళ్యాణలక్ష్మి, షాదీముభారక్ పథకం ఆర్థిక భరోసా అని, ఈ పథకంతో ఆడపిల్లలు సగౌరవంగా మెట్టింట్లో అడుగుపెడుతున్నారని కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు అన్నారు. కల్యాణ లక్ష్మి, షాదీ ముభారక్ పథకం క్రింది కొత్తగూడెం మున్సిపాలిటీ, చుంచుపల్లి, లక్ష్మీదేవిపల్లి ఎంపికైన 66 లబ్దిదారులకు రూ.66,07,656ల విలువగల చెక్కులను శుక్రవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో కూనంనేని అందించారు. ఈ సందర్భంగా ఏర్పాటైన సభలో అయన మాట్లాడుతూ ఆడబిడ్డలకు వివాహాలు చేయలేక ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న పేద కుటుంబాలకు కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ ఆసరాగా నిలుస్తుందని, ఆడపిల్లల జీవితాలకు భరోసా కల్పిస్తోందని అన్నారు. లబ్దిదారులకు రూ.1,00,116లు ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీని అమలు చేస్తోందని, పేద కుటుంబాల ఆడపిల్లల వివాహ భాధ్యతను ప్రభుత్వం స్వీకరించడం అభినందనీయమని అన్నారు. పథకం అమలులో సాంకేతిక లోపాలుంటే సరిచేసి త్వరితగతిన ఆర్థికచేయూత అందించాలని సూచించారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, కొత్తగూడెం చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మీ, తహశీల్దార్లు పుల్లయ్య, కృష్ణ, కమిషనర్ శేషాంజన్ స్వామి, కౌన్సిలర్లు కంచర్ల జములయ్య, బోయిన విజయ్ కుమార్, ధర్మారాజు, యూసఫ్, సత్యనారాయణ చారి, మునిగడప పద్మ, నేరెళ్ల సమైక్య మరియు లబ్ధిదారులు పాల్గొన్నారు.

## పోలీస్ శాఖ ఆధ్వర్యంలో మెగా జాబ్ మేళా. -ఎస్ ఐ తిరుపతి.



బయ్యారం,**(గౌతమ్ న్యూస్):** మహబూబాబాద్ జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఈనెల 08-10-2024 మంగళవారం మహబూబాబాద్ జిల్లాలోని ఏ బి పంక్షన్ హాల్ మెగా జాబ్ మేళా ఏర్పాటు చేయనున్నట్లు



బయ్యారం ఎస్ఐ తిరుపతి తెలిపారు. బయ్యారం పోలీస్ స్టేషన్ పరిధిలో శుక్రవారం ఉద్యోగ మేళా కాంపెయిన్ నిర్వహించారు. మహబూబాబాద్ జిల్లాకు చెందిన యువతీయువకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ జాబ్ మేళా నిరుద్యోగ యువత కోసం పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. చాలా కంపెనీలకు పైగా పాల్గొంటాయని, కనీస వేతనం రూ.12 వేల నుంచి ఉంటుందన్నారు. పదో తరగతి, ఇంటర్, డిప్లమా, ఐటీఐ, డిగ్రీ, ఎంబీఏ, ఎంసీఏ, బీటెక్, పార్మసీ విద్యార్హత కలిగిన వారు సద్వినియోగం చేసుకోవాలన్నారు. హాజరయ్యే అభ్యర్థులు పోస్టర్‌లోని స్కానర్‌ను స్కాన్ చేస్తే బయోడేటా ఫామ్ వస్తుందని, అందులో ముందస్తు రిజిస్ట్రేషన్ చేసుకోవాలన్నారు. బయోడేటా ఫామ్‌తో పాటు జిరాక్స్ సర్టిఫికెట్లతో హాజరుకావాలని ఎస్ఐ కోరారు.

## స్కూల్ విద్యార్థినీలు నాగ సత్యప్రియ, నాగ భవ్య శ్రీ లకు హరిత దీక్ష ఇచ్చిన

### ప్రకృతి హరిత దీక్ష అధ్యక్షుడు మొక్కల రాజశేఖర్.



భద్రాద్రి కొత్తగూడెం ఆర్ సి**(గౌతమ్ న్యూస్):** కొత్తగూడెం : భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలోని కొత్తగూడెం ప్రాంతానికి చెందిన నాగ చారి రాధికా దంపతుల కుమార్తెలు నవభారత్ స్కూల్, ఎస్సార్ ప్రైమ్ స్కూల్ విద్యార్థినిలు చిరంజీవి నాగ సత్య ప్రియ మరియు నాగభవ్య శ్రీ లకు ప్రకృతి హరిత దీక్షను ఇచ్చి సంవత్సరంలో 100 మొక్కలు నాటాలని ఈ దీక్ష ఇచ్చినారు 114వ "మన్ కీ బాత్" లో ప్రధాని మోడీ అభినందించిన ప్రకృతి ప్రేమికుడు కే ఎన్ రాజశేఖర్(మొక్కల రాజశేఖర్) మాట్లాడుతూ చిన్న వయసు నుంచి చిన్నారులకు ప్రకృతి పైన అవగాహన కల్పించే అలానే ఉద్దేశంతోటి ఇటువంటి దీక్షలు చిన్నారులకు మరియు పెద్దవారికి కూడా ఇస్తున్నారు ఈ దీక్ష తీసుకున్న ఈ చిన్నారులు మేము సైతం ప్రకృతిని కాపాడటానికి ప్రకృతి దీక్షలో మొక్కలు నాటు తామని అన్నందుకు వారిని అభినందించారు. అదేవిధంగా దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అమ్మ పేరు మీద ఒక మొక్క నాటమని చెప్పారని దానిని మనందరం పాటిస్తూ ప్రతి ఒక్కరితో మొక్కలు నాటించాలని ఈ సందర్భంగా ఆయన ప్రజలను అభ్యర్థించారు.

# జర్నలిస్టుల హక్కుల సాధనకై కలిసి పోరాడుదాం ! రండి !



నాగర్ కర్నూల్ వనపర్తి బ్యూరో,**(గౌతమ్ న్యూస్):** వర్కింగ్ జర్నలిస్టులకు అక్రిడి టేషన్ కార్డుతో సంబంధం లేకుండా ఇళ్ల స్థలాలు, హెల్త్ కార్డులు ప్రభుత్వం వెంటనే మంజూరు చేయాలి. దళిత వర్కింగ్ జర్నలిస్టులకు ప్రభుత్వ పథకాలలో మొదట ప్రాధాన్యం కల్పించాలని దళిత యూనియన్ వర్కింగ్ జర్నలిస్ట్ వ్యవస్థాపక అధ్యక్షులు టి రవి ప్రసాద్ డిమాండ్ చేశారు, భారత దేశానికి స్వాతంత్రం వచ్చి 78 సంవత్సరాలు గడిచినప్పటికీ దళితులపై , దళిత జర్నలిస్టులపై మరియు మహనీయుల విగ్రహాలపై ఎక్కడో ఒకచోట దాడులు జరుగుతూనే ఉన్నాయి. ప్రస్తుత పరిస్థితులలో జర్నలిస్టులకు కూడా సరైన గౌరవం దక్కడం లేదు. అందుకు దీనిని తీవ్రంగా డియుడబ్ల్యూజే తరపున ఖండిస్తున్నాం. గత ప్రభుత్వ హయాంలో ప్రజా ప్రతినిధులు ముందుచూపు లేని కారణంగా గతంలో ప్రభుత్వ రాయితీలు లబ్ధి పొందిన జర్నలిస్టులకే మళ్లీ లబ్ధి చేకూర్చటం జరిగింది. జర్నలిస్టులమంటే కార్మికులమనే భావన ప్రభుత్వ అధికారులు, ప్రజాప్రతినిధులు గ్రహించాలి. ఇళ్ల స్థలాలు , డబుల్ బెడ్ రూములు, యాడ్సులు , అక్రిడేషన్ కార్డులు మరియు ఇతర ప్రయోజనాలు కొన్ని పత్రికలకు మాత్రమే ప్రయోజనం చేకూర్చి మిగతా పత్రికలను చిన్నచూపు చూస్తు అందని ద్రాక్ష వలె , ప్రభుత్వ ఫలాలను అందిన వాళ్లకే అందిస్తూ అదిగో పులి, ఇదిగో తోక అనే చందంగా ఉంది ఈ ప్రభుత్వాల పనితీరు. జర్నలిస్టులను మభ్యపెట్టడం ప్రభుత్వ అధికారులకు, ప్రజా ప్రతినిధులకు తగదని , ప్రజల తరపున ప్రభుత్వాలను పడగొట్టాలన్న, నిర్మించాలన్న జర్నలిస్టుల పాత్ర కీలకమని, ఒక్క వార్త వెయ్యి మెదళ్లను కదలిస్తుందని ఆయన అన్నారు. నిజమైన వర్కింగ్ జర్నలిస్టుల సమస్యలను , గుర్తింపు కలిగిన ఏ పత్రిక కైనా వెంటనే ప్రభుత్వం పరిశీలించి, పరిష్కార మార్గం చూపాలని వార్త రాస్తున్న ప్రతి జర్నలిస్ట్ కు న్యాయం చేయాలనీ ఆయన సూచించారు. ఈ నేపథ్యంలో భారత రాజ్యాంగ సూత్రాలను అనుసరిస్తూ యూనియన్లకు సంబంధం లేకుండా జర్నలిస్టుల స్వప్రయోజనాలను పక్కన పెట్టి , మన హక్కులను , వాటాలను సాధించేవరకు అందరినీ కలుపుకొని అలుపెరుగని న్యాయపోరాటాలు చేయాలని విలేకరుల సమావేశంలో దళిత యూనియన్ వర్కింగ్ జర్నలిస్ట్ దళిత వర్కింగ్ జర్నలిస్ట్ వ్యవస్థాపక అధ్యక్షులు డి.రవిప్రసాద్ అన్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ జిల్లా అధ్యక్షులు రంజిత్ కుమార్,ప్రధాన కార్యదర్శి జె.పర్వతాలు, నాయకులు ఆర్.బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

## విజయవంతంగా ముగిసిన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అమెరికా, జపాన్ పర్యటన




భద్రాద్రి కొత్తగూడెం ఆర్ సి**(గౌతమ్ న్యూస్):** సింగరేణి భవన్ : గత నెల 24న ప్రారంభమైన రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మరియు ఇంధన శాఖ మంత్రి భట్టి విక్రమార్క మల్లు అమెరికా, జపాన్ దేశాల అధికారిక పర్యటన గురువారంతో విజయవంతంగా ముగిసింది. ఈ పర్యటనలో ఆయనతో పాటు రాష్ట్ర ఆర్థిక శాఖ ప్రత్యేక ముఖ్య కార్యదర్శి పి.రామకృష్ణారావు, ఇంధన శాఖ కార్యదర్శి రోనాల్డ్ రోస్, సింగరేణి సిఎండీ ఎన్.బలరామ్ పాల్గొన్నారు. ఈ పర్యటనలో ప్రధానంగా అంతర్జాతీయంగా ఉనికిలోకి వచ్చిన అత్యాధునిక గ్రీన్ ఎనర్జీ టెక్నాలజీలు, ఆధునిక మైనింగ్ విధానంలో అధికోత్పత్తిని సాధించే భారీ యంత్రాలు, వర్చువల్ రియాలిటీతో రక్షణ చర్యలు మొదలైనవి స్వయంగా పరిశీలించడమే కాక వీటిని రాష్ట్రంలో అమలు జరపడానికి శ్రీకారం చుట్టారు. అమెరికాలో జరిగిన అంతర్జాతీయ మైనింగ్ ఎగ్జిబిషన్ మైనెక్స్-2024లో కోమత్సు, హిట్యాచి, క్యాటర్ పిల్లర్ వంటి ప్రముఖ కంపెనీలు ఉత్పత్తి చేసిన అత్యాధునిక షావెల్స్, డంపర్లు, కంటిన్యూయస్ మైనర్ యంత్రాలు, గనిలో ప్రమాదాలు జరగకుండా చూసే రక్షణ వ్యవస్థలను పరిశీలించారు. ముఖ్యంగా భూగర్భ గనుల్లో వర్చువల్ రియాలిటీ ద్వారా గని వెలుపలే ఉండి లోపల బొగ్గును తవ్వే సాంకేతికత ప్రధాన ఆకర్షణగా నిలిచింది. సింగరేణి సంస్థ ఈ తరహా అత్యధిక బొగ్గు ఉత్పత్తిని సాధించే ఆధునిక యంత్రాలను సమకూర్చుకోవాలని, ప్రమాదరహిత సింగరేణిగా సంస్థను రూపుదిద్దడానికి ఆధునిక రక్షణ సాంకేతికతను అమలు చేయాలని భట్టి విక్రమార్క మల్లు ఈ సందర్భంగా సింగరేణి సిఎండీ ఎన్.బలరామ్ ను కోరారు. అమెరికాలో అతిపెద్ద హూవర్ జల విద్యుత్ డ్యామ్ ను సందర్శించిన సందర్భంగా అక్కడ అమలవుతున్న జల విద్యుత్ ఉత్పత్తి విధానాలు, రక్షణ చర్యలు తెలంగాణలో కూడా అమలు జరపాలని ఆయన ఎనర్జీ కార్యదర్శి రోనాల్డ్ రోస్ ను కోరారు. జపాన్ పర్యటనలో యమనాషీ రీసెర్చ్ అండ్ డెవలప్మెంట్ కేంద్రంలో గ్రీన్ హైడ్రోజన్ ను పెద్ద ఎత్తున ఉత్పత్తి చేయడానికి వినియోగించే సాంకేతికతను, సోలార్ విద్యుత్తును నిలువ ఉంచే ఫ్యూయల్ సెల్స్ టెక్నాలజీని పరిశీలించారు. రాష్ట్రంలో పెద్ద ఎత్తున సోలార్ విద్యుత్తు ఉత్పత్తి చేపట్టనున్న నేపథ్యంలో ఈ రెండు పద్ధతులపై దృష్టి సారించాలని, తెలంగాణలో గ్రీన్ హైడ్రోజన్ టెక్నాలజీ వృద్ధికి యమనాషీ సహకారం తీసుకోవాలని నిర్ణయించారు. అలాగే తోషిబా పరిశ్రమలను సందర్శించి అక్కడ ఉత్పత్తి అవుతున్న అత్యాధునిక ఫోటోవోల్టాయిక్ మాడ్యూల్స్ తయారీటెక్నాలజీని పరిశీలించారు. రాష్ట్రంలో పెద్ద ఎత్తున సోలార్ ప్లాంట్లు ఏర్పాటు చేస్తున్న నేపథ్యంలో ఫోటో వోల్టాయిక్ మాడ్యూల్స్ అవసరం ఎంతో ఉంటుందని, అలాగే అన్ని ఆర్టీసీ బస్సులను ఎలక్ట్రిక్ బస్సులుగా మార్చే ఉద్దేశం ఉన్నందున ఫ్యూయల్ సెల్స్ ఆవశ్యకత కూడా ఉంటుందని భట్టి పేర్కొన్నారు. తోషిబా వారిని రాష్ట్రంలో ఉమ్మడి భాగస్వామ్యంతో కానీ, స్వయంగా గానీ ఫ్యూయల్ సెల్ ప్లాంట్ ను ఏర్పాటు చేయాలని ఆహ్వానించారు. అలాగే రోహ్మా సెమీకండక్టర్ల పరిశ్రమను సందర్శించి అక్కడ జరుగుతున్న పలు రకాల సెమీకండక్టర్ లు, హై ఎఫిషియన్సీ బ్యాటరీలు, ఇంటిగ్రేటెడ్ సర్క్యూట్ సెమీకండక్టర్లు వంటివి పరిశీలించారు. సోలార్ విద్యుత్ కు ఇతర ఆధునిక పరిశ్రమలకు ఈ అత్యాధునిక సెమీకండక్టర్ల ఆవశ్యకత ఉన్నందున ఈ తరహా పరిశ్రమను తెలంగాణ రాష్ట్రంలో చేయాలని వారిని ఆహ్వానించారు. అలాగే పానాసోనిక్ కంపెనీ వారితో కూడా ఆధునిక ఎలక్ట్రిక్ మరియు ఎలక్ట్రానిక్ పరికరాలపై చర్చించారు. జపాన్ రవాణా వ్యవస్థలో కీలక పాత్ర పోషిస్తున్న బుల్లెట్ ట్రైన్ లో ఆయన స్వయంగా ప్రయాణించారు. అత్యంత వేగంతో ప్రయాణించే ఈ తరహా ట్రైన్ లను రాష్ట్రంలో కూడా ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందని రైల్వే శాఖకు విజ్ఞప్తి చేస్తున్నట్టు పేర్కొన్నారు. మొత్తం మీద రాష్ట్ర పరిశ్రమల అభివృద్ధిని దృష్టిలో ఉంచుకొని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు, ఆయనతో పాటు ప్రభుత్వ ఉన్నతాధికారుల బృందం జరిపిన పర్యటన రాష్ట్ర విద్యుత్ రంగంలో అత్యాధునిక గ్రీన్ ఎనర్జీ ఉత్పాదనకు, సింగరేణిలో రక్షణతో కూడిన అధికోత్పత్తి మైనింగ్ పద్ధతుల ఆచరణకు ఊతం ఇవ్వనుంది.

## రాజకీయ దురంధరులు, సీనియర్ రాష్ట్ర నాయకులు నూకల నరేష్ రెడ్డి అస్తమయం

### రాజకీయ దురంధరుడు, ప్రజా పక్షపతి, స్నేహ యూత్ వ్యవస్థ పాకులు,



మరిపెడ**(గౌతమ్ న్యూస్):** మహబూబాబాద్ జిల్లా సీనియర్ రాష్ట్ర నాయకులు నూకల నరేష్ రెడ్డి కొంత కాలంగా అనారోగ్యం బాధపడుతూ హైదరాబాద్ లోని ప్రముఖ ప్రవైటు హాస్పటల్ చికిత్స పొందుతూ శుక్రవారం నాడు స్వర్గస్తులైనారనీ వారి కుటుంబ సభ్యులు తెల్పడం జరిగింది. మానుకోట జిల్లా మరిపెడ మండలం పురుషోత్తమైగూడెం గ్రామనికి చెందిన నూకలా నరేష్ రెడ్డి 45 సంవత్సరాల రాజకీయ జీవితంలో ప్రజా పక్షాన నిల్చిన నాయకులు. 45 సంవత్సరాల రాజకీయ ప్రజా క్షేత్రంలో ఎన్నో ఒడిడోడుకులను ఎదురుకొని రాష్ట్ర రాజకీయల్లో అన్ని సవాళ్ళను ఎదురుకుంటూ ప్రజా పక్షాన నిలబడిన రాజకీయ దురంధరులు, సీనియర్ నాయకులు నూకల నరేష్ రెడ్డి అని జిల్లా ప్రజానీకం తెలుపుతున్న వాస్తవం. అన్ని వర్గాల ప్రజా నాయకులుగా పేరు పొందిన మహా నాయకులు. అన్ని రాజకీయ పార్టీలతో సంబంధం కల్గిన నాయకులు. డోర్నకల్ నియోజకవర్గ రాజకీయల్లో క్రియాశీలకంగా పని చేసిన అయన 1994లో స్వతంత్ర అభ్యర్థిగా ఎమ్మెల్యే పదవికి పోటీ చేసి, 1999లో తెలుగుదేశం పార్టీలో చేరి ఎమ్మెల్యే అభ్యర్థి గా పోటీ చేసి ఓడిపోయారు. 1994 నుండి ప్రజా క్షేత్రంలో ఉంటూ ప్రజా సేవ చేస్తూ వచ్చారు. ప్రజా అభిష్టం మెరుకు తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావానికి ముందు తెరాస పార్టీలో చేరి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గా పని చేశారు. ఖమ్మం జిల్లా తెరాస పార్టీ ఇంచార్జి గా పని చేసి ఖమ్మం లో తెరాస పార్టీ జైకేతానంలో ప్రముఖ పాత్ర పోషించడం జరిగింది. 2023 లో సీఎం రేవంత్ రెడ్డి ఆహ్వానంతో కాంగ్రెస్ పార్టీలో చేరి డోర్నకల్ లో కాంగ్రెస్ పూర్వ వైభవం తీసుకోవచ్చారు. అయన మరణం పై పలువురు రాజకీయ ప్రముఖులు, జిల్లా డోర్నకల్ ప్రజలు సంతాపం తెలుపడం జరిగింది.

## సింగభూపాలెం చెరువు సుందరీకరణ, అభివృద్ధికి రూ.8.50కోట్లు మంజూరు

### చేప పిల్లల పంపిణీ కార్యక్రమంలో కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని.



భద్రాద్రి కొత్తగూడెం ఆర్సి **(గౌతమ్ న్యూస్):** కొత్తగూడెం : కొత్తగూడెం నియోజకవర్గం సుజాతనగర్ మండలం సింగభూపాలెం చెరువు అభివృద్ధికి, సుందరీకరణ కోసం 8.50 కోట్ల రూపాయలు నిధులు మంజూరు అయ్యాయని కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు తెలిపారు. శుక్రవారం సుజాతనగర్ మండలంలోని సింగభూపాలెం చెరువులో ప్రభుత్వం నుండి వంద శాతం ఉచితంగా ఒక లక్ష చేప పిల్లలను వారి చేతుల మీదగా చెరువులో వదిలారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో కూనంనేని మాట్లాడుతూ సింగభూపాలెం చెరువు కాకతీయుల నాటి పురాతనమైన చేరువని, ఈ చెరువు ఆధారంగా వేలందిమంది రైతులు ఉపాధి పొందుతున్నారని అన్నారు. సీతారామసాగర్ నీటి ద్వారా ఈ ప్రాంతంలో 2000 ఎకరాలకు నియోజవర్గం మొత్తం 25 వేల ఎకరాల సాగునీరు అదనంగా అందించడం కోసం కృషి జరుగుతుందన్నారు. ఎట్టి పరిస్థితిలో భద్రాద్రి జిల్లాలను, కొత్తగూడెం నియోజకవర్గాన్ని వదిలి సీతారామప్రాజెక్టు నీళ్లు ఇతర ప్రాంతాలకు వెళ్లనీయమన్నారు. రైతులకు నీటి వసతి చాలా ప్రధానమైనదని రెండు పంటలకు నీరు అందించడం కోసం ముఖ్యమంత్రి నీటిపారుదల శాఖ మంత్రులతో మాట్లాడి నియోజవర్గం మొత్తం నీటి సమస్యలు లేకుండా చెరువులు కాలువల అభివృద్ధి కోసం నిధులు మంజూరుకు కృషి చేస్తున్నామని కాలువలు అభివృద్ధి కోసం సుమారు వంద కోట్ల రూపాయలు నిధులు మంజూరు అయ్యాయని త్వరలోనే టెండర్లను పిలవడం జరుగుతుందన్నారు. సుజాతనగర్ మండలంలోని సుజాతనగర్ నాయకులగూడెం, కోమటిపల్లి, నిమ్మలగూడెం, మంగపేట, లక్ష్మీదేవిపల్లి, గ్రామపంచాయతీలను కార్పొరేషన్లో విలీనం చేయడం జరుగుతుందని, ఈ ప్రక్రియవల్ల ఎవరికి ఎలాంటి నష్టం జరగదని, మరింత అభివృద్ధి సాధిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె షాబీర్ పాషా, టిపిసిసి సభ్యులు నాగ సీతారాములు, పిఎసిఎస్ చైర్మన్ మండే హనుమంతరావు, మత్స్యశాఖ అధికారి డిడి ఖదీర్ అహ్మద్, మత్స్య శాఖ జిల్లా అధికారి ఇంతియాజ్, జిల్లా అధ్యక్షులు బుచ్చన్న, ఇరిగేషన్ ఈ ఈ అర్జున్, డి ఈ భాస్కర్, డిప్యూటీ తాసిల్దార్ కూచిపూడి నాగరాజు, ఎంపీఓ శ్రీనివాస్, ఏవో నర్మదా, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ నిలోఫర్, ఏ ఈ కార్తీక్, సిపిఐ జిల్లా నాయకులు సభ్యులు భూక్య దస్రు, జక్కుల రాములు, కొమారి హన్మంతరావు, స్థానిక నాయకులు తాళ్లూరు పాపారావు ధర్మారావు, తాళ్ల వెంకటేశ్వర్లు, వీర్ల దుర్గాప్రసాద్, బొడ్డు కేశవరావు, మేకల వెంకటేష్, దండు సురేష్, దండి నరసింహారావు, వివిధ శాఖల అధికారులు రాజకీయ నాయకులు రైతులు తదితరులు పాల్గొన్నారు.

## రైతుల మోటార్ల వైరు దొంగతనం

### ఆందోళనలో రైతులు



బయ్యారం**(గౌతమ్ న్యూస్):** మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండలంలోని నర్సాతండా గ్రామపంచాయతీ పరిధిలో నర్సా తండా, నాగారంతండా జనార్ధనపురం, మాన్య తండాగ్రామప్రజల పొలాలుమున్నేరు వాగు పక్కన వ్యవసాయం చేసుకుంటున్నారు. మొన్న వచ్చిన వాగు వరదకు ఉన్న పొలాలన్నీ కొట్టుకు పోయినాయి, ఆ బాధ నుంచి రైతులు కోలుకునే లోపు ఇంకొక సమస్య వచ్చి పడింది. రైతుల పొలాలకు వాడే పంపు సెట్లకు ఉపయోగించే సర్వీస్ వైరు మోటార్ల స్టాటర్ల కేబుల్ ఇప్పటివరకు చాలాసార్లు దొంగలు రాత్రి వేళలో వచ్చి ఎత్తుకెళ్లారు. దిక్కుతోచని పరిస్థితిలో రైతులు ఆందోళనలకు గురయ్యారు. ఇలాంటి సమస్య ఇంకోసారి జరగకుండా చర్యలు తీసుకోవాలని పోలీస్ శాఖ వారినీ రైతులు కోరుచున్నారు. మోటార్ వైర్ సర్వీస్ వైర్ల బాధ్యులు భూక్యా శంకర్, బోడ వీరన్న, భానోత్ వీరన్న,భూక్యా సుమని, భూక్యా నరేష్, భూక్యా రాము,తదితర రైతుల మోటార్ వైర్ల దొంగతనం జరిగిందనీ రైతులు వాపోతున్నారు.

## 2008 అభ్యర్థుల సర్టిఫికెట్ల పరిశీలన



టేకులపల్లి**(గౌతమ్ న్యూస్):** ఖమ్మం ఉమ్మడి జిల్లా డీఎస్సీ -2008 ఏజెన్సీ అభ్యర్థుల ధ్రువ పాత్రల పరిశీలన గిరిజన సంక్షేమ వసతి గృహం ఖమ్మం కొత్త బస్ స్టాండ్ దగ్గర ఐటీడీఏ అధికారులు నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్న టీఎస్ టీ టీ ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు బానోత్ వీరు నాయక్ రాష్ట్ర సహా అధ్యక్షులు వి . హాథీరామ్ నాయక్ రాష్ట్ర అధ్యక్షులు ఏం. శివ నాయక్ పాల్గొని గిరిజన అభ్యర్థులు ధృవ పాత్రలు దగ్గర ఉండి పరిశీలన చేయించారు, ఈ సందర్భంగా హాథీరాం నాయక్ మాట్లాడుతూ, కమిషనర్ - ప్రిన్సిపుల్ సెక్రటరీ హైదరాబాద్ వెళ్లి డీఈవో ఖమ్మం కి సర్క్యులర్ ఇప్పించడం కోసం కృషి చేశామని భవిషత్తు లో వారి ఉద్యోగం రెగ్యులర్ చేసేవరకు పోరాటం చేసి సాధిస్తాం అని రాష్ట్ర అధ్యక్షులు తెలియజేశారు. ఈ కార్యక్రమం లో ఖమ్మం జిల్లా అధ్యక్షులు మంగ్య నాయక్, మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు భద్రు నాయక్, ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి పాపాలల్, శ్యామ్, కిషన్, రమేష్, శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదాలు జాగ్రత్తలు తీసుకోవాలి



### డి.ఎస్.పి భాను ప్రకాష్



టేకులపల్లి (గౌతమ్ న్యూస్): ఇటీవల తరచూ గా ఎన్‌హెచ్930పి రహదారి పై రోడ్డు ప్రమాదాలు జరుగుతుండడం తో వాటిని నివారించేందుకు ఇల్లందు డి.ఎస్.పి భాను ప్రకాష్ ఆధ్వర్యంలో టేకులపల్లి సీఐ , తాటిపాముల సురేష్ , టేకులపల్లి ఎస్సై పి సురేష్ మరియు నేషనల్ హైవే ఆర్-బి అధికారులతో కలిసి 6వ మైల్, ముత్యాలంపాడు, ఎక్స్ రోడ్ మరియు, లాల్ తండా, ఇతర అప్రోచ్ రోడ్లను పరిశీలించి తగు చర్యలు(కాషన్ బోర్డ్స్ , హాజర్డ్ బోర్డ్స్ , స్పీడ్ లిమిట్ బోర్డ్స్ , రోడ్ సైడ్ షోల్డర్ లెవెలింగ్, ప్యాచ్ వర్క్స్, బుషెస్ క్లియరింగ్, రేడియం స్టడీస్ వంటివి ఏర్పాటు )త్వరితగతిన తీస్కొని రహదారి ప్రమాదాలను తగ్గించేందుకు కృషి చేయాలనీ ఆర్-బి అధికారులతో డిఎస్సి చంద్రభాను తెలియజేసారు, ఈ కార్యక్రమం లో పోలీస్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## నిషేధిత పొగాకు పట్టివేత



టేకులపల్లి (గౌతమ్ న్యూస్): టేకులపల్లి బోడు సెంటర్ బాలరాజు హోల్ సేల్ కిరాణా షాప్ వద్ద యజమాని బాలరాజు వద్ద టేకులపల్లి పోలీస్ ఇన్స్పెక్టర్ పి సురేష్ మరియు వారి సిబ్బందితో చాకచక్యంగా నిషేధిత పొగాకును షాప్ నందు పట్టుకోవడం జరిగింది దీని విలువ సుమారు 18598 రూపాయలు గా పరిగణించారు తదనంతరం వీరిపై ఎస్సై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు

## బీజేపీ సభ్యత్వ నమోదు కార్యక్రమం



గంభీరావుపేట,(గౌతమ్ న్యూస్): ముస్తఫానగర్ గ్రామంలో భారతీయ జనతా పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అధితిగా వచ్చిన జిల్లా కన్వీనర్ మల్లారపు సంతోష్ రెడ్డి కి సభ్యత్వం పూర్తయిన పత్రాలను మండల బిజెపి నాయకులు అందించారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల సభ్యత్వ కన్వీనర్ మద్దుల రాజిరెడ్డి, కో కన్వీనర్ దోమకొండ కృష్ణ కాంత్ యాదవ్, సీనియర్ నాయకులు ప్రశాంత్ రావు, శివంది నారాయణ, బూత్ అధ్యక్షులు కోక్కు దేవేందర్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## జోగులాంబ అమ్మవారి సన్నిధిలో మహబూబ్ నగర్ ఎం.పి. డీకే అరుణ



జోగులాంబ గద్వాల,(గౌతమ్ న్యూస్): మహబూబ్నగర్ ఎం.పి. డీకే అరుణ చండీ హోమం ఐదవ శక్తి పీఠం అలంపూర్ జోగులాంబ అమ్మావారి క్షేత్రంలో దేవీ శరన్నవరాత్రి ఉత్సవాల్లో పాల్గొని ప్రత్యేక పూజలు చేసిన బిజెపి జాతీయ ఉపాధ్యక్షురాలు మహబూబ్ నగర్ ఎంపీ డీకే అరుణ, వారి కుటుంబం సభ్యులు ఎంపీ డీకే అరుణ, వారి కుటుంబ సభ్యులకు ఆలయ మర్యాదల ప్రకారం పూర్ణకుంభం తో స్వాగతం పలికిన ఈ.ఓ. పురేందేర్, ఆలయ అర్చకులు నవరాత్రులలో భాగంగా మూడోరోజు బ్రహ్మాచారిని రూపంలో ఉన్న జోగులాంబ అమ్మవారిని, బాలబ్రహ్మేశ్వర స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు బాలబ్రహ్మేశ్వర స్వామి ఆలయంలో అర్చన, అభిషేకాలు వేదపండితుల మంత్రోచ్చరణల నడుమ, తమ కుటుంబ సభ్యులతో కలిసి ఎంపీ డీకే అరుణ చండిహోమం లో పాల్గొన్నారు.

## జి మార్ట్ డిజిటల్ నూతన షాపును ప్రారంభించిన వనపర్తి ఎమ్మెల్యే




వనపర్తి, (గౌతమ్ న్యూస్): వనపర్తి జిల్లా కేంద్రంలో ఎమ్మార్వో ఆఫీస్ పక్కన జి మార్ట్ డిజిటల్ నూతన షాపును ప్రారంభించిన వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి. జి మార్ట్ డిజిటల్ షాపు ఓనర్ ఎమ్మెల్యే మెగా రెడ్డి గారి శాలువా కప్పి సన్మానం చేయడం జరిగింది. ఎమ్మెల్యే షాపు ఓనర్ కు స్వీట్ తినిపించి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వనపర్తి పట్టణ అధ్యక్షులు చీర్ల విజయ్ చందర్, వనపర్తి మున్సిపల్ చైర్మన్ పుట్టపాక మహేష్, వైస్ చైర్మన్ పాకనాటి కృష్ణయ్య, వనపర్తి నియోజకవర్గం సమన్వయకర్త లక్కాకుల సతీష్, మున్సిపల్ కౌన్సిలర్స్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ సోషల్ మీడియా యూత్ కాంగ్రెస్ కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి నూతన జిల్లా అధికార ప్రతినిధిగా ఎన్నికైన :గజరాజుల తిరుమలేష్



వనపర్తి,(గౌతమ్ న్యూస్): వనపర్తి జిల్లా కార్యాలయంలో నూతన జిల్లా అధికార ప్రతినిధిగా ఎన్నికైన గజరాజుల తిరుమలేష్ కి బిజెపి జిల్లా అధ్యక్షులు డి నారాయణ మరియు జిల్లా ప్రధాన కార్యదర్శి రామన్ గౌడ్ చేతుల మీదుగా నియామక పత్రం అందజేయడం జరిగింది. గతంలో ఆర్ఎస్ఎస్ ప్రాథమిక శిక్షావర్గ, ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా రెండుసార్లు, భారతీయ జనత యువమోర్చ 8 ఏళ్లుగా పనిచేయడం జరిగింది. గత మున్సిపల్ ఎలక్షన్లో చైర్మన్ పై గట్టి పోటీ ఇవ్వడం, పార్టీ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనడం, పార్టీ నన్ను గుర్తించి అధికార ప్రతినిధిగా భాద్యతలు ఇవ్వడం సంతోషకరమైనది. రాబోయే మున్సిపల్ ఎలక్షన్లో 24 వ వార్డు బిజెపి జెండా ఎగరవేయడం లక్ష్యంగా పార్టీ అభివృద్ధి కోసం కృషి చేస్తానని చెప్పడం జరిగింది.

# మత్స్య కారుల సంక్షేమానికి ప్రభుత్వం కృషి



జోగులాంబ గద్వాల,(గౌతమ్ న్యూస్): తెలంగాణ ప్రభుత్వం మత్స్య కారుల సంక్షేమానికి కృషి చేస్తుందని గద్వాల ఎమ్మెల్యే బండ్లకృష్ణమోహన్ రెడ్డి అన్నారు. గద్వాల పట్టణంలోని సంగాల చెరువులో మత్స్య కారులకు ఉచితంగా చేపలు పంపిణీ చేశారు. ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి జిల్లా కలెక్టర్ బి.యం సంతోష్ చేతుల మీదుగా చేప పిల్లలను సంగాల చెరువులో వదలడం జరిగింది. ఎమ్మెల్యే మాట్లాడుతూ... తెలంగాణ ప్రభుత్వం వందశాతం రాయితీ పై మత్స్య కారులకు చేపపిల్లలను సరఫరా చేసిందన్నారు రాష్ట్రంలో కుల వృత్తులను కాపాడే విధంగా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. మిగిలిన రాష్ట్రాలతో పోల్చుకుంటే మన రాష్ట్రంలో నదులు, సముద్రాల శాతం తక్కువ అని అయినా ఉన్న నీటి వనరులనే సద్వినియోగం చేసుకుని చేపల పెంపకాన్ని ప్రభుత్వం ప్రోత్సహిస్తుందన్నారు. అన్ని చెరువులను అభివృద్ధి చేసి చేపపిల్లలను పెంచేందుకు అనువైన వాతావరణాన్ని ప్రభుత్వం కల్పించిందన్నారు. మత్స్యకారులు ఈ రంగంపై ఆధారపడి జీవితానికి కుటుంబాలకు ఎంతో ఆనందంగా ఉన్నాయని తెలిపారు. మత్స్యకారులు కూడా ఆర్థికంగా ఎదగాలని ప్రభుత్వం మత్స్యకారుల సంక్షేమ అభివృద్ధికి కృషి చేయడం జరుగుతుంది అని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గద్వాల మత్స్యకారుల తరపున ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వినియోగదారుల ఫోరం మాజీ చైర్మన్ గట్టు తిమ్మప్ప, జిల్లా గ్రంథాలయ మాజీ చైర్మన్ జంబు రామన్ గౌడు, జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత గద్దం కృష్ణారెడ్డి, కౌన్సిలర్స్ మురళి నరహరి శ్రీనివాసులు, శ్రీను,షకుర్ పూదూరు కృష్ణ , నాయకులు గోవిందు, శ్రీనివాస్ రెడ్డి , గోపి రెడ్డి, సతీష్, రిజ్వాన్, వంట భాస్కర్, భగీరథ వంశీ కురుమన్న,ధర్మ నాయుడు, గోపాల్, చంద్రశేఖర్, వాసు, వీరేష్ గాంధీ, బాలాజీ, రాజు,మత్స్యకారుల జిల్లా అధికారి, మత్స్యకారుల సంఘం అధ్యక్షులు వెంకట్ రాములు, నాయకులు కార్యకర్తలు మత్స్యకారులు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## కొత్తగూడెం సింగరేణి హెడ్ ఆఫీస్ లో ఘనంగా బతుకమ్మ వేడుకలు.

### సింగరేణి చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్ బలరాం.



భద్రాద్రి కొత్తగూడెం ఆర్ సి(గౌతమ్ న్యూస్): కొత్తగూడెం : సింగరేణి కాలరీస్ కొత్తగూడెం కార్పొరేట్ ఏరియా ఆధ్వర్యం లో బతుకమ్మ పండుగను పురస్కరించుకొని ఈ రోజు సింగరేణి ప్రధాన కార్యాలయంలో ప్రధాన కార్యాలయము మరియు కార్పొరేట్ ఏరియా పరిధి లోని అన్ని డిపార్ట్మెంట్ లలో పని చేసే మహిళా ఉద్యోగులు వైభవముగా బతుకమ్మ సంబురాలలో బతుకమ్మ ఆటాపాటలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిలు గా సంస్థ చైర్మన్ - మేనేజింగ్ డైరక్టర్ ఎన్.బలరామ్, ఐఆర్ఎస్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా చైర్మన్ - మేనేజింగ్ డైరక్టర్ ఎన్.బలరామ్, ఐఆర్ఎస్ మాట్లాడుతూ మహిళా ఉద్యోగులందరికి మరియు బతుకమ్మ పండుగ చేసుకునే సింగరేణి వ్యాప్తముగా గల మహిళా ఉద్యోగినులకు మరియు ఉద్యోగుల కుటుంబ సభ్యులకు బతుకమ్మ శుభాకాంక్షలు తెలుపుతూ ఇంతమంది మహిళలు ఒక్క చోట ఈ బతుకమ్మ పండుగ లో పాల్గొనటం చాలా సంతోషం అని, తెలంగాణ ఆడపడుచులు అపురూపంగా జరుపుకునే గొప్ప వేడుక బతుకమ్మ అని, మన సంస్కృతికి ఇది దర్పణంగా నిలుస్తుందని అన్నారు. తొమ్మిది రోజుల పాటు సాగే ఈ వేడుకల్లో ఈ రోజు ముద్ద పప్పు బతుకమ్మ ను నిర్వహించుకుంటున్నామని తెలిపారు. అనంతరం మహిళా ఉద్యోగులు అందరూ బతుకమ్మ ఆటాపాటలో పాల్గొన్నారు. తదుపరి ఈ బతుకమ్మ సంబురాలలో పాల్గొన్న మహిళలు తెచ్చిన బతుకమ్మలలో న్యాయ నిర్ణేతలు ఉత్తమమైన వాటిని ఎంపిక చేసి ప్రథమ, ద్వితీయ, తృతీయ మరియు పాల్గొన్న అందరికీ సంస్థ చైర్మన్ - మేనేజింగ్ డైరక్టర్ ఎన్.బలరామ్, ఐఆర్ఎస్ చేతుల మీదుగా ప్రోత్సాహక బహుమతులు ప్రదానం చేశారు.

ఈ కార్యక్రమములో చైర్మన్ - మేనేజింగ్ డైరక్టర్ ఎన్.బలరామ్, ఐఆర్ఎస్ తో పాటు సింగరేణి డైరెక్టర్ (ఈ-ఎం - ఆపరేషన్స్) డి. సత్యనారాయణ రావు, డైరెక్టర్ డైరెక్టర్ (పి అండ్ పి - పా) జి.వేంకటేశ్వర రెడ్డి, డి.హరిణి సత్యనారాయణ, జి. సునీతా వేంకటేశ్వర రెడ్డి, జిఎం(పర్సనల్) ఐఆర్ - పిఎం కవితా నాయుడు, సిఎంఒఏఐ కార్పొరేట్ ప్రెసిడెంట్ ఎం .విజయ భాస్కర్ రెడ్డి, డిజిఎం(పర్సనల్) జి.రాజేంద్ర ప్రసాద్, డివై.పిఎం లు కే.శివ కుమార్, జికే.కిరణ్ కుమార్, కమ్యూనికేషన్ ఆఫీసర్ టి.శ్రీనివాస రావు, అధికారులు, ఉద్యోగులు , సెక్యూరిటీ సిబ్బంది, కాంట్రాక్టు ఉద్యోగులు పాల్గొన్నారు.

## ప్రతి హెల్త్ ప్రోగ్రాంల యందు జోగులాంబ గద్వాల జిల్లా ముందుండాలి డిఎంహెచ్వో డాక్టర్ సిద్ధప్ప



జోగులాంబ గద్వాల,(గౌతమ్ న్యూస్): జోగులంబ గద్వాల జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో వివిధ ప్రాథమిక ఆరోగ్య కేంద్ర సూపర్వైజర్లకు, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ సిద్ధప్ప సమీక్ష సమావేశం నందు ఉద్దేశించి మాట్లాడుతూ ప్రతి పిఎస్సి అన్ని హెల్త్ ప్రోగ్రాంల యందు ముందుండాలని సూచించారు. ఈ ప్రోగ్రామ్ల యందు సూపర్వైజర్ లదే కీలక పాత్రయని టార్గెట్లు అచీవ్మెంట్లు ముందుగానే మీకు తెలిసి ఉండాలని, క్రింది సిబ్బందితో పని చేయించాలని, 15 రోజులకు ఒకసారి పార్ట్ నైట్ మీటింగ్ ఏర్పాటు చేసుకొవాలని, ముఖ్యంగా డెలివరీల సంఖ్యను పెంచాలని, ప్రవేట్ డెలివరీలను తగ్గించాలని, ఈ సందర్భంగా తెలిపారు. ఇట్టి సమీక్షా సమావేశమునకు జిల్లా ప్రోగ్రాం ఆఫీసర్లు, డాక్టర్ సంధ్యా కిరణ్ మై, డాక్టర్ నవీన్ కుమార్ రెడ్డి, డాక్టర్ జి రాజు, డాక్టర్ ప్రసూనరాణి మరియు జిల్లా వైద్య సిబ్బంది డిడిఎం రాము ఏ.ఎస్.ఓ తిరుమలేశ్ రెడ్డి, జిల్లా ఎన్సిడి కోఆర్డినేటర్ శ్యాంసుందర్, వివిధ ప్రాథమిక ఆరోగ్య కేంద్ర సూపర్వైజర్లు అందరూ ఇట్టి సమీక్ష సమావేశం నందు పాల్గొన్నారు.

## చాయ్ అడ్వెంచర్ ఔట్లెట్ ప్రారంభోత్సవం



గంభీరావుపేట(గౌతమ్ న్యూస్): చాయ్ అడ్వెంచర్ నూతన ఔట్ లెట్ ను నాఫ్కాబ్ చైర్మన్ కొండూరు రవీందర్ రావు, బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట అగయ్య తో కలిసి ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా రవీందర్ రావు మాట్లాడుతూ యువత ఉద్యోగాల కోసం కాకుండా, స్వయం ఉపాధి కల్పించుకునే దిశగా అడుగులు వేయాలని సూచించారు.



చాయ్ అడ్వెంచర్ ఫౌండర్ విష్ణు కుమార్ మాట్లాడుతూ నాతో పాటు నలుగురికీ ఉపాధి కలిగించాలనే ఉద్దేశంతో చాయ్ అడ్వెంచర్ కంపెనీ ప్రారంభించడం జరిగిందన్నారు. ఎవరైనా సొంతంగా వ్యాపారం ప్రారంభించాలని అనుకున్న వాళ్ళు తనను సంప్రదించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బిఅరెఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పాపగారి వెంకట స్వామి, కొమిరి శెట్టి లక్ష్మణ్, నాగరాజు, నారాయణ రావు, చేరిపెల్లి సతీష్, బండ రమేష్, శివంధి దేవేందర్ తది తరులు పాల్గొన్నారు.

## దేవీ నవరాత్రుల ఉత్సవాలు



టేకులపల్లి(గౌతమ్ న్యూస్): శుక్రవారం కొండంగుల బోడు శ్రీ శ్రీ వీరభద్ర భద్రకాళిఆలయంలో ముత్యాలంపాడు ఎక్స్ రోడ్ ఆలయ పూజారి కేలోత్ శంకర్ ఆచార్యులచే పూజ నిర్వహించారు తర్వాత అన్నదానంలో పాల్గొన్న లక్కినేని సురేందర్ మాజీ సర్పంచ్ మాలోత్ సురేందర్ అన్నదానం కార్యక్రమంలో పాల్గొన్నారు

## మైనార్టీ ఫంక్షన్ హాల్ కు నిధులు మంజూరు చేయాలి



### మంత్రి శ్రీధర్ బాబు వినతి పత్రం అందజేత

మెట్ పల్లి(గౌతమ్ న్యూస్): మెట్ పల్లి పట్టణంలోని మైనారిటీ ఫంక్షన్ హాల్ నిర్మాణం మధ్యలో ఆగిపోయిందని పనులు తిరిగి ప్రారంభించడానికి నిధులు మంజూరు చేయాలని మంత్రి శ్రీధర్ బాబు కు కాంగ్రెస్ పార్టీ కోరుట్ల నియోజకవర్గం ఇంచార్జ్ జువ్వాడి నరసింగరావు ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు మహమ్మద్ జాకీర్ వినతి పత్రం అందించారు స్పందించిన మంత్రి శ్రీధర్ బాబు మైనార్టీ ఫంక్షన్ హాల్ నిర్మాణానికి నిధులు మంజూరుకి కృషి చేస్తానని అన్నారు.

## స్టాప్ అండ్ మూవ్ లైట్లను బహూకరించిన సంఘసేవకుడు అయిత పరంజ్యోతి



చేగుంట(గౌతమ్ న్యూస్): మెదక్ జిల్లా చేగుంట పట్టణ కేంద్రం లో బతుకమ్మ వేడుకల్లో భాగంగా, మహిళలు ఆడిన బతుకమ్మలను చెరువులోకి పోవడానికి ఎన్ హెచ్ 44 హైవే ఉండడం వల్ల ప్రతిసారి పండుగ సందర్భంగా ప్రమాదాలు జరుగుతున్నాయని, ఇలా జరగకూడదనే ఉద్దేశంతో ఇలాంటి కార్యక్రమాలు,నిర్వహిస్తున్నానని ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో అయిత పరంజ్యోతి, అయిత దివాకర్, చిటబోయిన రఘుపతి, తలారి రాములు, కర్నే రాములు, సోమరాజు,, తదితరులు పాల్గొన్నారు,

## 13 ఎలక్ట్రానిక్ బస్సులను ప్రారంభించిన - మంత్రి పొన్నం ప్రభాకర్




నిజామాబాద్(గౌతమ్ న్యూస్): నిజామాబాద్ జిల్లా ప్రజలకు అందుబాటులోకి ఎలక్ట్రానిక్ బస్సులు వచ్చేసాయి, నిజామాబాద్ రీజినల్ కు మొత్తం 64 బస్సులు రానుండగా మొదటి విడతగా 13 ఎలక్ట్రానిక్ బస్సులు నిజామాబాద్ డిపోకు చేరుకున్నాయి. నిజామాబాద్ బస్ స్టేషన్ లో ఈరోజు శుక్రవారం 13 బస్సులను రవాణా, బీసీ సంక్షేమ శాఖమంత్రి పొన్నం ప్రభాకర్ జెండా ఊపి లాంఛనంగా ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యేలు సుదర్శన్ రెడ్డి, ధనపాల్ సూర్య నారాయణ, భూపతి రెడ్డిలతో కలిసి ఆయన బస్సులో ప్రయాణించారు.

## తిరుమలలో శ్రీవారి సాలకట్ల బ్రహ్మోత్సవాలలో అపశృతి



**అమరావతి,:** తిరుమలలో శ్రీవారి సాలకట్ల బ్రహ్మోత్సవాలకు ముందు చిన్న అపశృతి చోటు చేసుకుంది. శ్రీవారి వార్షిక బ్రహ్మోత్సవాలు రంగరంగ వైభవంగా నిర్వహించడానికి టీటీడీ అధికారులు, సిబ్బంది అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు. తిరుమల శ్రీవారి బ్రహ్మోత్సవాల సందర్భంగా శుక్రవారం సాయంత్రం ధ్వజారోహణ కార్యక్రమం నిర్వహిస్తారు. ధ్వజస్తంభంకు ఉండే ఇనుప కొక్కెం ద్వారానే అర్చకులు గరుడ పతాన్ని ఎగురవేస్తారు. అయితే శుక్రవారం ధ్వజస్థంభానికి ఉండే ఈ ఇనుప కొక్కెం విరిగిపోయింది. ఈ విషయం తెలుసుకున్న టీటీడీ అధికారులు తిరుమల అర్చకుల సహాయం తీసుకుని వెంటనే అప్రమత్తం అయ్యారు. ధ్వజస్థంభానికి ఏర్పాటు చేసిన ఇనుప కొక్కెం మరమ్మతులు చేపట్టారు. తిరుమల శ్రీవారి ఆలయం అర్చకుల సహాయంతో టీటీడీ అధికారులు, సిబ్బంది ధ్వజస్థంభానికి ఉండే ఇనుప కెక్కెం మరమ్మతులు చేపట్టారు. ఎలాంటి ఆటంకాలు లేకుండా శుక్రవారం సాయంత్రం తిరుమల బ్రహ్మోత్సవాలలో భాగంగా ధ్వజారోహణ కార్యక్రమం నిర్వహిస్తామని టీటీడీ అధికారులు తెలిపారు. శ్రీవారి లడ్డులో కల్తీ నెయ్యి కలిపారనే వ్యవహారంపై వివాదం చెలరేగిన సమయంలో నిర్వహిస్తున్న శ్రీవారి వార్షిక బ్రహ్మోత్సవాల సందర్భంగా ఇలాంటి చిన్న అపశృతి జరగడంతో తిరుమల అర్చకులు, టీటీడీ అధికారులు అప్రమత్తం అయ్యారు. ఇలాంటి అపశృతులు మరోసారి చోటుచేసుకోకుండా శ్రీవారి వార్షిక సాలకట్ల బ్రహ్మోత్సవాలు పూర్తిచేయాలని టీటీడీ అధికారులు, సిబ్బంది అన్ని చర్యలు తీసుకుంటున్నారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కుటుంబ సమేతంగా శుక్రవారం తిరుమల చేరుకుంటున్నారు. ఈ సందర్భంగా టీటీడీ ఈవో శ్యామలరావు సీఎం చంద్రబాబు నాయుడు పర్యటనపై సంబంధిత అధికారుల నుండి వివరాలు సేకరించారు. శుక్రవారం మధ్యాహ్నం తిరుమలలోని వివిధ ప్రాంతాలను పరిశీలించిన టీటీడీ ఈవో శ్యామల రావు సీఎం చంద్రబాబు నాయుడు పర్యటన సందర్భంగా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై సంబంధిత అధికారులకు పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. పోలీసు అధికారులు, విజిలెన్స్, రెవెన్యూ, అటవి శాఖ అధికారులతో టీటీడీ ఈవో శ్యామలరావు ప్రత్యేక సమావేశం నిర్వహించి పలు విషయాలపై చర్చించారు.

## సజ్జల రామకృష్ణారెడ్డికి హైకోర్టులో భారీ ఊరట..!



**అమరావతి,:** ఏపీలో గత వైసీపీ ప్రభుత్వంలో సీఎం జగన్ తర్వాత నంబర్ టూగా ఉన్న ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డికి కూటమి సర్కార్ అధికారంలోకి రావడంతో కష్టాలు మొదలయ్యాయి. ఈ నేపథ్యంలో ఇవాళ హైకోర్టు ఓ కేసులో ఆయనకు భారీ ఊరట కల్పిస్తూ ఆదేశాలు ఇచ్చింది. అదే సమయంలో ఆయనకు కీలక షరతు కూడా విధించింది. దీంతో ఆయనకు ప్రస్తుతానికి ఊరట లభించినట్లయింది. వైసీపీ ప్రధాన కార్యదర్శిగా ఉన్న సజ్జల రామకృష్ణారెడ్డి గత జగన్ సర్కార్ హయాంలో మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంపై దాడి కేసులో నిందితుడిగా ఉన్నారు. దీంతో ఆయన్ను అరెస్టు చేసేందుకు పోలీసులు సిద్ధమవుతున్నారు. ఈ నేపథ్యంలో ఆయన ముందస్తు బెయిల్ కోరుతూ హైకోర్టును ఆశ్రయించారు. దీంతో విచారణ జరిపిన హైకోర్టు.. ఇవాళ ఆయన్ను అరెస్టు చేయకుండా పోలీసులకు మధ్యంతర ఆదేశాలు జారీ చేసింది. అదే సమయంలో ఈ కేసులో దర్యాప్తుకు పోలీసులకు పూర్తిగా సహకరించాలని సజ్జల రామకృష్ణారెడ్డిని హైకోర్టు ఆదేశించింది. టీడీపీ కేంద్ర కార్యాలయంపై దాడి కేసులో తనకు సంబంధం లేదని, ఈ కేసులో నిందితులు ఇచ్చిన వాంగ్మూల ఆధారంగా తనను పోలీసులు ఏ 120గా కేసులో చేర్చారని సజ్జల తెలిపారు. దీంతో అన్ని అంశాల్ని పరిగణనలోకి తీసుకున్న హైకోర్టు ఆయన అరెస్టు కాకుండా మధ్యంతర ఆదేశాలు జారీ చేసింది. తదుపరి విచారణ ఈనెల 25కు వాయిదా వేసింది.

## మంత్రి పదవులు నాకేం కొత్త కాదు : మంత్రి తుమ్మల




**హైదరాబాద్, :** ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు మిగతా 20 లక్షల మందికి 2 లక్షల వరకు రుణమాఫీ చేసే బాధ్యత తమదేనని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు స్పష్టం చేశారు. తనకు మంత్రి పదవులు కొత్తకాదని తెలిపారు. మంత్రి పదవి కోసమో, ఇతర పదవులకు ఆశపడి మాట్లాడే నైజం తనది కాదన్నారు. రుణమాఫీపై ప్రభుత్వం స్పష్టమైన వివరాలు ఎప్పటికప్పుడు వెల్లడించినప్పటికీ బీజేపీ నాయకులు రైతులను గందరగోళపరిచి రాజకీయ పబ్బం గడుపుకునేందుకు దీక్షల పేరిట కొత్త డ్రామాకు తెరతీశారని మండిపడ్డారు. గురువారం మీడియా ప్రకటన విడుదల చేశారు. రాష్ట్రంలో మొత్తం 65.56 లక్షల మంది రైతులు ఉన్నారన్నారు. భూములు ఉండి బ్యాంకుల్లో పంట రుణాలు తీసుకున్న రైతుల సంఖ్య 42 లక్షలు అన్నారు. 2018 రుణమాఫీ పథకంలో గత ప్రభుత్వానికి అందిన ఖాతాలు 40 లక్షలు మాత్రమే అన్నారు. అందులో కనీసం 20 లక్షల మందికి కూడా రుణమాఫీ కాలేదని దుయ్యబట్టారు. కాంగ్రెస్ ప్రభుత్వం గుర్తించిన 42 లక్షల మందికి మొదటి పంటకాలంలోనే రుణమాఫీ ఈ ఏడాదిలోనే అమలు చేయడానికి చిత్తశుద్ధితో ఉందన్నారు.

## ఎమ్మెల్సీ కవిత లిక్కర్ కేసు వాయిదా..!



**హైదరాబాద్, :** ఢిల్లీ లిక్కర్ కేసు విచారణ వాయిదా పడింది. ఈ కేసులో సీబీఐ దాఖలు చేసిన చార్జ్ షీట్ పై శుక్రవారం ఢిల్లీ రౌస్ ఆఫ్ అవెన్యూ కోర్టులో విచారణ జరిగింది. కోర్టుకు బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత, ఢిల్లీ మాజీ డిప్యూటీ సీఎం మనీష్ సిసోడియా, ఆమ్ ఆద్మీ పార్టీ నేత దుర్గేష్ పాఠక్, విజయ్ నాయర్ వర్చ్ వల్ గా విచారణకు హాజరయ్యారు. ఇక తదుపరి విచారణ అక్టోబర్ 19 వరకు కోర్టు వాయిదా పడింది. ఢిల్లీ మద్యం పాలసీ కుంభకోణం కేసులో ఎమ్మెల్సీ కవిత, ఆమ్ ఆద్మీ పార్టీ నేత మనీష్ సిసోడియా, మాజీ సీఎం అరవింద్ కేజ్రీవాల్ వంటి తదితర నేతలకు ఇటీవలే సుప్రీంకోర్టు బెయిల్ ని మంజూరు చేసిన విషయం అందరికీ తెలిసిందే. సెంట్రల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్ నేతృత్వంలో కొనసాగుతున్న దర్యాప్తులో భాగంగా కోర్టు విచారణలు కొనసాగుతున్నాయి.

## ప్రకాష్ రాజ్ మరో ట్వీట్.. పవన్ కళ్యాణ్ కి మరో కౌంటర్



**హైదరాబాద్, :** సినీ నటుడు ప్రకాష్ రాజ్ వరుస ట్వీట్స్ తో హాట్ టాపిక్ అయ్యారు. తిరుమల లడ్డు వివాదం ఎప్పుడైతే మొదలైందో అప్పటినుండి ప్రకాష్ రాజ్ – ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ మధ్య ట్విట్టర్ వార్ నడుస్తూనే ఉంది. పవన్ కళ్యాణ్ దేవుడిని రాజకీయాలలోకి లాగాడంటూ తనకు సమయం దొరికినప్పుడల్లా విమర్శిస్తున్నారు ప్రకాష్ రాజ్. ఇక గురువారం తిరుపతిలో వారాహి డిక్లరేషన్ సభలో సనాతన ధర్మం గురించి పవన్ కళ్యాణ్ సుదీర్ఘ ప్రసంగం ఇచ్చిన విషయం తెలిసిందే. సనాతన ధర్మ పరిరక్షణ కోసం కేంద్రానికి పలు సూచనలు చేస్తూ డిక్లరేషన్ ని విడుదల చేశారు పవన్ కళ్యాణ్. ఇతర మతాలను కించపరిస్తే నటులు, చిత్ర పరిశ్రమ, వ్యాపారులు అందరూ మాట్లాడతారని.. కానీ సనాతన ధర్మంపై దాడులు జరిగితే ఒక్కరు స్పందించరని ఆరోపించారు. సనాతన ధర్మంపై దాడులు జరిగితే ప్రాంతాలు, పార్టీలకు అతీతంగా ధైర్యంగా గొంతు విప్పాలని కోరారు పవన్ కళ్యాణ్. అయితే పవన్ కళ్యాణ్ వ్యాఖ్యల నేపథ్యంలో నటుడు ప్రకాష్ రాజ్ మరోసారి ఆయనని ఉద్దేశిస్తూ పరోక్షంగా ట్వీట్ చేశారు. ” సనాతన ధర్మ రక్షణలో మీరు ఉండండి. సమాజ రక్షణలో మేముంటాం. జస్ట్ ఆస్కింగ్ ” అని ట్విట్టర్ లో పేర్కొన్నారు.

# “నిబంధనలు పాటించని ఆసుపత్రుల పై కఠిన చర్యలు”

### జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వెంకటరమణ



వరంగల్**(గౌతమ్ న్యూస్):** నర్సంపేట ఐఎంఏ హాల్ లో నివహించిన డివిజన్ స్థాయి పి సి పి ఎన్ డి టి యాక్ట్ మరియు క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ ఆక్ట్ సమావేశమునకు చైర్మన్ హోదాలో హాజరైన జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కె వెంకటరమణ మాట్లాడుతూ గర్భస్థ పిండ లింగ నిర్ధారణ పరీక్షలు చేసినట్లయితే వారి పైన కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపినారు ప్రైవేట్ హాస్పిటల్స్ ,క్లినిక్కులు, పోలీక్లినిక్కులు, నడిపే వారు తప్పనిసరిగా నియమనిబంధనలు పాటించాలని కోరారు. సమావేశంలో తీసుకున్న ముఖ్య నిర్ణయాలు. నర్సంపేట డివిజన్లోని అన్ని క్లినిక్కులు, పోలీ క్లినిక్కులు, ల్యాబులు హాస్పిటల్స్ ,వెల్నెస్ సెంటర్లు, ఫీజియోథెరఫీ సెంటర్లు, కంటి దవఖానలు క్లినిక్కులు తప్పనిసరిగా రిజిస్ట్రేషన్ చేయించుకోవాలి, అలాగే ఆయుర్వేద, యునాని, హోమియో, సిద్ధ, యోగ, నేచురోపతి వంటి అన్ని దవఖానలు క్లినిక్కులు కూడా తప్పనిసరిగా రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని లేనిచో పెనాలిటీ వేసి సీజ్ చేయటం జరుగుతుందన్నారు. అటువంటి క్లినిక్కులు, ఆసుపత్రులపై చట్టప్రకారం చర్యలు తీసుకోబడునని తెలిపారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల ప్రకారం జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో డివిజన్ స్థాయిలోని ప్రత్యేక బృందాలు ప్రతి క్లినిక్, డయాగ్నొస్టిక్ సెంటర్ హాస్పిటల్స్ ఆయుష్ సెంటర్లను కూడా తనికీ చేసి నిబంధనల ప్రకారం లేని వారిపై చట్టప్రకారం చర్యలు తీసుకోబడును అని తెలిపారు. ఆర్ఎంపీలు పీఎంపీలు పేరుకు ముందు డాక్టర్ అని రాసుకోకూడదని వారి కేవలం ప్రథమ చికిత్స మాత్రమే చేయాలనీ ఇంజెక్షన్లు, సెలైన్ లు పెట్టరాదని అల్లోపతీ వైద్యం చేయరాదని వారి దగ్గర మందుల నిల్వ ఉంచుకోరాదని అయన తెలిపారు. ప్రైవేట్ హాస్పిటల్స్ నర్సింగ్ హోంలలో ఆయుష్ వైద్యులని డ్యూటీ మెడికల్ ఆఫీసర్ గా కానీ (లేదా) వైద్యం చెయటంకు కానీ నియమించుకోకూడదని, నియమించుకున్నచో చట్ట ప్రకారం అటువంటి వారిపై చర్యలు తీసుకుంటామని తెలిపారు. విదేశాలలో వైద్య విద్య అభ్యసించిన డాక్టర్లు తప్పనిసరిగా ఎఫ్ ఎం జీఎఫ్ టెస్టులో ఉతీర్ణులై, తెలంగాణ మెడికల్ కౌన్సిల్ లో రిజిస్ట్రేషన్ చేయించుకొని తర్వాతనే హాస్పిటల్స్ లో వైద్యము చేయాలని తెలిపారు. కొంత మంది విదేశాలలో చదివి వైద్యులు ఎఫ్ ఎం జీఎఫ్ పరీక్ష పాస్ కాకుండానే హాస్పిటల్స్ లో పని చేస్తున్నారని మా దృష్టికి వచ్చిందని మా ప్రత్యేక బృందాల తనిఖిలలో వైద్యులు పాస్ కాకుండా తెలంగాణ మెడికల్ కౌన్సిల్ రిజిస్ట్రేషన్ లేకుండా పని చేస్తున్నట్లైతే ఆ హాస్పిటల్స్ యాజమాన్యం పై, వైద్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి హెచ్చరించారు. ప్రతి వైద్యుడు తప్పనిసరిగా ప్రిస్క్రిప్షన్ లెజుబుల్ గా మాత్రమే వ్రాయాలని కోరారు. ప్రతి క్లినిక్, పోలీక్లినిక్, నర్సింగ్ హోమ్ హాస్పిటల్ ఆయుష్ క్లినికల్, పోలీ క్లినిక్ ఆసుపత్రుల వారు వారి వారి సెంటర్లలో వసూలు చేయు ఫీజుల వివరములు తప్పనిసరిగా తెలుగు, ఇంగ్లీష్ భాషలో రిసెప్షన్ నందు బోర్డులు ఏర్పాటు చేయాలనీ, ఆ ప్రకారమే రోగుల నుండి చార్జీలు వసూలు చేయాలనీ, అధిక ఫీజులు వసూలు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని, పరిశుభ్రత, సౌకర్యాలు అందించే విషయంలో ప్రమాణాలు తప్పనిసరిగా పాటించాలని వారి, వారి ఇన్స్టిట్యూట్స్లో పని చేసే వైద్యులు వారి రిజిస్ట్రేషన్ నంబర్లు, వారి వారి విద్యార్హతలు కూడా రిసెప్షన్ వద్ద ప్రదర్శించాలని కోరారు. ప్రతి హాస్పిటల్ , నర్సింగ్ హోమ్ వారు నిర్ణయించుకున్న రేట్స్ (రాక్ రేట్లను) ప్రతి సంవత్సరం జూన్ నెల మొదటివారంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి కార్యాలయంలో అందచేయాలని లేనిచో కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. నర్సంపేట డివిజన్లో సి-సెక్షన్ కాన్పుల శాతం ఎక్కువగా ఉంటుంది అనవసరంగా ఇండికేషన్ లేకుండా సి-సెక్షన్ కాన్పులు చేస్తే అట్టి డాక్టర్లపై చర్యలతో పాటు తెలంగాణ మెడికల్ కౌన్సిల్ కు రాసి సదరు వైద్యులపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఎం టి పి రిజిస్ట్రేషన్ చేయించుకున్న వారు మాత్రమే నిబండలంకు లోబడి ఇద్దరు డాక్టర్ల సమక్షలో అబార్షన్ చేయాలనీ రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్లు లేకుండా అర్హత లేని డాక్టర్లు అబార్షన్ చేస్తే చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రతి నెల అబార్షన్ చేసిన వారి వివరాలు జిల్లా వైద్య ఆరోగ్య శాఖా కార్యాలయంలో అందించాలని కోరారు. నడుపుకోవడానికి అర్హులు ఆలా పెట్టుకున్నారని మా ప్రత్యేక తనికీ బృందాలు గుర్తించినట్లయితే చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని తెలిపారు. వచ్చిన జబ్బుల గురుంచి పేషెంట్లకు తప్పనిసరిగా వారికీ అర్ధమయ్యే భాషలో వివరించాలని, జబ్బుకు అయ్యే ఖర్చులని కూడా ముందుగానే వివరించాలని, రోగుల హక్కులు, బాధ్యతలు ప్రతి ఆసుపత్రలో తెలిపే విదంగా బోర్డులను ఏర్పాటు చేయాలనీ కోరారు. మలేరియా డెంగ్యూ టీబీ, ఎయిడ్స్ వంటి వ్యాధులు సోకిన వారి వివరములు ప్రతినెలా జిల్లా వైద్య ఆరోగ్య శాఖకు తెలపాలని కోరారు. జిల్లాలో తనిఖీ బృందాలు నిరంతరం క్లినిక్కులు, ఆస్పత్రులు, తనిఖీ చేస్తుంటాయని, తనిఖీ అధికారులు అడిగిన వెంటనే అన్ని రకాల అనుమతులకు సంబందించిన సర్టిఫికెట్లు, సిబ్బంది వివరములు ధరల పట్టికలు చూపించవలెనని కోరారు. ఏసీపీ కిరణ్ కుమార్ మాట్లాడుతూ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కే వెంకటరమణ ఇచ్చిన ఆదేశాలను నేటి నుండి అమలు చేస్తామని ఎవరైనా క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ యాక్ట్ పి సి పి ఎన్ డి టి ఆక్ట్ లకు విరుద్ధంగా ప్రవర్తిస్తే వారిపైన చట్టరీత్య చర్యలు తీసుకుంటామని గర్భస్థ పిండ లింగ నిర్ధారణ పరీక్షలు చేయకుండా మానవీయ దృక్పథంలో వారి కుటుంబ సభ్యులకు అవగాహన కల్పించాలని మరియు లింగ నిష్పత్తి తక్కువగా ఉన్న మండలాలలో ప్రజలకు అవగాహన కల్పిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కె వెంకటరమణ ఏసీపీ కిరణ్ కుమార్ , సూపరి రెంటెండెంట్స్ డాక్టర్ కిషన్ ,డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ ప్రకాష్, ప్రోగ్రాం అధికారిని డాక్టర్ పద్మశ్రీ, ఐఎంఏ ప్రెసిడెంట్ డాక్టర్ జెయుడు, సెక్రెటరీ డాక్టర్ భారతి ,ప్రభుత్వ ప్రైవేటు దావకానల డాక్టర్లు ,డిప్యూటీ డెమో అనిల్ కుమార్ ,ఎస్ ఓ విజయలక్ష్మి, సిడిపిఓ శ్రీదేవి ,ఐసిడిఎస్ ,వైద్య శాఖల సిబ్బంది పాల్గొన్నారు

# గన్ని బ్యాగుల్లో తెచ్చే పత్తిని సిసిఐ కొనుగోలు చేయాలి

### ఏఐకెఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెద్దారపు రమేష్ డిఎంఓ,మార్కెట్ కార్యదర్శిలకు మెమోరాండం ఇచ్చిన ప్రతినిధి బృందం



వరంగల్ **(గౌతమ్ న్యూస్):** అననుకూల వర్షాలతో సరైన దిగుబడి లేక ఆర్థిక సంక్షోభంలో కొట్టుమిట్టాడుతున్న రైతులు పండించిన పత్తిని గోనె సంచుల్లో తెచ్చిన సిసిఐ కొనుగోలు చేయాలని ఏఐకెఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెద్దారపు రమేష్ డిమాండ్ చేశారు. అలాగే మార్కెట్ బైలాను అనుసరించి రైతుల ఉత్పత్తులు తీసుకువచ్చే గన్ని బ్యాగులకు పెరిగిన ధరలకు అనుగుణంగా పెంచి చెల్లించాలని కోరారు. అఖిల భారత రైతు సమాఖ్య (ఏఐకెఎఫ్) వరంగల్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో రైతులు తమ ఉత్పత్తులను తీసుకువచ్చే గోనెసంచులకు పెంచిన ధరలకు అనుగుణంగా డబ్బులు చెల్లించాలని, రైతులు గన్ని సంచుల్లో తీసుకువచ్చే పత్తిని సైతం సీసీఐ కొనుగోలు చేయాలని కోరుతూ జిల్లా మార్కెటింగ్ అధికారి శ్రీమతి సురేఖ గారికి, ఏనుమాముల వ్యవసాయ మార్కెట్ కార్యదర్శి శ్రీమతి నిర్మల గారికి వినతి పత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా పెద్దారపు రమేష్ మాట్లాడుతూ దేశానికి అన్నం పెట్టే రైతన్నలు అప్పుల పాలై ఆత్మహత్య చేసుకుంటుంటే ఆదుకోవాల్సిన పాలకులు అది విస్మరిస్తున్నారని చట్టాలను అమలు చేయడంలో నిర్లక్ష్యం ప్రదర్శిస్తున్నారని దాంతో ఉత్పత్తి ఖర్చులు విపరీతంగా పెరిగిపోతున్న రైతులకు రావలసిన మద్దతు ధర పంట రుణాలు సౌకర్యాలు మాత్రం ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా మారిందని ఈ క్రమంలో రైతులు తమ పంటలను అమ్ముకోవడానికి ఉపయోగించే గోనె సంచులను మార్కెట్లో డబ్బులు పెట్టి కొనుగోలు చేసిన అట్టి డబ్బులను రైతుల పంటలను కొనుగోలు చేసిన వ్యాపారులు పూర్తిస్థాయిలో చెల్లించకపోవడం అన్యాయం అన్నారు. మార్కెట్ బైలా ప్రకారం ప్రతి రెండు సంవత్సరాల ఒకసారి పెరిగిన ధరలకు అనుగుణంగా రైతులు మార్కెట్కు తీసుకువచ్చే గోనెసంచులకు ధర పెంచి చెల్లించాలని ఉన్నందున తక్షణమే నిర్ణయం చేసి రైతులకు మేలు చేయాలని కోరారు. కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా పత్తి కొనుగోళ్ల సందర్భంగా గన్ని బ్యాగులలో రైతులు పత్తిని తీసుకువస్తే కొనుగోలు చేయమని చెప్తూ అడ్డదారిలో మధ్య దళారులు తీసుకువచ్చే పత్తిని మాత్రం కొనుగోలు చేయడం జరుగుతుందని తద్వారా రైతులకు తీరని నష్టం జరుగుతుందని అసలే అకాల వర్షాలతో పత్తి దిగుబడి తగ్గిందని ఇలాంటి పరిస్థితుల్లో అరాకొర పండిన పంటను వాహనాల్లో తీసుకువచ్చే పరిస్థితి రైతులకు లేదని కాబట్టి గతంలో మాదిరిగానే గోనెసంచుల్లో తీసుకువచ్చే పత్తిని సైతం కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. మార్కెట్లో రైతులకు పూర్తిస్థాయి సౌకర్యం కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐకేఎఫ్ జిల్లా కార్యదర్శి కుసుంబా బాబురావు అధ్యక్షుడు మహమ్మద్ ఇస్మాయిల్ ఏఐసిటియు రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు నర్ర ప్రతాప్ జిల్లా కార్యదర్శి సుంచు జగదీశ్వర్ ఏఐకేఎఫ్ జిల్లా నాయకుడు ఐతం నాగేష్ తదితరులు పాల్గొన్నారు.

# హైదరాబాద్ - గోవా కొత్త రైలు.. వారానికి రెండు రోజులు..



హైదరాబాద్ **(గౌతమ్ న్యూస్):** తెలుగు రాష్ట్రాల నుంచి ప్రముఖ పర్యాటక ప్రాంతం గోవాకు వెళ్లేవారి సంఖ్య ఎక్కువగా ఉన్న సంగతి తెలిసిందే. అలాంటి వారికి రైల్వే శాఖ గుడ్ న్యూస్ చెప్పింది. హైదరాబాద్ నుంచి నుంచి గోవాకు మరోరైలును అందుబాటులోకి తీసుకోస్తుంది. హైదరాబాద్ నుంచి నేరుగా గోవాకు వెళ్లేందుకు.. సికింద్రాబాద్- వాస్కోడిగామా ఎక్స్‌ప్రెస్‌ను ఈ నెల 6వ తేదీన ప్రారంభించనున్నారు. ఈ రైలు వారానికి రెండు రోజులు సేవలు అందిస్తుంది. సికింద్రాబాద్ నుంచి బుధ, శుక్ర వారాల్లో ఈ రైలు బయలుదేరుతుండగా.. గోవా నుంచి గురు, శని వారాల్లో బయలుదేరుతుంది. అయితే అక్టోబర్ 6వ తేదీన ఈ రైలు ప్రారంభం అవుతున్నప్పటికీ.. రెగ్యులర్ సర్వీసులు మాత్రం అక్టోబర్ 9వ తేదీ నుంచి అందుబాటులోకి వస్తాయి. ఇదిలాఉంటే, ప్రస్తుతం హైదరాబాద్ నుంచి గోవాకు కొన్ని రైళ్లు ఉన్నప్పటికీ.. అందులో టికెట్లు దొరకడం కష్టమనే చెప్పాలి. ఈ మార్గంలో ప్రయాణికుల రద్దీ అధికంగా ఉండటంతో రైల్వే శాఖ మరో కొత్త సర్వీసును అందుబాటులోకి తీసుకోస్తుంది. సికింద్రాబాద్- వాస్కోడిగామా ఎక్స్‌ప్రెస్ రైల్లో స్లీపర్, థర్డ్ ఎకానమీ, త్రీటైర్, టూటైర్, ఫస్ట్‌క్లాస్ బోగీ, జనరల్ సెకండ్ క్లాస్ బోగీలు ఉంటాయి. ఈ రైలు కాచిగూడ, షాద్‌నగర్, జడ్చర్ల, మహబూబ్‌నగర్, గద్వాల జంక్షన్, కర్నూలు సిటీ, డోన్, గుంతకల్ జంక్షన్, బల్లారి జంక్షన్, హొస్పేట, కొప్పల్, గడగ్, హుబ్లీ, ధార్వాడ్, , క్యాసిల్ రాక్, కులెం, సాన్వోర్డామ్, మడగావల్ స్టేషన్లలో ఆగుతుంది.

### సికింద్రాబాద్ - వాస్కోడిగామా ఎక్స్‌ప్రెస్ టైమింగ్స్..

ఈ రైలు (17039) ప్రతి బుధ, శుక్రవారాల్లో సికింద్రాబాద్ నుంచి ఉదయం 10.05 గంటలకు బయలుదేరి, మరుసటి రోజు ఉదయం 5.45 గంటలకు వాస్కోడిగామా చేరుకుంటుంది. ఈ రైలు (17040) ప్రతి గురు, శనివారాల్లో వాస్కోడిగామా నుంచి ఉదయం 9 గంటలకు బయలుదేరి, మరుసటి రోజు ఉదయం 6.20 గంటలకు సికింద్రాబాద్ చేరుకుంటుంది. టికెట్ ధరలు ఇలా.. సికింద్రాబాద్ నుంచి వాస్కోడిగామాకు టికెట్ ధరలు. స్లీపర్ క్లాస్‌లో రూ. 440, థర్డ్ ఎకానమీలో రూ. 1,100, త్రీ టైర్ ఏసీలో రూ. 1,185, టూ టైర్ ఏసీలో రూ. 1,700, ఫస్ట్ ఏసీలో రూ. 2,860గా ఉన్నాయి. కర్నూలు టౌన్ నుంచి వాస్కోడిగామాకు టికెట్ ధరలు. స్లీపర్ క్లాస్‌లో రూ. 350, థర్డ్ ఎకానమీలో రూ. 870, త్రీ టైర్ ఏసీలో రూ. 950, టూ టైర్ ఏసీలో రూ. 1,355, ఫస్ట్ ఏసీలో రూ. 2,255గా ఉన్నాయి.

గౌతమ్ న్యూస్
తెలుగు దిన పత్రిక
శనివారం - 05 - అక్టోబర్ - 2024

## తెలంగాణలో ధరణి పోర్టల్ రద్దు.. త్వరలో కొత్త చట్టం



హైదరాబాద్, : ధరణి పోర్టల్ ను రద్దు చేసి త్వరలో ROR చట్టం తీసుకు వస్తామని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ప్రకటించారు. ఈ నెలాఖరులోగా అమల్లోకి తెస్తామని చెప్పారు. ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా ఉండే విధంగా రూపొందించాం.. ప్రజల అభిప్రాయాలు పరిగణలోకి తీసుకుంటాం.. గత ప్రభుత్వం డబుల్ బెడ్ రూమ్స్ ను గాలికి వదిలేసింది.. పూర్తైన ఇండ్లను దసరా లోపు పేద ప్రజలకు అందజేస్తామని ఆయన వెల్లడించారు. ఇక, వెంటనే మరమ్మత్తులు మౌలిక వసతులు కల్పిస్తాం.. ప్రతి నియోజకవర్గానికి 3500 నుంచి 4 వేల ఇండ్లు మంజూరు.. ప్రతిపక్షాల సలహాలు, సూచనలు స్వీకరిస్తామని పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ఈనెల 7వ తేదీత ప్రజా ప్రభుత్వం ఏర్పాడి 10 నెలలు పూర్తి అవుతుంది అని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. 10 నెలల్లో ప్రజలు కోరుకున్న వాటిని సాధించలేక పోయాం.. రాబోయే రోజుల్లో తెల్ల రేషన్ కార్డు సహా అన్ని పథకాలకు స్మార్ట్ కార్డుతో అనుసంధానం చేస్తాం.. ఈ దసరా లోపు స్మార్ట్ కార్డులు ఇస్తాం.. అర్హతలను బట్టి స్మార్ట్ కార్డు ద్వారా ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందిస్తాం.. రాబోయే నాలుగేళ్లలో ఇందిరమ్మ ఇళ్లకు అర్హులైన ప్రతి పేదలకు ఇళ్లు ఇస్తామన్నారు. జనవరి నుంచి ఆసరా పెన్షన్లు, సన్న బియ్యం పంపిణీ చేస్తాం.. రుణ మాఫీ కానీ రైతులకు 13 వేల కోట్ల రూపాయలతో త్వరలో విడుదల చేస్తామని ఆయన వెల్లడించారు. ప్రతిపక్షాలు సొల్లు మాటలు మాట్లాడుతున్నారు.. 10 ఏళ్లలో బీఆర్ఎస్ రైతులకు ఇచ్చింది 15 వేల కోట్లు మాత్రమే.. ప్రతిపక్ష పార్టీలు పోరం బోకు మాటలు మాట్లాడుతున్నాయని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మండిపడ్డారు. ద

## "ఇజ్రాయిల్ ఎప్పటికీ గెలవలేదు".. సుప్రీంలీడర్ ఖమేనీ మెగా స్పీచ్..




హిజ్బుల్లా చీఫ్ హసన్ నస్రల్లా మరణం, ఇజ్రాయిల్‌పై ఇరాన్ 200కి పైగా బాలిస్టిక్ క్షిపణి దాడుల తర్వాత తొలిసారి ఇరాన్ సుప్రీం లీడర్ అయతొల్లా అలీ ఖమేనీ ఉపన్యసించారు. "మేము మా శత్రువులను ఓడిస్తాము" అని ఖమేనీ ఇరాన్ ప్రజల్ని ఉద్దేశించి మాట్లాడారు. శుక్రవారం తన ఉపన్యాసంలో ఇజ్రాయిల్‌కి వ్యతిరేఖంగా పాలస్తీనియన్లకు, లెబనీస్ ప్రజలకు మద్దతు తెలిపారు. తమ శత్రువులను ఓడించాలని ప్రతిజ్ఞ చేశారు. టెహ్రాన్‌లోని ఒక మసీదు వద్ద వేలాది మంది మద్దతుదారులను ఉద్దేశించి ఖమేనీ మాట్లాడారు. ఇటీవల ఇజ్రాయిల్‌పై జరిగిన క్షిపణి దాడుల్ని "ప్రజాసేవ"గా అభివర్ణించారు. హమాస్ లేదా హిజ్బుల్లాకు వ్యతిరేకంగా ఇజ్రాయిల్ ఎన్నటికీ విజయం సాధించలేదని, ఇరాన్ మీతో ఉందని అతను ప్రకటించాడు. ఇటీవల హిజ్బుల్లా చీఫ్ హసన్ నస్రల్లా మరణం తర్వాత ఖమేనీ రహస్య ప్రాంతానికి వెళ్లినట్లు వార్తలు వచ్చాయి. అతడి ప్రాణాలకు ఇజ్రాయిల్ నుంచి ప్రమాదం ఉందనే నివేదికల నేపథ్యంలో ఈ వార్తలు సంచలనంగా మారాయి. ఇదిలా ఉంటే, గత ఐదేళ్లలో తొలిసారిగా ఖమేనీ శుక్రవారం రోజు ఉపన్యసించారు. మంగళవారం ఇజ్రాయిల్‌పై ఇరాన్ క్షిపణులతో దాడులు చేసింది. ఈ దాడులకు ప్రతీకారం తీర్చుకుంటామని ఇజ్రాయిల్ వార్నింగ్ ఇచ్చింది. ఖమేనీ తన ప్రసంగంలో హసన్ నస్రల్లాని కొనియాడారు. నస్రల్లా మనతో లేకున్నా, అతడి ఆత్మ, అతడి మార్గం మనకు ఎప్పటికీ స్ఫూర్తినిస్తుందని చెప్పాడు. అతడి బలిదానం మరింత ప్రభావాన్ని పెంచుతుందని అన్నాడు. నస్రల్లా మరణం వృథా కాదని, మన విశ్వాసాన్ని బలపరుస్తూనే ఉంటుందని, శత్రువులకు వ్యతిరేకంగా నిలబడాలని అన్నారు. లెబనాన్ రక్తపాతంలో ఉన్న ప్రజలకు సాయం చేయడానికి జిహాద్, అల్ అక్సా మసీదు కోసం యుద్ధానికి మద్దతు ఇవ్వడం ముస్లింలందరి విధి, బాధ్యత అని ఆయన అన్నారు. ఇజ్రాయిల్‌పై అక్టోబర్ 07 నాటి దాడిని సరైన చర్యగా అభివర్ణించాడు.

## రుణమాఫీ విషయంలో ఏ ఒక్క రైతుకు అన్యాయం జరిగినా ఊరుకోం..



హైదరాబాద్, :రైతులు పండించిన దొడ్డు వడ్లకు రూ. 500 బోనస్ వెంటనే చెల్లించాలని మాజీమంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ డిమాండ్ చేశారు. ఈరోజు జరిగిన సమావేశంలో ప్రభుత్వం కేవలం సన్న వడ్లకే 500 రూపాయలు బోనస్ అని ప్రకటించడం పైన ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీని ప్రభుత్వం నిలబెట్టుకోవాలి అన్నారు. మూసీ ప్రక్షాళన కోసం రూ. లక్షా 50 వేల కోట్లు అంటున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతులకు రైతు భరోసాకి, దొడ్డు వడ్ల బోనస్ కు పైసలు లేవా అని ప్రశ్నించారు. లక్షలాది మంది రైతులకు పంగనామాలు పెడతామంటే ఊరుకోం.. వానాకాలం సీజన్ పూర్తి అవుతున్న రైతు భరోసా ఊసేలేదు అని కేటీఆర్ మండిపడ్డారు. ఇక, మీ ముడుపుల మూసీ కోసం లక్షా 50 వేల కోట్ల రూపాయలు ఉంటాయి.. రైతులకు ఇచ్చేందుకు డబ్బులు లేవా? అని మాజీ మంత్రి కేటీఆర్ విమర్శించారు. ఇప్పటికైనా అవినీతి ఆలోచనలు మానేసి.. రైతులకిచ్చిన హామీలపై దృష్టి పెట్టు అని సూచించారు. రైతు రుణమాఫీ విషయంలో ఏ ఒక్క రైతుకు అన్యాయం జరిగినా ఊరుకోం అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కేటీఆర్ హెచ్చరించాడు. రాష్ట్ర ప్రజలకు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీని నెలబెట్టుకునే వరకుతమపోరాటం కొనసాగుతుందన్నారు. అలాగే, సంపూర్ణ రైతు రుణామాఫీ పూర్తి చేయాలని డిమాండ్ చేశారు.

## అందరికి రుణమాఫీ చేయకపోతే.. రాహుల్ గాంధీ ఇంటి ముందు ధర్నా చేస్తాం..



హైదరాబాద్, : మహబూబాబాద్ జిల్లాలోని తొర్రూరు డివిజన్ కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ చేపట్టిన రైతులకు రెండు లక్షల సంపూర్ణ రుణమాఫీ కావాలని నిర్వహించిన ధర్నా కార్యక్రమంలో మాజీ మంత్రులు హరీష్ రావు, ఎర్రబెల్లి దయాకర్ రావు, సత్యవతి రాథోడ్, ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా హరీష్ రావు మాట్లాడుతూ.. కల్లబొల్లి మాటలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ రైతులను మోసం చేసింది అని విమర్శించారు. డిసెంబర్ 9వ తేదీలోపు రెండు లక్షల రుణమాఫీ చేస్తానన్న సీఎం రేవంత్ రెడ్డి, ఆగస్టు 15వ తేదీ వరకు కూడా చేయలేదు.. రేవంత్ రెడ్డి మొగోడు కాదు, మోసగాడు.. కేసీఆర్ ది రైతుల గుండె, సీఎం రేవంత్ రెడ్డి గుండె బండరాయి.. 6 గ్యారెంటీల పేరుతో రాష్ట్ర ప్రజలను మోసం చేసిన జూట సీఎం రేవంత్ రెడ్డి.. రాష్ట్రవ్యాప్తంగా అభివృద్ధి కుంటుబడిపోయింది అని హరీష్ రావు పేర్కొన్నారు. ఇక, మూసి ప్రక్షాళన చేయాలంటే గోదారి నీళ్లతో ప్రక్షాళనల చెయ్యి అని హరీష్ రావు అన్నారు. కానీ మూసి పరివాహక ప్రాంతాల్లో ఉన్న పేదల ఇండ్లను కూలిస్తే ఊరుకునేది లేదు అని మండిపడ్డారు. దసరాలోపు రాష్ట్రవ్యాప్తంగా ఉన్న రైతులకు రుణమాఫీ సంపూర్ణంగా చేయకపోతే.. దసరా తర్వాత ఢిల్లీలోని రాహుల్ గాంధీ ఇంటి ముందు ధర్నా చేపడతామని మాజీ మంత్రి సవాల్ విసిరారు. రుణమాఫీ చేయమంటే రోజుకోక డైవర్షన్ తో కాలయాపన చేస్తున్నారు.. రైతు రుణమాఫీ పట్ల సీఎం రేవంత్ రెడ్డి వైఖరి ఒకటి మంత్రుల వైఖరి ఒకటి ఏది నమ్మాలో తెలియని పరిస్థితి కాంగ్రెస్ ప్రభుత్వానిది అని ఆయన ఎద్దేవా చేశారు. రైతులు పండించే ప్రతి పంటకు 500 రూపాయల బోనస్ ఇవ్వాలి.. కొనుగోలు కేంద్రాల ప్రారంభోత్సవాలకు వచ్చే ఎమ్మెల్యేలను రెండు లక్షల రుణమాఫీ ఎందుకు చేయలేదని నిలదీయండి అని హరీష్ రావు పిలుపునిచ్చారు.

# రిస్క్ తీసుకునే ఇన్వెస్టర్లకు కొత్త సాధనం

### కనీసం రూ.10 లక్షల పెట్టుబడి
### ఫండ్స్, పీఎంఎస్‌కు ప్రత్యామ్నాయం
### ప్యాసివ్ ఫండ్స్‌కు 'ఎంఎఫ్ లైట్'
### ఇకపై వేగంగా రైట్స్ ఇష్యూలు




న్యూఢిల్లీ: పెట్టుబడులపై అధిక రిస్క్ తీసుకునే ఇన్వెస్టర్ల కోసం సెబీ 'న్యూ అసెట్ క్లాస్' (కొత్త సాధనం)ను ప్రవేశపెట్టింది. అలాగే, ప్యాసివ్ ఫండ్స్‌కు ప్రోత్సాహకంగా 'ఎంఎఫ్ లైట్–టచ్' కార్యాచరణను అనుమతించింది. ఇన్‌సైడర్ ట్రేడింగ్‌కు సంబంధించి నిబంధనల సవరణలకూ ఆమోదం తెలిపింది. ఇలా 17 ప్రతిపాదనలకు సెబీ బోర్డు సమావేశంలో ఆమోదం లభించింది. అందరూ అనుకున్నట్టు ఫ్యూచర్ అండ్ ఆప్షన్స్ (ఎఫ్అండ్‌వో)లో రిటైల్ ట్రేడర్ల స్పెక్యులేషన్ కట్టడిపై ఎలాంటి నిర్ణయాలు తీసుకోకపోవడం గమనార్హం. సెబీ చైర్‌పర్సన్ మాధవి పురి బుచ్‌పై అమెరికాకు చెందిన హిండెన్‌బర్గ్ సంస్థ, కాంగ్రెస్ పార్టీ ఆరోపణల తర్వాత జరిగిన మొదటి బోర్డు సమావేశం ఇది కావడంతో అందరిలోనూ దీనిపై ఆసక్తి నెలకొంది.

### న్యూ అసెట్ క్లాస్

మ్యూచువల్ ఫండ్స్‌లో రూ.100 నుంచి ఇన్వెస్ట్ చేసుకోవచ్చు. పోర్ట్‌ఫోలియో మేనేజ్‌మెంట్ సేవలు (పీఎంఎస్) పొందాలంటే కనీసం రూ.50 లక్షలు పెట్టుబడి పెట్టాలి. రాబడుల కోసం రిస్క్ తీసుకునే సామర్థ్యం ఉన్నప్పటికీ, రూ.50 లక్షల పెట్టుబడి అందరికీ సాధ్యం కాకపోవచ్చు. ఈ తరహా ఇన్వెస్టర్ల కోసం మ్యూచువల్ ఫండ్స్, పీఎంఎస్‌కు ప్రత్యామ్నాయంగా కొత్త ఉత్పత్తిని సెబీ ప్రవేశపెట్టింది. దీనిపై ప్రజల నుంచి అభిప్రాయాలు సైతం స్వీకరించింది. ఈ సాధనంలో డెరివేటివ్స్‌లో పెట్టుబడులకు అనుమతి ఉంటుంది. రుణాలు తీసుకోవడానికి అనుమతి ఉండదు. అన్‌లిస్టెడ్, అన్‌రేటెడ్ సెక్యూరిటీల్లో ఇన్వెస్ట్ చేయడానికి కూడా అనుమతి లేదు.

### టీప్లస్0

ప్రస్తుతం టీప్లస్1 సెటిల్‌మెంట్ విధానం అమల్లో ఉంది. అంటే స్టాక్స్ కొనుగోలు చేసిన మరుసటి పనిదినంలో దాన్ని సెటిల్ చేస్తారు. తదుపరి దశలో టీప్లస్0కు మళ్లాలన్నది సెబీ ప్రణాళిక. ఇందులో భాగంగా 25 స్క్రిప్‌లకు ఆప్షనల్ (ఐచ్ఛికం) టీప్లస్0 విధానం (ట్రేడింగ్ రోజే సెటిల్‌మెంట్) అమల్లో ఉంది. ఇప్పుడు టాప్–500 (మార్కెట్ విలువ పరంగా) స్టాక్స్‌కు టీప్లస్0 విధానాన్ని ఐచ్ఛికంగా చేస్తూ సెబీ నిర్ణయం తీసుకుంది. రిజిస్టర్డ్ స్టాక్ బ్రోకర్లు అందరూ తమ ఇన్వెస్టర్లకు టీప్లస్0 సెటిల్‌మెంట్‌ను ఆఫర్ చేయవచ్చు. ఇందుకోసం ప్రత్యేకమైన బ్రోకరేజీ చార్జీలను వసూలు చేసుకునే స్వేచ్ఛను సెబీ కల్పించింది. మ్యూచువల్ ఫండ్స్ సైతం టీప్లస్0 విధానాన్ని పొందొచ్చు.

### ఎంఎఫ్ లైట్

ప్యాసివ్ పండ్స్‌కు సంబంధించి సరళించిన కార్యాచరణను సెబీ ప్రకటించింది. కేవలం ప్యాసివ్ ఫండ్స్‌ను నిర్వహించే సంస్థలకు నిబంధనల భారాన్ని తగ్గించింది. కేవలం ప్యాసివ్ ఫండ్స్ రూపంలో ప్రవేశించే కొత్త సంస్థలకు మార్గం తేలిక చేసింది. నికర విలువ, ట్రాక్ రికార్డు, లాభదాయకత పరిమితులను తగ్గించింది.

### రైట్స్ ఇష్యూ వేగవంతం

రైట్స్ ఇష్యూలు వేగంగా పూర్తి చేసేందుకు సెబీ కొత్త నిబంధనలు రూపొందించింది. దీని కింద బోర్డు ఆమోదించిన నాటి నుంచి 23 పనిదినాల్లో రైట్స్ ఇష్యూ ముగుస్తుంది. ప్రస్తుతం 317 రోజుల సమయం తీసుకుంటోంది. ప్రిఫరెన్షియల్ అలాట్‌మెంట్‌కు పట్టే 40 రోజుల కంటే కూడా తక్కువ కానుంది.

### ఇతర నిర్ణయాలు..

' సెకండరీ మార్కెట్‌లో (నగదు విభాగం) యూపీఐ బ్లాక్ విధానం (ఏఎస్‌బీఏ) లేదా 3ఇన్1 ట్రేడింగ్ సదుపాయం ద్వారా ఇన్వెస్టర్లు ట్రేడ్ చేసుకోవచ్చు. 2025 ఫిబ్రవరి 1 నుంచి ఇది అమల్లోకి రానుంది. ప్రస్తుతం మాదిరే తమ బ్యాంక్ ఖాతా నుంచి నిధులను ట్రేడింగ్ అకౌంట్‌కు బదిలీ చేసి కూడా ట్రేడ్ చేసుకోవచ్చు. ప్రస్తుతం ఐపీవో దరఖాస్తుకు ఏఎస్‌బీఏ విధానం అమల్లో ఉన్న సంగతి తెలిసిందే. ' ఆఫ్‌షోర్ డెరివేటివ్ ఇన్‌స్ట్రుమెంట్లను (ఓడీఐలు) జారీ చేసే విదేశీ పోర్ట్‌ఫోలియో ఇన్వెస్టర్లకు (ఎఫ్‌పీఐలు) సంబంధించి పర్యవేక్షణ యంత్రాంగం ఏర్పాటు కానుంది. ఎఫ్‌పీఐలు తమ నుంచి ఓడీఐలను పొందిన వారి వివరాలను సరిగ్గా అందిస్తున్నాయా? అన్నది ఈ యంత్రాంగం పర్యవేక్షించనుంది.

# వాయు కాలుష్యంపై మొద్దునిద్ర



దేశ రాజధానిలో 60 శాతం అధికంగా కుంభవృష్టి కురిపించి, వారంరోజులు ఆలస్యంగా నైరుతీ రుతుపవనాలు నిష్క్రమించాయో లేదో అక్కడి వాయు కాలుష్యంపై యథాప్రకారం చర్చ మొదలైంది. వాయు నాణ్యత మెరుగుదలకు తీసుకున్న చర్యలేమిటని గురువారం సర్వోన్నత న్యాయస్థానం హరియాణా, పంజాబ్ ప్రభుత్వాలను నిలదీసింది. వాయు కాలుష్యం ఉగ్రరూపం దాలుస్తోందని, రైతులు పంట వ్యర్థాలు తగులబెట్టకుండా ఏం చర్యలు తీసుకుంటున్నారని ప్రశ్నించింది. గోధుమ పంట చేతికొచ్చాక వ్యర్థాలను తొలగించటం ఖర్చుతో కూడుకున్నదన్న కారణంతో రైతులు అక్కడే తగలబెడతారు. ఆ మంటలకు పంటభూమిలోని పోషకాలు, పంటలు ఏపుగా పెరగడానికి తోడ్పడే సూక్ష్మజీవులు నశిస్తాయని శాస్త్రవేత్తలు చెబుతున్నారు. ఆ వ్యర్థాలను సేకరించి ఇతరేతర పదార్థాలతో మిశ్రమం చేసి సేంద్రియ ఎరువుగా మార్చవచ్చని సూచిస్తున్నారు. కానీ దీన్ని రైతులకు చేరేయ టంలో ప్రభుత్వాలు విఫలమయ్యాయి. రైతులకయ్యే వ్యయాన్ని భరిస్తే ఈ సమస్య చాలావరకూ తగ్గుతుందని గతంలో సుప్రీంకోర్టు ఢిల్లీ, పంజాబ్, హరియాణాలకు సలహా ఇచ్చింది. కానీ పట్టించుకున్నవారేరి? దానిసంగతలావుంచి సుప్రీం సూచనతో ఏర్పాటైన కమిషన్ ఫర్ ఎయిర్ క్వాలిటీ మేనేజ్‌మెంట్ (సీఏక్యూఎం) సమావేశాలే సక్రమంగా జరగటం లేదు. ఆగస్టు నెలాఖరున జరిగిన కమిషన్ సమావేశానికి 11 మంది సభ్యుల్లో అయిదుగురే హాజరయ్యారంటే…అందులో పంట వ్యర్థాల విషయంపై చర్చించనేలేదంటే కమిషన్ తీరుతెన్నులెలా వున్నాయో అర్థం చేసుకోవచ్చు. ఢిల్లీలో సాధారణంగా అక్టోబర్ మధ్యనుంచి వాయు కాలుష్యం పెరగటం మొదలై నవంబర్ నాటికి ఉగ్రరూపం దాలుస్తుంది. పర్యవసానంగా నగర జీవితం అస్తవ్యస్తమవుతుంది. పాఠశాలల పనివేళలు మార్చటం, ప్రభాతవేళ ఆరుబయట వ్యాయామాలు చేయొద్దని పౌరులకు సూచించటం వంటివి మొదలవుతాయి. వాయు కాలుష్యానికి మూలం ఎక్కడుందో గుర్తించటానికే దీర్ఘకాలం పట్టగా, అనంతర చర్యలైనా చురుగ్గా ముందుకు కదలటం లేదు. కాలుష్యంలో 70 శాతం వాటా వాహనాలదేనని ఢిల్లీలోని సెంటర్ ఫర్ సైన్స్ అండ్ ఎన్విరాన్‌మెంట్ (సీఎస్‌ఈ) తేల్చి కూడా చాన్నాళ్లయింది. ఆ తర్వాతి స్థానం పరిశ్రమలదేనని కూడా ఆ నివేదిక చెప్పింది. కానీ ఆ దిశగా పెద్దగా అడుగులు పడలేదు. మన దేశంలో ఆటోమొబైల్ పరిశ్రమ శక్తిమంతమైనది. దాదాపు అయిదు లక్షల కోట్ల టర్నోవర్ గల ఆ పరిశ్రమ రెండున్నర కోట్లమందికి ఉపాధి కల్పిస్తోంది. అందువల్ల వాటి జోలికి పోయేందుకు ప్రభుత్వాలు సిద్ధపడవు సరికదా… వాహనాల అమ్మకాలు పెరగటానికి, ఆ పరిశ్రమల లాభార్జనకూ భిన్నరూపాల్లో తోడ్పాటునందిస్తాయి. మార్కెట్‌లోకొచ్చే వాహనాలు కాలుష్య కారకాలుగా ఉంటున్నాయని తేలినా నిర్లిప్తంగా ఉండిపోయిన సందర్భాలు గతంలో కోకొల్లలు. 2005 నుంచి అందుబాటులోకొచ్చిన బీఎస్ 3 (భారత్ స్టేజ్ 3) ప్రమాణాలున్న వాహనాలు అధికంగా కాలుష్యాన్ని వెదజల్లుతున్నాయని ఆరోపణలొచ్చినా చర్య తీసుకునేందుకు ఏ వ్యవస్థా సిద్ధపడలేదు. ఆ ప్రమాణాలతో విడుదలైన ద్విచక్ర, త్రిచక్ర వాహనాలతోపాటు కార్లు, భారీ కమర్షియల్ వాహనాలపై చర్యలు తీసుకోలేదు. చివరకు సుప్రీంకోర్టే బీఎస్ 3 ప్రమాణాలున్న వాహనాల విక్రయాన్ని 2017లో నిషేధించింది. వీటి సంగతలావుంచి ప్రజా రవాణా వ్యవస్థను మెరుగుపరచటానికి అవసరమైన పథకాల రూపకల్పన సక్రమంగా ఉండదు. త్వరితగతిన పనులు పూర్తిచేసుకోవాలంటే సొంత వాహనాలే దిక్కన్న అభిప్రాయం పౌరుల్లో స్థిరపడిపోయింది. దీనికి తోడు ప్రజా రవాణా కోసం ఇప్పటికీ చాలా రాష్ట్రాలు డీజిల్ బస్సులే వాడుతున్నాయి. విద్యుత్, సీఎన్‌జీ వాహనాల వినియోగం మొదలైనా వాటి సంఖ్య స్వల్పం. ఢిల్లీ మెట్రో నిడివి ప్రస్తుతం దాదాపు 400 కిలోమీటర్ల మేర ఉంది. దాన్నింకా పెంచటానికి కృషిచేస్తున్నారు. ఈ సర్వీసును బస్సులతో అనుసంధానించి మారుమూల ప్రాంతాలకు కూడా సులభంగా వెళ్లగలిగే సదుపాయం కల్పిస్తే సొంత వాహనాల వినియోగం తగ్గుతుంది. ఇక ఏదైనా అనుకోనిది జరిగితే తప్ప పరిశ్రమలపై సాధారణంగా ప్రభుత్వాలు చర్యలకు సిద్ధపడవు. నిర్దిష్ట కాల వ్యవధిలో నిర్వహించే తనిఖీలు చాలా సందర్భాల్లో లాంఛనప్రాయమవుతాయి. జరిమానాల వంటివి విధించినా అవి నామ మాత్రంగానే ఉంటున్నాయి. ఉపాధి కల్పనకూ, సంపద వృద్ధి కావటానికీ పరిశ్రమలు అవసరమే. కానీ ప్రజారోగ్యంతో ఆటలాడుకునేవారినీ, చట్టాలను ఉల్లంఘించేవారినీ దండించాల్సిందే. వాయు కాలుష్యంపై విచారణ సందర్భంగా ధర్మాసనం చేసిన వ్యాఖ్య గమనించదగ్గది. రుతుపవనాలు నిష్క్రమించి శీతాకాలం ఇంకా ప్రవేశించని అక్టోబర్ నెల ఒకప్పుడు ఢిల్లీలో ఎంతో ఆహ్లాదకరంగా ఉండేదని న్యాయమూర్తులు అన్న మాటల్లో వాస్తవం ఉంది. కొన్ని దశాబ్దాల క్రితం వరకూ ఉండే ఆ వాతావరణం ఇప్పుడు ఎందుకు మాయమైంది? కారకులెవరు? చిత్తశుద్ధితో ఆలోచించాలి. కాలుష్యంలో తమ బాధ్యత లేదని, పొరుగు రాష్ట్రమే ఈ సమస్యకు కారణమని పంజాబ్, హరియాణా, రాజస్తాన్‌లు పరస్పరారోపణలు చేసుకోవటం రివాజుగా మారింది. అటు కేంద్రం సైతం మొత్తం భారాన్ని రాష్ట్రాలపై వేసి తప్పుకుంటోంది. ఏతావాతా సమస్య యథాతథంగా మిగిలిపోతున్నది. ఈ వైఖరి సరికాదు. ఇటీవల వెలువడిన లాన్సెట్ నివేదిక వాయు కాలుష్యం వల్ల ఢిల్లీలో ఏటా 12,000మంది మరణిస్తున్నారని తేల్చింది. అందుకే అందరూ మేల్కొ నాల్సిన సమయమిది. ప్రభుత్వాలన్నీ కలిసికట్టుగా కార్యాచరణకు దిగి తమవంతు బాధ్యత నెరవేర్చటంతోపాటు కాలుష్యంపై ప్రజల్లో చైతన్యం కలిగించాలి.

# మన బతుకమ్మ.. మన సంస్కృతి



తెలంగాణ సంస్కృతిలో భాగమే ఈ బతుకమ్మ పండుగ. బతుకమ్మ పండుగ వచ్చిందంటే అక్కాచెల్లెళ్లకు ఆనందమే ఆనందం. ఎందుకు అనుకుంటున్నారా, నాన్న కొత్త బట్టలు కొంటాడు. ఈ పండుగ సమయంలో ఏది అడిగితే అది అద్దనడు. పిల్లలకు, పెద్దలకు సంతోషం. భారతదేశంలో రకరకాల తీరొక్క పండుగలున్నా తెలంగాణ ప్రత్యేకత వేరు. బతుకమ్మ కడుపులో నింపే రకరకాల ఆకులు, తొడిమలు వాడనీకుండా బతుకమ్మ బలానికి సత్తువనిస్తాయి. తెలంగాణలో ప్రజల మేలిమి సంబంధం, విడదీయరాని బంధం ఈ పండగ. పసిడి తంగేడు పూలతో తల్లి బతుకమ్మ గుమ్మడి పూల గౌరీ మన బతుకమ్మ, అన్ని రకాల పూల సమ్మిళిత సమూహమే ఈ బతుకమ్మ పేర్చడం. శిబ్బిలో గత కాలంలో శ్రేష్టమని పేర్చేవారు. మారుతున్న కాలాన్ని బట్టి స్టీలు, ఇత్తడి వెండి తాంబూలాల్లో అందంగా ఇప్పుడు పేర్చుతున్నారు. తెలంగాణ తల్లి చేల చలువతో గునుగు, గుమ్మడి, బంతి, సీత జడల పూలతో ఈనాటి యువతరం పిల్లలు కూడా ఉత్సాహంగా పేర్చి పెత్రమాస మొదలు సద్దుల బతుకమ్మ వరకు చక్కగా తొమ్మిది రోజుల పండుగ జరుపుకుంటున్నారు. బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో బంగారు బతుకమ్మ ఉయ్యాలో తెలంగాణకైతే ఉయ్యాలో ముద్దు బిడ్డ నువ్వు ఉయ్యాలో అంటూ అలవోకగా పాడుకుంటూ వలయాకారంగా తిరుగుతూ ఇంకా రాజుల కథలు, ఊరి కథలు పాటల్లో చెప్పుకుంటూ అందులోని నీతిని గ్రహిస్తూ ఆనందంగా గడుపుతారు.

### ఆత్మీయంగా పూల స్వాగతం

ఈ ఆశ్వయుజ మాసంలో పూచే పూల అందమే వేరు. ఎన్నో రకాల పూలు మంచు బిందువులు కప్పుకుని మనకోసం ఆత్మీయంగా ఎదురుచూస్తాయి. చిన్న పెద్దలంతా పూల కొరకు తిరిగి తిరిగి పూలన్నీ తెంపి తెచ్చి కొన్ని విధమైన పూలను(గునుగు) సద్దుల బతుకమ్మ, పెద్ద బతుకమ్మకు దాచుకుంటారు. సద్దుల బతుకమ్మ రోజు పసుపు గౌరమ్మ పెట్టుకుంటామని, తలారా స్నానం చేసి కొత్త బట్టలు కట్టి, రకరకాల సత్తుపొడులు చేసి తల్లికి నైవేద్యం పెట్టి ఆ తర్వాత ఆరగిస్తారు. ఒక్కో విధమైన పువ్వు ఒక్కో వాసన కలిగి మనల్ని ఎన్నో రోగాల నుండి కాపాడుతున్న వైద్యుడిలా ఆకులు, పువ్వులు నుండి వచ్చే వాసన పీల్చుతుంటే అర్థమవుతుంది. మన పూర్వీకులు ఏది చేసినా శాస్త్ర పరమైన మంచి జరిగే సంప్రదాయాలను మనకు అందించారు.

### ప్రజల మేలిమి సంబంధం

బతుకమ్మ కడుపులో నింపే రకరకాల ఆకులు, తొడిమలు వాడనికుండా బతుకమ్మ బలానికి సత్తువనిస్తాయి. తెలంగాణలో ప్రజల మేలిమి సంబంధం, విడదీయరాని బంధం ఈ పండగ. ప్రకృతి ప్రసాదించిన అనేక పుష్పాలు సప్తవర్ణాలు విరజిమ్ముతుండగా పేర్చి బతుకమ్మను పూజించుట ప్రకృతి మాతను ఆరాధించడమే. అన్ని పూలు బతుకమ్మ సొంతమే. పూజకు పనికొచ్చేవి, పనికిరానివి అనే తేడాయే లేదు. బతుకమ్మ నీ ఆట, భాగ్యమే మా ఇంట అనుకుని ఆడపడుచులు, దసరాకు ఉండే సరదాయే వేరని పురుషులు అత్యంత ఉత్సాహంగా ఉంటారు.

### స్త్రీల మనోభావాల ప్రతిబింబం

బతుకమ్మ ముఖ్యంగా స్త్రీల మనోభావాలకు అద్దం పట్టే పండుగ. ఎంతో శ్రద్ధ, ఓర్పుతో ఇంట్లో తన తాహతుకు తగిన విధంగా ఉన్న వాటితో బతుకమ్మ సుందరంగా అలంకరిస్తే ఇరుగు పొరుగు వారు మీ బతుకమ్మ బాగుందని అభినందిస్తే, మెచ్చుకుంటే అదో విధమైన మానసికోల్లాసం కలుగుతుంది. కొత్త కోడళ్ళు, అత్తవారింటి నుండి పుట్టింటికి చేరి అక్కడి ముచ్చట్లని మూటగట్టి తెచ్చినట్లు ఒక్కొక్కటి విప్పుతూ చెప్పుతు పోతుంటే యవ్వనంలో ఉన్నవారి ముచ్చట్లు, నవ్వులు అందాల మొగ్గలై విరుచుకుంటాయి. సాంప్రదాయం మరువకుండ తెలంగాణ స్త్రీలు, వృద్ధులైనా సరే ఎంతో శ్రద్ధగా ఈ బతుకమ్మ వేడుక తప్పనిసరిగా జరుపుకుంటారు. బతుకమ్మ వాయనం అత్తగారి ఇంటి నుండి కొత్త కోడళ్ళకు వస్తుంది. కాగితపు బతుకమ్మ, ఉన్నవారైతే వెండి బతుకమ్మ దానితోపాటు, సద్దుల వాయనం పంపుతారు. ఇది ఆనవాయితీగా వస్తున్న సంప్రదాయం. ఈ సమయంలో నవదుర్గలు కొలువయ్యే కనుల పండగ. కలిగిన వారికైనా, నిరుపేదలకైన బతుకమ్మ పూలలో మార్పేమి ఉండదు. తేడాలేరుగని పండుగ ఈ తెలంగాణ పండుగ. సాంప్రదాయపు చక్కనైన సహజమైన పండుగ. అడవికి వెళ్లి పూలు తెచ్చి అమ్ముకొని కొందరు సొమ్ము చేసుకుంటారు. ఆడవాళ్లంతా ఈ తొమ్మిది పది రోజులు ఒకరికొకరు పూల, గురించి నగల గురించి, కొత్త బట్టల గురించి ముచ్చటించుకుంటూ అలంకరణకు అత్యంత ప్రాధాన్యమిస్తారు.

### వారసత్వంగా పూల బతుకమ్మ

బతుకమ్మ పండుగ రానున్న తరాలు మరవకుండా జరుపుకునే విధంగా ఈ తరం వారు వారి పిల్లలను భాగస్వాములుగా బతుకమ్మ పేర్చి ఆడటం, పాటలు పాడడం నేర్చుకునేలా తీర్చిదిద్దాలి. ఇదొక విడి కుటుంబాల యుగం, ఐనా బతుకమ్మ పండుగ ఎంత గొప్పదంటే కల్మషం అంటని పల్లెల హృదయాలను, ఊరి సొగసులను ఆస్వాదించేందుకు నగరాల నుండి పట్టణాల నుండి అందరూ తరలి వస్తారు. చక్కనైన ఈ పూల బతుకమ్మను తొమ్మిది రోజులు అందరూ కలసి మెలసి ఆడి పాడి ఆనందంగా గడుపుతారు. ఆఖరి రోజున పోయిరా బతుకమ్మ పోయిరా అంటూనే తిరిగి ఆహ్వానం పలికి, వుసికెల పుట్టిన గౌరమ్మ వుసికెల పెరిగిన గౌరమ్మ అని పాడి ఆ పసుపు గౌరమ్మను అందరూ ముత్తైదువలుచూడమ పంచుకుని ఒకరికొకరు పెట్టుకొని, సౌభాగ్యం చల్లగా ని బతుకమ్మ తల్లికి మొక్కి వీడ్కోలు పలుకుతారు. బతుకమ్మ బతుకు పండగ, మన అందరి హృదయాలు నిండుగా. ఆడుదాం బతుకమ్మ ఆట, పాడుదాం బతుకమ్మ పాట.